

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-5-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 107 పేజీలు: 8+16 వెల: 6.50



లైంగిక వేధింపుల కేసు: డిఎంహెచ్‌ఓ అరెస్టు 2లో

వారణాసిలో ప్రధాని మోడీపై చిరువ్యాపారి పోటీ 3లో


పలు జిల్లాల్లో పిడుగుపాటుకు ముగ్గురు మృతి

కళ్లాల్లో తడిసిన ధాన్యం, పండ్ల తోటలకు భారీ నష్టం

# వేసవి వాన బీభత్సం

అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని సిఎం రేవంత్ ఆదేశం

అకాల వర్షాలపై సమీక్ష జరిపిన సిఎం



గురువారం హైదరాబాద్‌లో కురిసిన భారీవర్షంతో మోకాలి లోతు నీటిలో స్కూటీని తోసుకువస్తున్న వాహనదారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే16:** ఉపరితల ఆవర్తన ప్రభావంతో వాతావరణం ఒక్కసారిగా మారడంతో పలు జిల్లాల్లో భారీగా వర్షాలు కురిసాయి. ఈదురు గాలులతో కూడిన అకాలవర్షం కురిసింది. పలుచోట్ల కొనుగోలు కేంద్రాల్లోని, కల్లాలోని ధాన్యం తడిసిపోయింది.ధాన్యాన్ని రక్షించుకోవడానికి రైతులు ఇబ్బందులు పడ్డారు. సిద్ది పేట జిల్లా దుబ్బాకలో ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం కురిసింది. దీంతో కొనుగోలు కేంద్రాల్లో

>>2

# సంపద పెంచండి

ఆదాయం పెంపునకు పక్కా ప్రణాళిక

భూములు, అపార్ట్‌మెంట్‌ల మార్కెట్ విలువ పెంపు

రిజిస్ట్రేషన్ల ద్వారా అదనపు ఆదాయం

ఇసుక ఆదాయం పెంపునకు అక్రమ రవాణా కట్టడి

జిఎస్టీ ఎగవేతదారులపై కఠిన చర్యలు

ఆదాయం పెంపుపై ఇక ప్రతినెలా సమీక్ష

మంత్రులతో సమావేశం జరిపిన సిఎం రేవంత్




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే16:** రాష్ట్ర ఆదాయం పెంచేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అవినీతి,అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, పన్నుల ఎగవేత లేకుండా కఠిన చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెరిగేందుకు అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. అవసరమైన సంస్కరణలు చేపట్టాలని ఆదేశించారు. శాఖాపరమైన లొసుగులు లేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని ఆదేశించారు. రాష్ట్రానికి ప్రధానంగా ఆదాయం తెచ్చిపెట్టే వాణిజ్య పన్నులు,స్టాంపులు రిజిస్ట్రేషన్లు,ఎక్సైజ్,మైనింగ్ విభాగాల అధికారులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,జూపల్లి కృష్ణారావు సచివాలయంలో సమావేశమయ్యారు. గతఏడాది వచ్చిన ఆదాయం ఆశాజనకంగా లేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ప్రతి నెలా ఆదాయం పెంపును సమీక్షించుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. బడ్జెట్‌లో పొందుపరిచిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఏ నెలకానెలా మంత్లీ టార్గెట్‌ను నిర్దేశించుకొని రాబడి సాధించేందుకు కృషి చేయాలని అధికారును ఆదేశించారు. ప్రధానంగా రాష్ట్రానికి రాబడి తెచ్చి పెట్టే జిఎస్టీ విషయంలో ఎగవేత లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. జిఎస్టీ కలెక్షన్ పెంచేందుకు పక్కాగా ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్,ఆడిటింగ్ జరగాలని సూచించారు. జిఎస్టీ

>>2

వర్షంతో ఉప్పల్

# మ్యాచ్ రద్దు



గురువారం వర్షం కురవడంతో కవర్లు పరిచిన దృశ్యం

ప్లేఆఫ్స్‌లోకి చేరిన 'సన్‌రైజర్స్'

ఆరెంజ్ ఆర్మీ, గుజరాత్ టైటాన్స్‌కు చెరొకపాయింట్

**హైదరాబాద్;మే 16:** ఐపిఎల్ 17వ సీజన్‌లో రికార్డులు బ్రేక్‌చేసినసన్‌రైజర్స్ జట్టు ప్లే ఆఫ్స్‌లోకి అడుగుపెట్టింది. గుజరాత్ టైటాన్స్‌తో జరగాల్సిన మ్యాచ్‌వర్షం కారణంగా రద్దుకావడంతో

>>2

# రైతుల కోసం రోడ్డెక్కిన బిఆర్ఎస్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే16:** కాంగ్రెస్ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిలుపు మేరకు గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రైతులు,బిఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నల్లబ్యాడ్జీలు ధరించి ప్రభుత్వ కార్యాలయాలు,రహదారులపై ధర్నా చేపట్టారు. వడ్లకు రూ.500ల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వ తీరు మారకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికీ వడ్లు కుప్పలుగా ఉన్నాయని, వీటిని కొనకుండా కాంగ్రెస్ ప్రభుత్వం

>>2



అశ్వారావుపేట ఎఇ కార్యాలయం

ఎసిబి దాడుల్లో పట్టుబడిన

# ట్రాన్స్‌కో ఎఇ

కరెంటు లైన్ మంజూరుకు రూ.1లక్ష డిమాండ్

రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు

**అశ్వారావుపేట రూరల్, మే 16 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణ కరెంట్ ఎఇ రూ.1లక్ష లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న సంఘటన పట్టణంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. అశ్వారావుపేటకు చెందిన కొనకళ్ళ ఆదిత్యకు మండల పరిధిలోని మద్దికొండ గ్రామంలో 5ఎకరాల పొలం కలదు. ఈ పొలంకు విద్యుత్ సరఫరా కోసం అశ్వారావుపేట ఎఇ శరత్‌కుమార్‌ను సంప్రదించగా అధికారికంగా ప్రభుత్వానికి చెల్లించే నగదుతో పాటు అదనంగా రూ.1లక్ష డిమాండ్ చేశారు. నేను ఇచ్చుకోలేనని ఆదిత్య చెప్పినప్పటికి ట్రాన్స్‌కో ఎఇ ఒప్పుకోలేదు. దీంతో చేసేది లేక రైతు ఆదిత్య ఎసిబిని ఆశ్రయించారు. దీంతో గురువారం సాయంత్రం స్థానిక పేపర్‌బోర్డు సమీపంలో ఎఇ శరత్‌కుమార్ రైతు వద్ద రూ.1లక్ష తీసుకుంటుండగా ఖమ్మం ఎసిబి డిఎస్పీ వై రమేష్ కుమార్ బృందం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఆయన స్థానిక ఎఇ కార్యాలయాన్ని ఎసిబి అధికారులు పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ రమేష్ మీడియాతో మాట్లాడుతూ రైతు వద్ద ట్రాన్స్‌కో ఎఇ లంచం డిమాండ్ చేయగా బాధిత రైతు ఇచ్చిన పిర్యాదు మేరకు ఎఇని నగదు తీసుకుంటున్న సమయంలో దాడి చేసి పట్టుకోవడం జరిగిందన్నారు. లంచం తీసుకోవడం, ఇవ్వడం నేరమని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఎసిబి టోల్‌ఫ్రీ నెంబర్ 1064కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ దాడుల్లో ఎసిబి ఇన్‌స్పెక్టర్‌లు సునీల్, శేఖర్, మహేష్, హెడ్ కానిస్టేబుల్ పుల్లయ్య, సబ్బంది రంగా, చారి తదితరులు ఉన్నారు.

# అల్లర్లను ఎలా సహించారు?

ముగ్గురు ఉన్నతాధికారులపై ఇసి తీవ్ర స్థాయిలో మండిపాటు.. ఎవరిపక్షం వహించారంటూ ప్రశ్న

లిఖిత పూర్వక వివరణ ఇచ్చిన అధికారులు

సిఇసితో భేటీ అయిన ఎపి సిఎస్, డిజిపి, ఇంటెలిజెన్స్‌డిజిపి




**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో హింసాత్మక ఘటనలపై కేంద్ర ఎన్నికల సంఘం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఎన్నికల,పోలింగ్ అనంతరం రాష్ట్రంలో ఉద్రుత స్థాయిలో శాంతిభద్రతలకు ఇంత తీవ్ర విఘాతం కలగడం సహించరాని అంశంగా ఈసీ మండిపడింది.ఈ ఘటనలపై ఎన్నికల సంఘం డీజీపీ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను నేరుగా ఢిల్లీలోని ఈసీ కార్యాలయానికి గురువారం మధ్యాహ్నం తరువాత నేరుగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది.వీటిని అనుసరించి ఈ రోజు నాలుగు గంటల ప్రాంతంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాలను ప్రత్యక్ష వివరణ ఇచ్చేందుకు ఢిల్లీలోని ఈసీ కేంద్రానికి చేరుకున్నారు.వీరితో పాటు ఇంటిలిజెన్ చీఫ్ కుమార్ విశ్వజిత్ వెళ్ళారు. సీఎస్,డీజీపీకి ఇచ్చిన ఎన్నికల సంఘం ఇచ్చిన సమన్లలో మాచర్ల,నరసరావుపేట, చంద్రగిరి,తాడిపత్రిలలో హింస చోటు చేసుకోవడంపై ఈసీ సీఎస్, డీజీపీలపై తీవ్రస్థాయిలో మండిపడింది.ఘటనపై అధికార,విపక్షాలు ఈసీకి ఫిర్యాదు చేస్తున్నాయి.మాధ్యమాల్లో ఘటనలు ప్రసారమవుతున్నాయి.మీరు ఎందుకు ఈ ఘటనలను నియంత్రించడంలో విఫలమవుతున్నారని ప్రశ్నించింవది.రాష్ట్రంలో విచ్చలవిడిగా దాడులు,వాహనాలు తగులబెడుతున్నారు.ఈ ఘటనలను ఎందుకు అదుపు చేయలేకపోయారు.కొన్ని రాజకీయ పక్షాలు ఆరోపిస్తున్నట్లు పోలీసు ఏకపక్షంగా వ్యవహరిస్తుందా? ఎవ్వరిని ఎందుకు గృహ నిర్బంధం చేసారు.పరస్పర దాడులకు ఒక వైపు వారే ఎందుకు బాధ్యులవుతారని ప్రశ్నించినట్లు సమాచారం. హింసాత్మక ఘటనలు జరిగాక ఏం చర్యలు తీసుకున్నారో తమ ఎదుట హజరై వివరించాలని స్పష్టం చేసింది.దీంతో సీఎస్,డీజీపీ, ఇంటిలిజెన్స్ చీఫ్‌లు నిన్న అత్యవసరంగా సమావేశమయ్యారు. వివిధ స్థాయిలో అధికారుల నుంచి వివరణ తీసుకున్నారు.వీటిని నివేదిక రూపొందించారు.దీంతో పాటుగా తమ,తమ పరిధిలో వివరణలు లిఖిత పూర్వకంగా ఈసీ అందజేసారు.ఈ సందర్భంలో ఈసీ సీఎస్,డీజీపీ,ఇంటిలిజెన్స్ చీఫ్‌లపై తీవ్రస్థాయిలో మండిపడిందంటున్నారు.వారిని మౌఖికంగా పలు అంశాలపై వివరణ అడిగిందంటున్నారు.ఎన్నికల్లో అభ్యర్ధులుగా ఉన్నవారిపై దాడులు జరుగుతుంటే ఏం చేస్తున్నారు.శ్రీకాకుళం నుంచి కర్నూలు వరకు దాడులు జరుగుతుంటే నిఘా విభాగం ఏం చేసిందని ఎన్నికల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందంటున్నారు.సున్నిత పోలింగ్ కేంద్రాల దగ్గర ఏం జరుగుతుందో అవగాహన లేదా ?,ఉండి పట్టించుకోలేదా? అనిప్రశ్నించింది.ఎన్నికల పోలింగ్ రోజు,మరుసటి రోజు రాష్ట్రంలో జరిగిన హింసాత్మక ఘటనలపై ఈసీ అధికారులు ఆరా తీసారు.ముందస్తుగా ఉన్న ఇంటిలిజెన్స్ అధికారులు సమాచారాన్ని ఏ విధంగా క్రోడికరించుకున్నారని ఈసీ ఆగ్రహం వ్యక్తం చేసింది.వీటన్నింటి సీఎస్,డీజీపీ,ఇంటిలిజెన్స్ వివరణ ఇచ్చారంటున్నారు.ఆయా అంశాలపై వారు ఇచ్చిన వివరణ విషయంలో ఈసీ తప్పుపట్టిందంటున్నారు.పోలింగ్ అనంతరం తాడిపత్రి,తిరుపతి,చంద్రగిరి పల్నాడు జిల్లా మాచర్ల,కారంపూడి, అనంతపురం జిల్లా తాడిపత్రి తదితర ప్రాంతాల్లో హింసాత్మక చర్యలు చోటు చేసుకున్నాయి.ఆయా ఘటనలకు సంబంధించి మాచర్ల ఎంఎల్‌ఏ పిన్నెల్లి రామరామకృష్ణారెడ్డిని గృహనిర్భందంలో ఉంచారు.మంత్రి అంబటి రాంబాబు,తెనాలి ఎంఎల్‌ఏ అన్నాబత్తుల తదితరలను పోలీసులు గృహనిర్భందంలో ఉంచారు. చంద్రగిరి టీడీపీ అభ్యర్ధి పులివర్తి నానిపై హత్యాయత్నం జరిగినట్లు టీడీపీ ఆరోపణలు చేసింది. రాష్ట్రంలో పలు చోట్ల టీడీపీ,వైకాంగ్రెస్ పార్టీ వర్గాల నడుమ కవ్వింపులు,ప్రతి కవ్వింపులు జరుగుతున్నాయి, ఘర్షణలు ముదురుతున్నాయి. టీడీపీ,వైకాంగ్రెస్ పార్టీలు ఈ ఘటనలపై ఒకరిపై ఒకరు ప్రత్యారోపణలు చేసుకుంటూ పోలీసులకు ఫిర్యాదులు చేసారు. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘానికి తెలుగుదేశం, వైకాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేసారు.దీంతో కేంద్ర ఎన్నికల సంఘం స్పందించి, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,డీజీపీకి సమన్లు జారీ చేసింది.

## 'అనంత', పల్నాడు ఎస్పీలపై సస్పెన్షన్ వేటు

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్నికల అనంతరం చోటు చేసుకున్న హింసాత్మక పరిణామాలపై కేంద్ర ఎలక్షన్ కమీషన్ కన్నెర్ర చేసింది.పల్నాడు,అనంతపురం జిల్లాల ఏస్పీలపై సస్పెన్షన్ వేటువేసింది. ఈ ఇద్దరిని విధుల్లో నుంచి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్,డీజీపీలను గురువారం రాత్రి ఆదేశించింది.ఈ జిల్లాల్లో మొత్తం 12మంది సబార్డినేట్ పోలీసు అధికారులపై సస్పెన్షన్ వేటు వేసింది. అనంతపురం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, తాడిపత్రి డీఎస్పీ గంగయ్య, సీఐ మురళీకృష్ణలను సస్పెన్షన్ చేస్తూ గురువారం జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల అనంతరం తాడిపత్రిలో చోటు చేసుకున్న అల్లర్లను నియంత్రించడంలో విఫలమయ్యారనే కారణంగా వీరి ముగ్గురిని సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది. పోలింగ్ జరిగిన ఈ నెల 13న పల్నాడు,తిరుపతి ,అనంతపురం జిల్లాలో ఎక్కువ హింస చోటు చేసుకుంది.దీన్ని నియంత్రించడంలో అధికారులు పూర్తిగా విఫలమైనట్లు ఈసీ భావించింది. ఏపీలో జరిగిన హింసాత్మక ఘటనలపై ఈసీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిఆంది.ఈ విషయంలో రాష్ట్ర యంత్రాంగం పూర్తిగా విఫలమైందనే దిశలో కేంద్ర ఎన్నికల సంఘం ఆరోపించింది.ఇప్పటికే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,డీజీపీలపై ఆగ్రహించి,వారి నేరుగా విచారించిన ఈసీ ఈ రాత్రికి అనంతపురం.పల్నాడు జిల్లా ఎస్పీలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంది.

## ఎంఎల్‌సి జంగా కృష్ణమూర్తిపై అనర్హత వేటు

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనమండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి అనర్హత వేటు పడింది.ఆయనపై అనర్హత వేటు వేసినట్లు మండలి చైర్మన్ మోషేన్‌రాజు ప్రకటించారు.ఎన్నికలకు ముందు జంగా కృష్ణమూర్తి తన పదవికి రాజీనామా చేయకుండానే తెలుగుదేశం పార్టీలో చేరారు.అధికార పార్టీకి వ్యతిరేకంగా పనిచేసారు.దీనిపై వైకాంగ్రెస్‌పార్టీ ఎంఎల్‌సీ,మండలిలో ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి కౌన్సిల్ చైర్మన్‌కు ఫిర్యాదు చేసారు.దీనిపై విధానపరమైన అంశాలను అనుసరించి మండలి చైర్మన్ మోషన్‌రాజు స్పందించారు.జంగా కృష్ణమూర్తిపై అనర్హతను విధిస్తూ చర్యలు తీసుకున్నారు.ఈ అంశంపై జంగా కృష్ణమూర్తి తీవ్రంగా స్పందిస్తూ తనకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా తనను పదవిపై అనర్హత విధించడం సరికాదన్నారు.ఇది యావత్తు బీసీ ప్రపంచంపై కక్ష సాధింపు చర్యగా భావించాలన్నారు.అధికార వైకాంగ్రెస్‌పార్టీ బీసీలపై కపట ప్రేమను చూపించిందని ఆరోపించారు.ఈ అంశంపై తాను న్యాయపోరాటం చేస్తానన్నారు.ఇక జన్మలో జగన్మోహనరెడ్డి సీఎం కాలేదన్నారు.ప్రజలు కూటమికి పట్టం కడుతున్నారన్నారు.

## శ్రీశైలం వన్‌టౌన్ పోలీసు ఆత్మహత్య

**శ్రీశైలంప్రాజెక్టు,మే16,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం శ్రీశైలక్షేత్రంలో గల శ్రీశైలం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న బి.శివశంకర్‌రెడ్డి(46)సంవత్సరాలు అను రక్షక భటుడు పోలీస్ స్టేషన్‌లోనే విశ్రాంతి తీసుకోనే గదిలో తుపాకీతో కాల్చుకోని ఆత్మహత్యకు పాల్పపడ్డాడు.బుధువారం రాత్రి సెంట్రిడ్యూటి చేస్తునే తెల్లవారు జామున గంటలు 5.15 నిమిషములకు ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఉదయంన సహచర సిబ్బంది వచ్చి చూస్తే శివశంకర్‌రెడ్డి కనబడకపోయేసరికి సిబ్బంది వెతకగా విశ్రాంతి గది మూసిఉండడం గమనించి సిబ్బంది కిటికి గుండా చూడగా పడిపోయిఉండడం గమనించి సిబ్బంది ఆదికారులుకు సమాచారం అందజేసారు.ఈక్రమంలోనే హుటాహుటిన స్టేషన్‌కు చేరుకున్న స్థానిక సర్కిల్ ఇన్స్‌పేక్టర్ ప్రసాదరావు,టుటౌన్ ఎస్.ఐ గంగయ్య యాదవ్‌తో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.తదుపరి ఉన్నతాదికారులకు సమాచారం తెలిపారు.రక్షక భటుడు ఆత్మహత్యకు పాల్పపడ్డ సంగతి క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది.ఈక్రమంలోనే ఆత్మకూరు డిఎస్పి ఎ.శ్రీనివాసరావు శ్రీశైలం ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు చేరుకోని సంఘటనకు గల ప్రాధమిక విచారణ జరిపారు.



గురువారం హైదరాబాద్‌లో సెక్రటేరియట్ వద్ద భారీగా చేరిన వరద నీరు



కూలిన చెట్లను తొలగిస్తున్న సిబ్బంది

# వాన బీభత్సం

>> కల్లాల్లోని ధాన్యం తడిసిపోయింది. అకాల వర్షాలతో రోడ్లపై నీరు చేరి వాహనదారుల ప్రయాణాలకు అంతరాయం కలిగింది. అకాల వర్షంతో ఎండబోసిన ధాన్యం తడిసి ముద్దవడం జరిగిందని రైతులు తెలిపారు. ఈ తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని యెడల రాస్తారోకోలు చేసి నిరసన తెలియజేస్తామన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురిసిందని, ఉరుములు మెరుపులతో కూడిన వర్ష ప్రభావంతో పలు ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి.

మెదక్ జిల్లా నర్సాపూర్ పాపన్నపేటలో ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. దీంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది కలిగింది. సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట వర్షపునీరు భారీగా నిలిచింది. పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో పరిసర ప్రాంతాల్లో డ్రైనేజీలు నిండి పొంగి పొర్లాయి. గాలి దుమారంతో భారీకేట్లతో పాటు పలు ప్రాంతాల్లో చెట్లు విరిగి రోడ్డు మీద పడ్డాయి. కోహిర్ మండలంలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం పడింది. మండలంలోని కోహిర్, బిలాల్‌పూర్, మానియార్ పల్లి, సజ్జాపూర్, బడంపేట్ గ్రామాల్లో వాన దంచి కొట్టింది. ఈదురుగాలులతో కురిసిన వర్షానికి మామిడి, అరటి, బొప్పాయి తోటలకు నష్టం వాటిల్లింది. బిలాల్‌పూర్‌లో కొద్దిసేపు రాళ్ల వాన కురిసింది.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగానూ భారీ వర్షాలు కురిశాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పిడుగులు బీభత్సం సృష్టించాయి. పిడుగుపాటులో ఇద్దరు మృతి చెందగా, పలువురికి గాయాలయ్యాయి. రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని శాత్రాజ్‌పల్లిలో పిడుపాటుకు ఓ వ్యక్తి మృతి చెందగా నలుగురు గాయపడ్డారు. ఐదుగురు రైతులు పొలం పనికి వెళ్లగా... వర్షం పడటంతో చెట్లు కిందకు వెళ్లి నిలుచున్నారు. కంబాల శ్రీనివాస్, కొమురవ్వ, ఎల్లవ్వ, దేవయ్య, శ్రీనివాస్‌లు చెట్టు కింద నిలబడగా, ఆ చెట్టుపై పిడుగు పడింది. పిడుగుపాటుకు కంబాల శ్రీనివాస్(32) సమీపంలో పడటంతో అక్కడిక్కడే మృతి చెందగా, నలుగురికి గాయాలయ్యాయి.

వారిని వేములవాడలోని ఆసుపత్రికి తరలించారు. పిడుగుపాటుతో శ్రీనివాస్ మృతి చెందడంతో అతని కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పలు చోట్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయలాంటూ రైతులు విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కర్కల్‌పహాడ్ సమీపంలో పిడుగుపడి ఒకరు మృతి చెందారు. ఈ ఘటనలో మరొకరికి గాయాలయ్యాయి.

మరోవైపు రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం ఇందిరానగర్ గ్రామంలో కూడా పిడుగుపాటుకు ఓ రైతు బలయ్యాడు. వ్యవసాయ పనుల కోసం వెళ్లిన రుద్రారపు చంద్రయ్య(50) చెట్టుకింద నిలబడగా... పిడుగుపడి అక్కడిక్కడే మృతి చెందాడు. మరో ఘటనలో కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామానికి చెందిను ఏనుగుల మల్లయ్య అనే రైతుకు సంబంధించిన ఆవు, దూడ పిడుగు పాటుతో మృతి చెందాయి. సుమారు.రూ.1 లక్షా 25 వేల నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌తో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలపై సిఎం రేవంత్‌రెడ్డి ఆరా తీశారు.

సచివాలయం నుంచి అన్ని విభాగాల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ సిఎం నిర్వహించారు. వర్షాలు, వర్ష ప్రభావంపై మాట్లాడారు. వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సిఎం సూచించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో చాలా ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఫలితంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షం వేళ అవసరమైతే తప్ప ప్రజలు ఇళ్లలోనుంచి బయటకు రావద్దని జిహెచ్ఎంసీ అధికారులు సూచించారు. మరోవైపు హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతావరణ శాఖ ప్రకటించింది.

# సంపద పెంచండి

>> ఎగవేతదారులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా, నిక్కచ్చిగా పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. వాణిజ్య శాఖలో ఇంతకాలం జరిగిన పొరపాట్లు పునరావృతం కావద్దని, జిఎస్టీ రిటర్న్ పేరిట వెలుగులోకి వస్తున్న అవినీతి అక్రమాలకు తావు లేకుండా వ్యవహరించాలని అధికారులను హెచ్చరించారు. గత ఆర్థిక సంవత్సరంలో ఎన్నికల సీజన్‌లో మద్యం అమ్మకాలు, విక్రయాలు ఎక్కువగా జరిగినా లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెరగకపోవటానికి కారణాలను సిఎం ఆరా తీశారు. అక్రమంగా మద్యం రవాణా, పన్ను ఎగవేత లేకుండా కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించారు.

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని అన్ని చోట్ల భూములు, స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగాయి. కానీ అదే స్థాయిలో రెవెన్యూ రాబడుల్లో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ద్వారా వచ్చే ఆదాయం పెరగలేదని ఈ సందర్భంగా చర్చ జరిగింది. చాలా చోట్ల భూముల మార్కెట్ విలువకు, వాస్తవ క్రయ విక్రయాల రేట్లకు పొంతన లేకపోవటం ప్రధాన కారణమనే చర్చ జరిగింది. గత ప్రభుత్వం 2021లో భూముల విలువను, రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచింది. ఇప్పటికీ చాలా చోట్ల భూముల మార్కెట్ విలువకు, క్రయ విక్రయ ధరలకు భారీ తేడా ఉంది.

నిబంధనల ప్రకారం ఏడాదికోసారి భూముల మార్కెట్ విలువను సవరించాల్సి ఉంటుంది. ఈ ధరల సవరణకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎక్కడెక్కడ ఏయే ప్రాంతాల్లో ధరలను సవరించాలి. వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలు, ప్లాట్లు, అపార్ట్మెంట్లు... వేటికి ఎంత సవరించాలనేది శాస్త్రీయంగా నిర్ధారన జరగాలని, రిజిస్ట్రేషన్ స్టాంపుల విభాగం నిబంధనలను పక్కాగా పాటించాలని సిఎం స్పష్టం చేశారు. రాష్ట్రం రాబడి పెంపుతో పాటు స్థిరాస్తి, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందు వీలుగా భూముల మార్కెట్ ధరల సవరణ జరగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే స్టాంప్ డ్యూటీ ఎంత మేరకు ఉంది. తగ్గించాలా? పెంచాలా? అనేది కూడా అధ్యయనం చేయాలని సూచించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉద్యోగుల కొరత లేకుండా సర్దుబాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఇప్పటికే చాలా చోట్ల అద్దె భవనాల్లో ఉన్నాయని, రిజిస్ట్రేషన్లకు వచ్చే వాళ్లు ఇప్పటికే చెట్ల కింద నిలబడే ఉంటున్నారని చర్చకు వచ్చింది. పబ్లిక్ యుటిలిటీకి సేకరించిన స్థలాలను గుర్తించి కొన్ని చోట్ల అధునాతనంగా మోడల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మించాలని, అందుకు సన్నాహాలు చేయాలని సిఎం ఆదేశించారు. సామాన్యులకు, చిన్న చిన్న నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇసుక ద్వారా వచ్చే ఆదాయం పెరగాలంటే అక్రమ రవాణాను, లీకేజీలను ఎక్కడికక్కడ అరికట్టాలని ఆదేశించారు.

# ఫేక్ విడియోపై పోలీసుల అదుపులో బిజెపి కార్పొరేటర్

## మరో ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే16:** కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్ సహా మరో ముగ్గిర్ని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సందర్భంగా బహదూర్‌పురలోని ఓ పోలింగ్ బూత్‌లో రిగ్గింగ్‌కు పాల్పడుతున్నారంటూ సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ చేసిన కేసులో గురువారం వేర్వేరు ప్రాంతాల్లో నలుగుర్ని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు శ్రవణ్‌ను అదుపులోకి తీసుకున్న తీరు తీవ్ర విమర్శలకు దారి తీసింది. కొందరు కిడ్నాప్ చేసినట్లు ప్రచారం జరిగినా సాయంత్రానికి సైబర్ క్రైమ్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు ధృవీకరించారు. ఎన్నికల సందర్భంగా పాతబస్తీ బహదూర్‌పురలో రిగ్గింగ్ జరుగుతోందంటూ ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇదే వేరే ప్రాంతంలోని పాత వీడియో అని ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ వ్యవహారంపై సైబర్ క్రైమ్‌లో కేసు నమోదైంది. దర్యాప్తు చేసిన పోలీసులు కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్, చాదర్‌ఘాట్‌కు చెందిన కాశీ, ముషిరాబాద్‌కు చెందిన మితిలేష్ తదితరులు వీడియో వైరల్ చేసినట్లు గుర్తించారు. గురువారం వారిని వేర్వేరు ప్రాంతాల్లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



గురువారం యుపిలోని జాన్‌పూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో గదతో మోడీ

# వర్షంతో ఉప్పల్ మ్యాచ్ రద్దు

>> ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకుంది. సొంతగడ్డపై గుజరాత్‌టైటాన్స్‌తోజరగాల్సిన మ్యాచ్ టాస్ పడకుండానే రద్దుకావడంతోకమిన్స్ సేనమూడోస్థానంలో ప్లే ఆఫ్స్ బెర్తు ఖరారుచేసుకుంది. వాన ఎంతకూ తగ్గకపోవడంతో అంపైర్లు ఇరుజట్లకు ఒక్కోఆయింట్‌కేటాయించారు. దాంతో15 పాయింట్లతోకమిన్స్ సేన టైటిల్‌పోరులో నిలిచింది. ఉప్పల్‌స్టేడియంలో ఆరెంజ్ ఆర్మీ బ్యాటర్ల విధ్వంసం కళ్లారాచూడాలనుకున్న ఫ్యాన్స్‌కు నిరాశ మిగిలింది. గురువారంమధ్యాహ్నం 3.45 గంటలనుంచి ఎడతెరిపిలేకుండా కురిసిన వాన వేలాది మంది ఉత్సాహంపైనీళ్లుచల్లింది. కనీసం ఐదు ఓవర్లమ్యాచ్ అయినా చూద్దామని ఆశగాచూసిన ఫ్యాన్స్ అసహనం వ్యక్తంచేసారు. కానీ 10.11 గంటలకు మ్యాచ్ రద్దుచేస్తున్నట్లు అంపైర్లుప్రకటించారు. ఇరుజట్ల కెప్టెన్లు, కోచ్‌లను పిలిచి మ్యాచ్‌నిర్వహణ సాధ్యం కాదని తేల్చిచెప్పి ఒక్కోటీమ్‌కు ఒక్కోపాయింట్ ఇచ్చారు. దాంతో ఆరెంజ్ ఆర్మీ 15 పాయింట్లతోనేరుగా ప్లేఆఫ్స్‌కు దూసుకువెళ్లింది. ఒక్కబంతికాదుకదా కనీసం టాస్‌కూడా పడకుండానే మ్యాచ్‌రద్దు కావడంతో ఫ్యాన్స్ ఉసూరుమంటూ వెనుదిరిగారు. సాయంత్రం 6.45 గంటలకు వర్షం కాస్త తెరిపి ఇవ్వడంతో రాత్రి ఎనిమిది గంటలకు టాస్ వేద్దామనుకున్నారు. తీరా ఆ సమయానికి మళ్లీ వర్షం ముంచుకువచ్చింది.

దాంతో సిబ్బంది పరుగులుపెడుతూ వచ్చి పిచ్‌ను ప్లాస్టిక్ కవర్లతో కప్పేసారు. 8.30 గంటలకు కూడా మ్యాచ్ ప్రారంభం కాకపోవడంతో ఓవర్లకోత మొదలయింది. 10.30గంటలకు మ్యాచ్‌మొదలైతే కనీసం ఐదు ఓవర్ల ఆట ఆడిస్తారని ఫ్యాన్స్ ఊహించారు. దాంతో మ్యాచ్ రిఫరీకానీ, నిర్వాహకులుకానీ ఎలాంటిప్రకటన చేయకపోవడంతో మ్యాచ్ రద్దుకే మొగ్గుచూపుతారనే వార్తలు వినిపించాయి. అనుకున్నట్లుగానే అంపైర్లుగ్రౌండ్ క్యూరేటర్, అధికారులతోమాట్లాడి మ్యాచ్‌ను రద్దుచేసారు. కమిన్స్‌నేతృత్వంలోని హైదరాబాద్ జట్టు ఈసీజన్‌లో చెలరేగింది. ఓపెనర్లుట్రావిస్ హెడ్, అభిషేక్‌శర్మలు అదిరే బోణీలుచేసారు.

మిడిలార్డర్‌లో హెన్రిచ్‌క్లాసెన్, మార్క్‌రమ్ తెలుగు కుర్రాడు నితీశ్‌కుమార్‌రెడ్డిలు దంచికొట్టారు. ఆల్‌రౌండర్ షెహబాజ్ అహ్మద్‌సైతం మెరుపు బ్యాటింగ్‌తో అలరించాడు. బౌలర్లు భువనేశ్వర్, నటరాజన్, ఉనద్కత్‌లు ప్రత్యర్థులకు చుక్కలుచూపించారు. గత మ్యాచ్‌లో లక్నో సూపర్‌జెయింట్స్‌ను చిత్తుగా ఓడించిన సన్‌రైజర్స్ ప్లేఆఫ్స్ ఆశల్ని సజీవంగా ఉంచుకుంది. గుజరాత్‌పై భారీ విజయంతో 16 పాయింట్లు సాధించాలనుకున్న హైదరాబాద్‌కు వర్షం అంతరాయం కలిగించింది.

# రూ.32వేల కోట్లు కావాలి.. రుణమాఫీ సాధ్యమేనా?: కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే16:** రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ చేయాలంటే రూ.32వేల కోట్లు అవసరం అవుతాయని, అయితే ప్రభుత్వం వద్ద జీతాలు చెల్లించేందుకే నిధులు లేకపోతే రూ.2లక్షల రుణమాఫీ ఎలా చేస్తారని బిజెపి నేత, చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సిఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

ఎన్నకల వాగ్దానాల్లో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అసాధ్యమైన హామీలేనని ఆయన వ్యాఖ్యానించారు. గురువారం ఆయన బిజెపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఖజానాలో నిధులు లేవని, ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. రైతుల రుణమాఫీకి రూ.32వేల కోట్లు ఎక్కడి నుంచి తెస్తారు? ఎలా ఇస్తారనే అంశంపై ఇంత వరకు స్పష్టత లేదని ఆయన పేర్కొన్నారు.

# కవిత బెయిల్ మంజూరు కేసు మే 24కు వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే16:** ఢిల్లీ మద్యం పాలసీ ఈడీ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కవిత వేసిన పిటీషన్‌పై విచారణ మే 24కు వాయిదా పడింది. గురువారం నాడు ఢిల్లీ హైకోర్టులో కవిత బెయిల్ పిటీషన్‌పై విచారణ జరిగింది. సిబిఐ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని కవిత మరో పిటీషన్ వేశారు. ఇటీవల కవితకు బెయిల్ ఇచ్చేందుకు రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించిన విషయం తెలిసిందే. అయితే కవిత ఈడీ కవిత జ్యూడీషియల్ రిమాండ్‌ను ఈనెల 20 వరకు పొడిగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:16/05/24

DAY - SINGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 244606
2nd Prize Rs.7000/- 06636
3rd Prize Rs.3500/-
07334 12660 21613 45214 46077
61974 71990 78128 79902 88887
4th Prize Rs.200/-
0915 1546 3085 4292 5057 5747 6531
6570 8680 9074
5th Prize Rs.100/-
0865 1884 2242 3340 4997 5594 6398
8053 9109 9847
6th Prize Rs.50/-
0006 1310 2730 4276 5606 7016 8899
0092 1433 2809 4348 5618 7161 8966
0135 1510 2843 4357 5722 7188 9131
0337 1610 2896 4393 5870 7380 9197
0416 1656 3064 4564 6032 7450 9331
0436 1754 3344 4565 6113 7557 9504
0456 1769 3356 4587 6148 7622 9571
0810 1805 3411 4648 6277 7625 9691
0894 1825 3642 4693 6348 7749 9932
1042 1936 3666 4702 6400 7752 9956
1084 1940 3727 4770 6572 7960
1096 2002 3753 4796 6604 8000
1247 2036 3894 4899 6690 8005
1260 2081 4118 5452 6786 8080
1303 2366 4183 5538 6982 8572

DAY - KUIL SERIES Dr No:239
1st Prize Rs.100000/- 995418
2nd Prize Rs.7000/- 51836
3rd Prize Rs.3500/-
04848 26303 41071 45551 51792
53754 54023 75476 78287 94087
4th Prize Rs.200/-
0067 0303 0425 0594 1600 3360 6542
6928 8049 9441
5th Prize Rs.100/-
1122 1816 1999 2029 4322 4530 4947
5231 6273 9276
6th Prize Rs.50/-
0365 1627 3403 4489 6144 7519 9093
0574 1810 3408 4523 6410 7580 9105
0585 1957 3459 4570 6529 7620 9216
0676 2128 3605 4642 6695 7720 9442
0799 2335 3631 4706 6883 7823 9458
0875 2381 3682 5013 6953 7869 9482
0906 2467 3904 5037 6976 8076 9554
0924 2478 3909 5383 6985 8084 9578
1004 2640 4009 5566 7142 8334 9616
1064 2858 4076 5617 7228 8595 9687
1088 2937 4167 5655 7244 8610
1187 2955 4219 5741 7331 8636
1262 3155 4373 5833 7332 8801
1360 3218 4401 5958 7417 8868
1406 3325 4459 5968 7488 8877

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:16/05/24

DAY - ROSA SERIES Dr No:239
1st Prize Rs.100000/- 663784
2nd Prize Rs.7000/- 06720
3rd Prize Rs.3500/-
17272 51088 52137 63245 75690
76470 83163 86468 97461 99339
4th Prize Rs.200/-
0566 1202 5588 5669 5770 6458 6855
8288 8872 9812
5th Prize Rs.100/-
2461 2555 2970 3194 3386 3969 4198
5468 7017 7399
6th Prize Rs.50/-
0203 1062 2616 4282 5857 7167 8721
0257 1118 2697 4695 5945 7232 8735
0305 1335 2806 4764 5950 7235 8907
0308 1370 2890 4802 6417 7242 8989
0381 1509 2896 4834 6437 7252 9012
0474 1854 3049 4857 6715 7307 9138
0476 1901 3159 5031 6719 7425 9332
0496 1928 3291 5128 6786 7613 9351
0509 1948 3292 5143 6870 7615 9929
0633 2038 3295 5226 6941 7769 9984
0649 2218 3310 5267 7036 8156
0718 2291 3322 5320 7087 8284
0789 2292 3409 5365 7118 8448
0920 2355 3840 5383 7134 8457
0991 2584 4029 5826 7157 8598

DAY - DEAR SERIES Dr No:239
1st Prize Rs.100000/- 426420
2nd Prize Rs.7000/- 84708
3rd Prize Rs.3500/-
03251 05107 11352 32632 33460
34639 61143 88542 89963 96318
4th Prize Rs.200/-
0427 1119 2339 3338 3901 7087 7291
8197 8769 9639
5th Prize Rs.100/-
1891 4835 5693 5842 5984 6881 8146
9358 9440 9650
6th Prize Rs.50/-
0023 1963 3294 5312 6605 7790 8985
0073 2166 3933 5374 6613 7893 9118
0294 2289 4003 5667 6637 7987 9127
0339 2334 4022 5770 6796 8032 9258
0473 2360 4057 5783 6940 8074 9448
0637 2392 4259 5816 6978 8085 9573
0674 2471 4286 5821 7086 8180 9609
0928 2736 4301 6126 7185 8222 9800
1021 2848 4900 6253 7264 8289 9833
1194 2882 4927 6273 7320 8350 9979
1465 2970 4993 6306 7444 8433
1573 3029 5109 6308 7593 8631
1755 3143 5172 6325 7715 8785
1772 3146 5234 6440 7721 8799
1879 3276 5254 6583 7778 8844

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:16/05/24

DAY - THANGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 378209
2nd Prize Rs.7000/- 43607
3rd Prize Rs.3500/-
04449 08577 23284 28727 44400
53782 63365 71622 82181 99130
4th Prize Rs.200/-
0160 0329 4944 5030 5277 5425 6548
8063 9364 9802
5th Prize Rs.100/-
0071 0534 2434 3456 3839 4274 5254
8014 9765 9771
6th Prize Rs.50/-
0000 1140 2825 4478 6408 7422 8645
0031 1146 2906 4551 6456 7447 8662
0104 1318 2960 4678 6527 7611 8742
0119 1352 3343 4919 6593 7678 8794
0278 1595 3440 5020 6600 7728 8812
0279 1773 3511 5198 6627 7757 9164
0465 1984 3520 5249 6702 7775 9208
0498 2025 3719 5554 6774 7785 9441
0607 2144 3754 5564 6929 8007 9467
0619 2317 4177 5598 6932 8196 9551
0673 2412 4262 5603 6990 8234
0886 2428 4296 5696 7109 8248
0891 2438 4394 5787 7119 8306
0983 2545 4442 5884 7122 8624
1049 2706 4464 6397 7282 8627

DAY - VAIRAM SERIES Dr No:98
1st Prize Rs.50000/- 513695
2nd Prize Rs.7000/- 19316
3rd Prize Rs.3500/-
08441 13444 29147 40616 43381
57654 57714 62761 66244 82866
4th Prize Rs.200/-
1127 1741 3890 6353 6593 7543 8523
9242 9691 9865
5th Prize Rs.100/-
0074 0630 0671 2136 2684 5601 9372
9663 9753 9770
6th Prize Rs.50/-
0046 1581 2708 4800 6408 7558 8790
0135 1623 2813 4821 6505 7588 8970
0191 1722 2916 4917 6511 7597 9055
0245 1734 2950 5022 6521 7728 9118
0464 1775 3143 5148 6694 7771 9354
0822 1783 3262 5173 6722 7864 9580
0823 1908 3300 5223 6779 7872 9742
0860 1978 3361 5229 7081 7973 9757
0864 2089 3425 5286 7269 8009 9987
1054 2179 3881 5373 7291 8111 9991
1057 2182 4147 5577 7320 8122
1060 2330 4151 5649 7375 8266
1112 2339 4258 5733 7407 8663
1168 2655 4391 6192 7477 8714
1226 2673 4793 6296 7538 8739

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:16/05/24

DAY - NALLANERAM SERIES Dr No:239
1st Prize Rs.50000/- 273200
2nd Prize Rs.7000/- 27173
3rd Prize Rs.3500/-
05243 15359 32126 42045 48824
49121 59874 73873 81000 84532
4th Prize Rs.200/-
1150 1159 4233 4986 6567 7158 7725
8573 9104 9174
5th Prize Rs.100/-
2103 2368 2546 2799 3591 5201 6142
7714 8164 9945
6th Prize Rs.50/-
0045 1387 2562 4129 5588 7121 8834
0138 1421 2632 4262 5698 7245 8846
0194 1441 2753 4301 5939 7481 8898
0393 1608 2830 4322 5956 7491 8941
0455 1684 2888 4713 5960 7626 8950
0456 1743 3048 4733 6170 7817 8970
0474 1775 3131 4798 6325 7843 9539
0696 1905 3274 5092 6392 8115 9581
0741 1906 3318 5197 6395 8214 9584
0760 1920 3354 5297 6580 8366 9597
0874 2333 3451 5326 6583 8412
0930 2335 3707 5401 6609 8460
0995 2347 3949 5479 6814 8492
1133 2367 3999 5492 6892 8534
1339 2524 4083 5522 7111 8568

DAY - MANI SERIES Dr No:98
1st Prize Rs.50000/- 454638
2nd Prize Rs.7000/- 36157
3rd Prize Rs.3500/-
14753 23168 30453 30712 63918
64278 68227 71012 89892 98555
4th Prize Rs.200/-
1037 3603 3867 4622 4727 4891 5503
7336 8970 9713
5th Prize Rs.100/-
3585 5140 6163 6562 6570 6754 8445
8667 9488 9512
6th Prize Rs.50/-
0025 1649 3639 5165 6089 7296 9155
0028 1651 3696 5188 6097 7413 9185
0084 1717 3704 5263 6118 7452 9239
0372 1730 3822 5359 6205 7479 9308
0681 1804 3831 5445 6243 7491 9324
0699 1925 3839 5610 6326 7644 9326
0926 2434 4051 5670 6497 8001 9714
0934 2560 4156 5682 6605 8010 9782
0980 2587 4346 5691 6642 8166 9819
0981 2935 4650 5693 6663 8168 9937
1074 2952 4669 5817 6796 8179
1310 3331 4780 5864 6845 8239
1498 3356 4808 5994 6893 8541
1536 3388 5110 6006 6991 8798
1625 3575 5142 6008 7143 9098

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:16/05/24

DAY - KUMARAN SERIES Dr No:239
1st Prize Rs.50000/- 658671
2nd Prize Rs.7000/- 42205
3rd Prize Rs.3500/-
05883 09519 28430 38702 40169
42579 52052 73784 74300 96186
4th Prize Rs.200/-
0222 0480 0672 1706 3095 3636 4885
6872 7770 9281
5th Prize Rs.100/-
0210 0625 1179 1816 3500 4231 4620
5244 5532 8049
6th Prize Rs.50/-
0074 2041 3194 4681 6294 7688 9331
0304 2044 3373 4770 6309 7989 9414
0383 2243 3529 4786 6474 7991 9473
0473 2299 3588 4831 6477 8044 9505
0572 2362 3639 4918 6645 8050 9595
1171 2454 3655 5289 6867 8125 9614
1217 2593 3756 5457 6904 8131 9778
1232 2604 3805 5499 7040 8171 9852
1406 2664 3872 5592 7142 8272 9887
1471 2734 3926 5735 7267 8475 9971
1489 2744 4055 5823 7309 8489
1613 2756 4230 5897 7335 8663
1687 2934 4353 5913 7414 8804
1713 2940 4479 6117 7623 8996
1842 3041 4529 6197 7641 9120

DAY - VISHNU SERIES Dr No:239
1st Prize Rs.50000/- 382835
2nd Prize Rs.7000/- 67116
3rd Prize Rs.3500/-
09892 16555 18223 49673 77661
88622 92269 92360 93216 99321
4th Prize Rs.200/-
1186 2953 3044 4651 5144 6216 6684
6706 7304 8073
5th Prize Rs.100/-
0105 1770 2301 3152 3512 4260 5291
5837 8890 9086
6th Prize Rs.50/-
0101 1645 2950 5544 6749 7605 8936
0203 1818 3349 5600 6792 7630 8971
0258 1849 3632 5858 6859 7733 9140
0261 1917 3844 5881 6862 7938 9223
0293 2090 4277 5919 6904 8030 9274
0494 2095 4399 5955 6952 8036 9348
0535 2348 4426 5957 6967 8159 9397
0573 2365 4483 6107 6969 8206 9878
0768 2424 4559 6170 7044 8316 9886
1061 2498 4800 6224 7127 8506 9937
1261 2625 4983 6278 7188 8516
1413 2685 5046 6299 7226 8644
1486 2696 5066 6383 7319 8661
1544 2750 5455 6398 7427 8694
1574 2922 5504 6676 7592 8862

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:16/05/24

SWARNALAXMI SERIES Dr No:239
1st Prize Rs.50000/- 258220
2nd Prize Rs.7000/- 71779
3rd Prize Rs.3500/-
14249 14858 25607 25860 36911
47304 47751 69395 82743 93247
4th Prize Rs.200/-
1116 1799 2459 2723 3433 4807 7329
9005 9102 9856
5th Prize Rs.100/-
0168 1247 4829 5323 6156 7979 8978
9382 9462 9651
6th Prize Rs.50/-
0031 0949 2385 4366 5718 7436 9165
0127 0995 2394 4389 5735 7494 9277
0146 1221 2449 4427 5794 7546 9297
0244 1248 2601 4549 5832 7711 9354
0269 1264 2826 4588 5840 7766 9365
0310 1597 2939 4622 5971 7809 9526
0317 1672 3167 4727 5988 7964 9640
0379 1780 3302 4784 6092 8017 9695
0551 1794 3380 5139 6629 8314 9834
0561 1883 3420 5232 6712 8337 9944
0773 1907 3430 5244 7012 8401
0779 2186 3680 5325 7040 8505
0805 2287 3748 5358 7239 8619
0913 2309 3953 5453 7349 8646
0935 2323 4205 5527 7360 9104

DAY - LION SERIES Dr No:98
1st Prize Rs.50000/- 946967
2nd Prize Rs.7000/- 46671
3rd Prize Rs.3500/-
13318 24359 35170 35741 46106
57615 68602 79595 81704 92176
4th Prize Rs.200/-
2102 2133 2220 4343 6326 6755 9010
9052 9100 9732
5th Prize Rs.100/-
1393 3814 5100 6223 6459 6879 8161
8777 9538 9566
6th Prize Rs.50/-
0080 1751 3344 4685 5716 7787 9012
0189 1984 3436 4702 5797 7803 9225
0272 2224 3475 4723 6130 7882 9325
0329 2341 3553 4784 6243 8007 9350
0337 2421 3647 4797 6246 8063 9384
0398 2639 3705 4801 6317 8137 9387
0466 2680 3822 4851 6463 8238 9419
0574 2858 4038 4955 6520 8257 9648
0639 2865 4113 5046 6588 8327 9663
1351 2984 4148 5181 6666 8622 9905
1493 3082 4169 5315 6974 8668
1500 3103 4172 5364 7248 8687
1643 3203 4266 5401 7441 8827
1722 3287 4553 5587 7513 8844
1727 3306 4586 5679 7642 8927

## వారం - వర్జ్యం

తేది : 17-05-2024, శుక్రవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
నవమి ఉ.8.49, పుబ్బ రా.9.17
వర్జ్యం తె.5.25-7.13
దు.ఉ.8.19-9.11,
2) మ.12.28-1.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమై ప్రశాంతత పొందుతారు. నూతన విద్యలపై ఆసక్తి కలిగి ఉంటారు.

**వృషభం :** కుటుంబ బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు వుంటాయి.

**మిథునం:** బంధువులతో ఏర్పడిన తగాదాలు తీరుతాయి. ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు.

**కర్కాటకం :** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు. పుణ్య క్షేత్ర సందర్శనం చేసుకుంటారు.

**సింహం :** సోదరులు, మిత్రుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ఊహించని అవకాశాలు లభిస్తాయి.

**కన్య :** చేపట్టిన పనులలో ఆటంకాలు తొలగుతాయి. వివాదాలకు, కోప తాపాలకు దూరంగా వుండండి.

**తుల :** సోదరులతో ఏర్పడిన వివాదాలు తీరి ప్రశాంతత పొందుతారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

**వృశ్చికం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రుల ద్వారా శుభవార్తలు వింటారు.

**ధనుస్సు:** వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. నూతన విద్యలపై ఆసక్తి చూపుతారు.

**మకరం :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం.

**కుంభం :** పాత మిత్రులను కలిసి సంతోషంగా గడుపుతారు. ఉద్యోగాలలో మంచి మార్పులు వుంటాయి.

**మీనం :** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. సన్నిహితుల సహాయ సహకారాలు అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# లైంగిక విధేంపుల కేసులో కామారెడ్డి డిఎంహెచ్‌ఓ అరెస్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే16:** లైంగిక వేధింపుల ఆరోపణలపై నమోదైన కేసుల్లో కామారెడ్డి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి(డిఎంహెచ్‌వో) డి.లక్ష్మణ్ సింగ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

జిల్లా వైద్యాధికారి తమతో అసభ్యంగా ప్రవరిస్తున్నారని, లైంగికంగా వేధిస్తున్నారని కలెక్టర్, ఎస్పీతో పాటు వైద్యశాఖ ఉన్నతాధికారులకు ఇటీవల 20 మంది మహిళా వైద్యాధికారులు వేర్వేరుగా ఇచ్చిన ఫిర్యాదులు ఏశారు. ఈ ఫిర్యాదులపై స్పందించిన వైద్యశాఖ విచారణ కూడా ఆదేశించింది. ఈ క్రమంలో రాష్ట్ర వైద్యాధికారి అమర్ సింగ్ నాయక్ బుధవారంనాడు కామారెడ్డి డిఎంహెచ్‌వో కార్యాలయానికి వచ్చి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా తమను డిఎంహెచ్‌వో ఏ విధంగా ఇబ్బంది పెట్టారన్న విషయాన్ని మహిళా ఉద్యోగులు ఆయనకు వివరించారు.

దీంతో లక్ష్మణ్‌సింగ్‌పై దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏడు కేసులు నమోదు చేశారు. విచారణ అనంతరం ఆయన్ను అరెస్ట్ చేశారు. లక్ష్మణ్‌సింగ్‌పై పలు సెక్షన్ల కింద పోలీసులు మంగళవారం ఐదు కేసులు, బుధవారం మరో రెండు కేసులు నమోదు చేశారు. ఆయన్ను అదుపులోకి తీసుకుని కోర్టులో ప్రవేశపెట్టినట్లుగా డిఎస్పీ నాగేశ్వరరావు తెలిపారు.

# రైతుల కోసం రోడ్డెక్కిన బిఆర్ఎస్

>> రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఇటీవల ధ్వజమెత్తారు. ఎన్నికలైన తర్వాత వరికి క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించిన ప్రభుత్వం ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని చెబుతూ రైతులను మోసం చేసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే గురువారం అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలంటూ ఆయన ఇచ్చిన పిలుపు మేరకు నిరసనలు కొనసాగాయి.

# వారణాసిలో మోడీపై వృద్ధ చిరువ్యాపారి పోటీ

**వారణాసి, మే 16:** ప్రధాని నరేంద్రమోడీపై వారణాసిలో ఓ వృద్ధుడు ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నాడు. ఆయనపేరు రామ్‌కుమార్ వైద్య. మధ్యప్రదేశ్‌లోని దతియా జిల్లా ఉందర్‌ఘడ్ నివాసి అయిన వైద్య చిన్న కిరాణ దుకాణం నడుపుకుంటాడు. మోడీపై పోటీచేసేందుకు నామినేషన్ టైమ్‌లో 25 వేల రూపాయల నాణేలతో నామినేషన్ పత్రాలు కొనుగోలుచేసి అధికారులకు తలనొప్పి రప్పించాడు. చుట్టుపక్కలప్రాంతాల్లో చురాన్ బుదియా అమ్ముతూ వేలల్లో నాణేలను పోగేసి వాటినే ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. వాటినిచూసి వాళ్లు కంగుతిని తల్లకిందులయి నాణేలను లెక్కించారు. వారణాసిలో నా మినేషన్ కోసం 550 కిలో మీటర్లు ప్రయాణించి మరీ వారణాసి వచ్చాడు. ప్రతిపాద కులుగా వారణాసిలోని కొందరు ఆటోడ్రైవర్లు సంత కాలు చేసారు. ఎన్నికల బరిలో దిగడం ఆయనకు కొత్తేమీ కాదు. కౌన్సిలర్ నుంచి ఎమ్మెల్యే దాకా పలు ఎన్నికల్లో పోటీచేసారు. ఈసారి పార్ల మెంటు స్థానం మార్చి మోడీపై పోటీకి దిగారు. వారణాసి ప్రజల సమస్యలను పార్ల మెంటులో లేవనెత్తేందుకే తాను ఇక్కడినుంచి పోటీ చేస్తున్నట్లు చెప్పాడు. ప్రధాని అయినాసరే గట్టి పోటీ ఇస్తానని చెప్పాడు. మిమిక్రీ కళాకారుడు శ్యామ్‌రంగీలా కూడా వారణాసిలో మోడీపై ఇండిపెండెంట్‌గా రంగంలోకి దిగారు. కానీ ఆయన నామి నేషన్‌ను తిరస్కరించారు. కాంగ్రెస్‌నుంచి ఎప్పటిలాగే అజయ్‌రాయ్ బరిలో నిలిచారు. జూన్ 1న వారణాసిలో పోలింగ్ జరుగుతుంది.

# విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్‌తో అద్దె ఒప్పందం రద్దు

## ఆర్మూర్‌లో జీవన్‌రెడ్డి మాల్ స్వాధీనం

## హైకోర్టు ఉత్తర్వుల మేరకే : టిఎస్‌ఆర్టీసీ

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త :** హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం బకాయిలను చెల్లించనందున విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో యాజమాన్యం చేసుకున్న అద్దె ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) యాజమాన్యం ప్రకటించింది. నిజామాబాద్ జిల్లా ఆర్మూరు బస్‌స్టేషన్ సమీపంలోని ఆర్టీసీ స్థలంలో ఉన్న జీవన్ రెడ్డి మాల్ అండ్ మల్టీప్లెక్స్ భవనాన్ని గురువారం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. ఈమేరకు గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఒప్పందం ప్రకారం ఆర్టీసీకి చెందిన 7059 చదరపు గజాల భూమిని 33 సంవత్సరాలకు విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ కంపెనీ బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ (బీవోటి) కింద 01.06.2013న లీజుకు తీసుకుందనీ, 2017లో ఆ కంపెనీని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సతీమణి రజితా రెడ్డి టేక్ ఓవర్ చేసుకుని షాపింగ్ మాల్‌కు జీవన్ రెడ్డి మాల్ అండ్ మల్టీప్లెక్స్‌గా పేరు పెట్టారనీ, థర్డ్ పార్టీలకు అందులోని స్టాళ్లను లీజుకు ఇచ్చారని వివరించారు. ఒప్పందం ప్రకారం ఆ కంపెనీ సకాలంలో అద్దె చెల్లించలేదనీ, గత ఏడాది అక్టోబర్ వరకు రూ.8.65 కోట్ల బకాయి సంస్థకు పడిందనీ, నోటీసులు జారీ చేయడంతో అక్టోబర్ లో రూ.1.50 కోట్లను ఆ కంపెనీ చెల్లించిందని పేర్కొన్నారు. ఆ తరువాత షోకాజ్ నోటీసులు పంపడంతో అక్టోబర్‌లో రూ.1.50 కోట్లను ఆ కంపెనీ చెల్లించగా, తిరిగి షోకాజ్ నోటీసులు పంపడంతో గత ఏడాది డిసెంబర్‌లో విడతల వారీగా రూ.2.40 కోట్లను చెల్లించిందనీ, షోకాజ్ నోటీసులు సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించగా, టీఎస్‌ఆర్టీసీకి బకాయిలు చెల్లించాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిలో విడతల వారీగా రెండు కోట్లను చెల్లించారని పేర్కొంది. ఈ కేసుపై బకాయిలన్నీ నెల రోజుల్లో చెల్లించాలని మార్చి 27న హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందనీ, బకాయిలు చెల్లించకుంటే నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని సంస్థను ఆదేశించిందని వివరించారు. నెల రోజులు గడువు పూర్తయినా మొత్తం బకాయిలను ఆ కంపెనీ చెల్లించలేదనీ, ఇప్పటివరకు రూ.2.51 కోట్ల అద్దె బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయనీ, బకాయిలు చెల్లించాలని గత 5 సంవత్సరాలుగా 20కి పైగా నోటీసులను సంస్థ జారీ చేశసందనీ, హైకోర్టు ఉత్తర్వులు, అద్దె ఒప్పందం నిబంధనల ప్రకారం విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్‌కు టర్మినేషన్ ఆర్డర్ ఇచ్చి భవనాన్ని టీఎస్‌ఆర్టీసీ స్వాధీనం చేసుకుందనీ, ప్రజల సంస్థ అయిన టీఎస్‌ఆర్టీసీ అద్దె బకాయిల విషయంలో ఏమాత్రం రాజీ పడటం లేదనీ, నిబంధనల మేరకే వాటిని వసూలు చేయడం జరుగుతుందని ఈ మేరకు టీఎస్‌ఆర్టీసీ స్పష్టం చేసింది.

# 18న ధరణి కమిటీ సమావేశం

## హాజరుకానున్న సిఎం రేవంత్‌రెడ్డి, కమిటీ సభ్యులు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త :** భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ధరణి కమిటీ సమావేశం శనివారానికి వాయిదా పడింది. గురువారమే ఈ సమావేశం జరగాల్సి ఉండగా, ధరణి కమిటీలోని ఒక సభ్యుడు అందుబాటులో లేకపోవడంతో శనివారానికి వాయిదా వేసినట్లు తెలిసింది. కాగా, ఈనెల 18న తెలంగాణ సచివాలయంలో జరగనున్న ధరణి కమిటీ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీసీఎల్‌ఏ నవీన్ మిత్తల్, సిఎమ్మార్వో ప్రాజెక్టు డైరెక్టర్ వి.లచ్చిరెడ్డితో పాటు ధరణి కమిటీ సభ్యులు ఎం.కోదండరెడ్డి, ఎం.సునీల్ కుమార్, రేమండ్ పీటర్, మధుసూధన్‌తో పాటు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో గతంలో ధరణి సమస్యలపై నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌పై సమీక్షించనున్నారు. ధరణి పోర్టల్‌లోని వివిధ మాడ్యుళ్ల ద్వారా వచ్చిన అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. అలా పెండింగ్‌లో ఉన్న 2.45 లక్షల దరఖాస్తుల పరిష్కారమే లక్ష్యంగా చేపట్టనున్నారు. జూన్ 4వ తేదీ లోగా ఎట్టి పరిస్థితుల్లోనూ అన్ని ధరణి దరఖాస్తులు పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించిన ధరణి పోర్టల్‌లో లోపాల కారణంగా రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులు తమ భూములపై యాజమాన్య హక్కులు కోల్పోవడం, పట్టాదార్ పాస్ పుస్తకాలలో పేర్ల మార్పిడి అంశాలలో పొరపాట్లు చోటుచేసుకున్నాయి. దీంతో లోపాల పుట్టగా ఉన్న ధరణి పోర్టల్‌ను సమూలంగా ప్రక్షాళన చేసి రైతుల ఇబ్బందులకు శాశ్వతంగా పరిష్కరించడం లక్ష్యంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా ధరణి కమిటీని ఏర్పాటు చేసింది.

# హైదరాబాద్ ఎంపి బిజెపి అభ్యర్థి మాధవీలతపై దాడి యత్నం కేసు..

## ఎంఐఎం నాయకులపై కేసు నమోదు

**హైదరాబాద్ (చార్మినార్), మే 16, ప్రభాతవార్త :** హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్ధి మాధవిలతపై దాడికి యత్నించిన ఎంఐఎం నాయకులపై పాతబస్తీ మొగల్‌పుర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మొగల్‌పుర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి.నాగదుర్గ ప్రసాద్ కథనం ప్రకారం....లోక్‌సభ ఎన్నికలు సందర్భంగా ఈ నెల 13వ తేదీ సోమవారం మధ్యాహ్నం బీబీబజార్‌లోని ఓ పోలింగ్ కేంద్రాన్ని హైదరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం ఎంఐఎం అభ్యర్ధి అసదుద్దీన్ ఓవైసీ పరిశీలించిన అనంతరం మొగల్‌పుర వెళ్లారు. కొంత సేపటి తర్వాత ఎన్నికల పోలింగ్ సరళిని పర్యవేక్షించటానికి హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్ధి మాధవి లత భవానీనగర్ నుంచి బిబిబజార్ మీదుగా మొగల్‌పుర వైపు వెళ్తున్నారు.

అదే సమయంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి మాధవీలత, యాకుత్‌పుర నియోజకవర్గం ఎంఐఎం యూత్ ఇంఛార్జ్ అరాఫత్ యాసిన్‌లు ఎదురెదురు తారస పడ్డారు. అరాఫత్ యాసిన్ కూడ అదే సమయంలో మొగల్‌పుర వెళ్లటానికి ఎంఐఎం నాయకులతో బీబీబజార్ రహదారి విక్టోరియా హోటల్ వద్ద ఉన్నారు. మాధవి లత, అరాఫత్ యాసిన్‌లు ఎదురెదురు కావటంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. యాకుత్‌పుర నియోజకవర్గం ఎంఐఎం యూత్ ఇంఛార్జి అరాఫత్ యాసిన్‌తో పాటు మరి కొంత ఎంఐఎం నాయకులు మాధవి లతను తిట్టడంతో పాటు దాడికి యత్నించారంటూ బిజెపి నాయకులు ప్రవీన్ బాగ్దే, యాసిన్‌లు మొగల్‌పుర పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బిజెపి నాయకుల ఫిర్యాదు మేరకు యాకుత్‌పుర నియోజకవర్గం ఎంఐఎం యూత్ ఇంఛార్జి అరాఫత్ యాసిన్‌తో పాటు మరి కొంత మంది ఎంఐఎం నాయకులపై 147,506, 509,ఆర్/బి149 సెక్షన్ల కింద కేసు నమెదు చేసుకుని విచారిస్తున్నామని ఇన్‌స్పెక్టర్ నాగ దుర్గాప్రసాద్ తెలిపారు.

# హోర్డింగ్ కూలిన ఘటనలో కారులోనే నలిగిన ప్రాణాలు!

**ముంబయి, మే 16:** ముంబయిలో హోర్డింగ్ కుప్పకూలిన ఘటనలో 48గంటల తర్వాత కారులో రెండు మృతదేహాలు బయటపడ్డాయి. ముంబయిలోని ఘాట్‌కోసర్ వద్ద హోర్డింగ్ కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య 16కు చేరింది. శిథిలాలను తొలగిస్తూ.. నిన్న రాత్రి మరో రెండు మృతదేహాలు బయటపడ్డాయి. ఆ మీతులు..ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ విశ్రాంత మేనేజర్ మనోజ్ చన్సోరియా(60), ఆయన భార్య(59) గా పోలీసులు గుర్తించారు. ముంబయిలోని పలు ప్రాంతాల్లో ఆకాల వర్షం, ఈదురుగాలులు బీభత్స సృష్టించడంతో సుమారు 250 టన్నుల బరువున్న హోర్డింగ్ ఒక పెట్రోల్ పంప్‌పై కుప్పకూలిన ఘటన విదితమే. దాంతో దాని కింద దాదాపు 100 మంది చిక్కుకుపోయారు. వారిలో ఈ దంపతులు కూడా ఉన్నారు. ఈ శిథిలాలను తొలగిస్తోన్న తరుణంలో ఒక కారులో వీరి మృతదేహాలను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ముంబయి ఏటీసీలో జనరల్ మేనేజర్ హోదాలో పనిచేసిన చన్సోరియా .. రెండు నెలల క్రితమే పదవీ విరమణ చేశారు. తర్వాత వారు నగరాన్ని వీడి, జబల్‌పూర్‌కు షిఫ్ట్ అయ్యారు. వీసా నిమిత్తం కొద్దిరోజుల క్రితం వారు ఇక్కడకు వచ్చారని బంధువులు తెలిపారు. పని పూర్తి చేసుకొని జబల్ పుర్ వెళ్తుండగా.. పెట్రోల్ ఫిల్ చేసుకునేందుకు బంక్ వద్ద కారు ఆపిన సమయంలోనే మృత్యువు వారిని కబళించింది. అయితే రెండు రోజులుగా తల్లిదండ్రులు తన ఫోన్ ఎత్తకపోవడంతో అమెరికాలోఉన్న వారి కుమారుడు ఆందోళనకు గురయ్యాడు. ఇక్కడ ఉన్న బంధువులను అప్రమత్తం చేయడంతో వారు మిస్సింగ్ ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో వారి దుర్మరణం వార్త తెలిసింది. ఇక ఈ ఘటనలో 41 మంది గాయపడానదరు. ఈ బిల్‌బోర్డు యజమాని భవిష్ భండే అత్యాశ, అధికారుల నిర్లక్ష్యం ఈ ప్రమాదానికి కారణంగా కనిపిస్తోందంటూ విమ ర్శలు వ్యక్తం అవుతున్నాయి. 40 -40 ఉండాల్సిన ఈ ఇనుప



హోర్డింగ్ 120-120 సైజులో చేయించారు. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు ఎక్కే సైజని ఓ ఆంగ్లపత్రిక పేర్కొంది. సహాయక చర్యలు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు.

# రాష్ట్రంలో ఖరీఫ్ 1.26 కోట్ల ఎకరాల్లో సాగు

## 16.50 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం

### 65 లక్షల ఎకరాల్లో వరి నాట్లు ● పత్తి 60 లక్షల ఎకరాల అంచనా

### విత్తన రాయితీపై ఇంకా తేల్చని వ్యవసాయ శాఖ

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రానున్న ఖరీఫ్ సీజనులో తెలంగాణ వ్యాప్తంగా కోటి 26 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందుకు 16.50 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉంటుందని లెక్క కట్టింది. అయితే రైతులకు రాయితీపై విత్తనాలను సరఫరా చేసే విషయమై మాత్రం ఇంకా తేల్చక పోవడం విశేషం. కాగా రాష్ట్రంలో ఖరీఫ్ సీజనులో అన్ని పంటల్లో కెల్లా ప్రధానంగా 80 శాతానికి పైగా వరి, పత్తితే అగ్రస్థానం కానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రం మొత్తం మీద 65 లక్షల ఎకరాల్లో వరి నాట్లు, మరో 60 లక్షల ఎకరాల్లో పత్తి, 6 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేస్తారని అంచనాలు వేసింది. అలాగే కంది పంను 5.65 లక్షల ఎకరాలు, పెసర్లు 56 వేల ఎకరాలు, మినుములు 20 వేల ఎకరాలు, సోయాబీన్ 4.96 లక్షల ఎకరాల్లో సాగు చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. దీంతో వరి విత్తనాలకు సంబంధించి 16.50 లక్షల క్వింటాళ్లు, పత్తి విత్తనాలు 121 లక్షల ప్యాకెట్లను అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టింది. ఇక మొక్కజొన్న 48 వేల క్వింటాళ్లు అవసరం అవుతాయి. వీటితో పాటు ఆయిల్ పంట అయిన వేరుశనగ 23 వేల ఎకరాలు, నువ్వులు 500 ఎకరాలు, కుసుమలు 3,500 ఎకరాల్లో సాగవుతుందని అంచనా వేసింది. కాగా రాష్ట్రంలో రైతులకు అలాగేవిత్తనాలను సబ్సిడీపై అందించే అవకాశాలు పరిశీలిస్తున్నా, మరో పదిహేను రోజుల్లో ఖరీఫ్ సీజను రాబోతున్న నేపథ్యంలో కూడా ఇంత వరకూ దానిపై ఇంకా ఏమీ తేల్చ లేదు. విత్తనాలకు సబ్సిడీ ఇచ్చే విషయమై వ్యవసాయ శాఖ దానికి సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే ప్రభుత్వానికి సమర్పించింది. విత్తన సబ్సిడీ నిమిత్తం దాదాపు 170 కోట్ల రూపాయల మేర అవసరం అవుతాయని అంచనా. వరి, మొక్కజొన్న, సోయాబీన్, మినుము కంది పంటలకు సబ్సిడీ ఇవ్వాలని గత కొంత కాలంగా రైతుల నుండి డిమాండ్ ఉంది. అయితే జీలుగ తదితర పశు గ్రాస విత్తనాలకు కేంద్రం రాష్ట్రాలకు సబ్సిడీని ఇస్తోంది.

# బిసి గురుకులాలకు రూ.187.13 కోట్లు విడుదల

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకులాలకు 187.13 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఆర్థిక శాఖ ఈ నిధులను జారీ చేసింది. ప్రస్తుత 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో నుండి ఫస్ట్ క్వార్టర్‌కు గాను ఈ మొత్తాన్ని మంజూరు చేసింది. బిసి గురుకుల విద్యా సంస్థల అసరాల నిమిత్తం రెండు వేర్వేరు పద్దల కింద ఈ మొత్తం విడుదల చేసింది. రెసిడెన్షియల్ హైస్కూళ్లు, జూనియర్ కాలేజీలకు ఒక పద్దు కింద 119.59 కోట్ల రూపాయలు, మరో పద్దు కింద 67.54 కోట్ల రూపాయల చొప్పున విడుదలయ్యాయి.

# వర్షాలతో అప్రమత్తంగా ఉండండి

## వినియోగదారులకు విద్యుత్ శాఖ విజ్ఞప్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 16:** హైదరాబాద్ నగరంతో పాటు ఇతర జిల్లాల్లో భారీ వర్షాలు, భారీ గాలుల నేపథ్యంలో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ విద్యుత్ సరఫరా పరిస్థితులపై గురువారంనాడు సమీక్షించారు. ప్రస్తుతం సరఫరా సాధారణ స్థాయిలో ఉన్నదని తెలిపారు. భారీ గాలుల వల్ల చెట్ల కొమ్మలు, ఫ్లెక్సీల అవశేషాలు, ఇతర భవన నిర్మాణ సామాగ్రి తదితర వస్తువులు విద్యుత్ లైన్ల మీద పడే అవకాశం ఉందని, అదువల్ల వాటి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వినియోగదారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. వర్షాలు పడేటప్పుడు స్టేవైర్, విద్యుత్‌లైన్ల కింద, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిలబడరాదు. వీలైనంత వరకు వాటికి దూరంగా ఉండాలి. పశువులను, పెంపుడు జంతువులను కూడా విద్యుత్ పరికరాల నుండి దూరంగా ఉంచాలి. ఎక్కడైనపా రోడ్ మీద, నీటిలో కాని విద్యుత్ తీగ పడి ఉన్న యెడల ఆ తీగను తొక్కడంగాని, వాటి మీద నుంచి వాహనాలు నడపడం చేయరాదు. ఒకవేళ ఎక్కడైనా తెగిపడ్డట్టు ఉంటే వెంటనే సమీప విద్యుత్ సిబ్బందికి ఫోన్ చేసి తెలియజేయాలి. భారీ గాలులు, వర్షం పడేటప్పుడు విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు ఉన్నట్లయితే విద్యుత్ పరికరాలను ఆఫ్ చేసి వెంటనే కంట్రోల్ రూమ్‌కి తెలియజేయాలి. విద్యుత్ అంతరాయ ఫిర్యాదుల నమోదు కోసం కంట్రోల్ రూమ్‌ను సంప్రదించే వినియోగదారులు తమ బిల్లుపై ముద్రితమైన యుఎస్‌సి నెంబర్‌ను సిద్దంగా ఉంచుకోవాలి. లోతట్టు ప్రాంతాల్లో, అపార్‌మెంట్ సెల్లార్‌లలో నీళ్లు చేరితే వెంటనే అధికారులకు తెలియ జేయాలి. విద్యుత్‌కు సంబంధించి ఎలాంటి అత్యవసర పరిస్థితి ఉన్నా 1912/100/ స్థానిక ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆఫీస్‌తో పాటు సంబందిత సర్కిల్ ప్రత్యేక కంట్రోల్ రూమ్‌నకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి.

# ఆర్టీసీ బస్సులపై దాడులు చేస్తే డ్యామేజీ ఖర్చులు వసూలు చేస్తాం

## ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త :** ఆర్టీసీ బస్సులు ప్రజల ఆస్తి అనీ, వాటిని సంరక్షించు కోవాల్సింది ప్రజలేనని టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ పేర్కొన్నారు. ప్రజల ఆస్తిపై దాడులు చేయడం శ్రేయస్కరం కాదనీ, బస్సులు డ్యామేజీ ఖర్చులను వారి నుంచే వసూలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్ శివారులోని రాచలూరు గేట్ వద్ద కల్వకుర్తి డిపోనకు చెందిన బస్సుపై కొందరు దుండగులు బైక్‌లపై వచ్చి దాడి చేశారని తెలిపారు. ఈ ఘటనలో బస్సు అద్దాలు ధ్వంసమయ్యాయనీ, ప్రయాణికులంతా క్షేమంగా ఉన్నారనీ, ప్రజలను బస్సులపై ఎలాంటి కారణం లేకుండా దాడులు చేయడాన్ని టీఎస్‌ఆర్టీసీ ఏమాత్రం సహించదని స్పష్టం చేశారు. ఈ ఘటనపై రాచకొండ కమిషనరేట్ మహేశ్వ రం పోలీస్ స్టేషన్‌లో ఆర్టీసీ అధికారులు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారనీ, బాధ్యులపై కఠినచర్యలు తీసుకోనున్నట్లు సజ్జనార్ స్పష్టం చేశారు.



# స్వాతి మలివాల్ ఇంటికి ఢిల్లీ పోలీస్ బృందం

**న్యూఢిల్లీ, మే 16:** ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ సహాయకుడు తనపై దాడిచేసాడన్న ఎంపి స్వాతి మలివాల్ ఇంటికి విచారణ నిమిత్తం ఢిల్లీపోలీసుల బృందం వెళ్లింది. అదనపు కమిషనర్ ర్యాంకు అధికారి రాజ్యసభ ఎంపి నివాసానికి వెళ్లిసంఘటనకు సంబంధించిన వివరాలను రాబట్టేందుకు యత్నించింది. మూడురోజులక్రితమే స్వాతి మలివాల్ సివిల్‌లైన్స్ పోలీస్ స్టేషన్‌కువెళ్లి కేజ్రీవాల్ వ్యక్తిగత సిబ్బంది తనపై దాడిచేసాడని, ముఖ్యమంత్రి అదికారిక నివాసంలోనే ఇలా జరిగిందని ఫిర్యాదుచేసారని పోలీస్ అధికారులు తెలిపారు. అయితే ముందస్తుగా ఎలాంటి లిఖిత పూర్వక ఫిర్యాదు ఇవ్వలేదని స్పష్టంచేసారు. జాతీయ మహిళా హక్కుల కమిషన్ కేజ్రీవాల్ సిబ్బంది భిభవ్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. స్వాతిమలివాల్ ఆరోపణల దృష్ట్యా బిభవ్‌కుమార్‌కు సమన్లు జారీచేసి శుక్రవారం ఉదయం 11 గంటలకల్లా హాజరు కావాలని ఆదేశించింది. స్వాతి మలివాల్‌పై దాడిచేసిన మాట వాస్తవమేనని ఆప్‌నాయకుడు సంజయ్ సింగ్‌కూడా మలివాల్‌కు మద్దతుగా నిలిచారు. ఆమెపై దాడినిఆయన తీవ్రంగా ఖండించారు.

# 27 ఎన్‌కౌంటర్లలో 40 మంది అమాయక గిరిజనులు బలి

## ఇప్పటివరకు 18 నకిలీ ఎన్‌కౌంటర్లు

## మా డిమాండ్లకు ప్రభుత్వం నుంచి స్పందన కరవు

### దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ పేరుతో లేఖ

**చర్ల, ప్రభాతవార్త :** ఆదివాసీలను కుల నిర్మూలన చేయడమే బీజేపీ ప్రభుత్వ విధానమని నరేంద్రమోడీ సమీక్ష ఛత్తీస్‌గఢ్ ఉపముఖ్యమంత్రి విజయశర్మ, ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి సారథ్యంలో కగార్ అనే భయంకరమైన అణచివేత ప్రచారంతో జరుగుతున్న ద్రోహపూరిత దాడులను ధైర్యంగా ఎదుర్కొని తమ ప్రాణాలను అర్పించారని దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ మావోయిస్టు పార్టీ పేరుతో విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. అదేవిధంగా ఆ లేఖలో ఈ విధంగా పేర్కొని ఉంది ... దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ వీడదీసిన పార్టీ పీఎల్‌జీఏ కామ్రేడ్‌లు పోలీసు గుండాలచే హత్య చేయబడిన గ్రామస్తులకు వినయపూర్వకమైన నివాళులు అర్పిస్తున్నాం. వారి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం. జనవరి నుంచి ఇప్పటి వరకు దండకారణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్, క్రాస్‌ఫైర్‌లో 107 మంది చనిపోయారని ఒడిస్సా ఎంఎంసీ కమిటీ పరిధిలో 9 మంది అమరులయ్యారు. ఇప్పటి వరకు 27 సంఘటనలు జరగగా అందులో తప్పుడు ఎన్‌కౌంటర్‌లు 18 జరిగాయని అన్నారు. ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌లలో 40 మంది వరకు ఆదివాసీలు చంపబడ్డారని తెలిపారు. కొచ్చోలి, చీపురుబట్టి, కాకూర్, తాకమెట్ట, పిడియా ఘటనల్లో మృతదేహాల సంఖ్య పెంచి పోలీసులు పెద్ద సక్సెస్‌గా చూపించేందుకు అమాయక ఆదివాసీలను పట్టుకుని చంపారని ఆరోపించారు. కొచ్చోలిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 13 మంది అమరులవ్వగా ... అందులో నలుగురు మాత్రమే పీఎల్‌జీఏ సభ్యులని, మిగిలిన 9 మంది గ్రామస్తులుగా తెలిపారు. కాకూర్‌లో విచక్షణా రహితంగా కాల్పులు జరిపి నిరాయుధుడిగా ఉన్న సీనియర్ కామ్రేడ్ జోగన్నను పట్టుకుని హత్య చేశారని అన్నారు. గంగలూరు పోలీసు స్టేషన్ పరిధిలోని పిడియా సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మొదట ఆరు మృతదేహాలు లభ్యమైనట్లు చెప్పగా ఆ తరువాత సంఖ్యను 12కు పెంచారని గ్రామస్తులు ఆరుగురు వరకు ఉండి ఉంటారని అన్నారు. చపటోలా ఎన్‌కౌంటర్‌లో 29 మంది సహచరుల్లో 11 మంది నిరాయుధులు కొత్త కామ్రేడ్‌లను పట్టుకుని రెండు కిలోమీటర్ల మేర తీసుకుని వెళ్లి అక్కడ ఉన్న స్మారక చిహ్నం వద్ద కర్రలతో కొట్టి చంపారని ఆరోపించారు. తప్పుడు ఎన్‌కౌంటర్‌లో అమరులైన వ్యక్తుల మృతదేహాలను అవమాన కరంగా అమానవీయంగా, మరీ క్రూరమైన రీతిలో చూపించడం ఖండించదగ్గ విషయమన్నారు. చర్చలకు సంబంధించి ప్రభుత్వం ముందు ఉంచిన మా డిమాండ్‌లపై నేటికి సమాధానం లేదన్నారు. కానీ గిరిజనుల మారణహోమం వేగవంతం అయింది. పోలీసు ఇన్‌ఫార్మర్‌లు తమ పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వంతో చర్చలకు మానవహక్కుల సంఘం, జర్నలిస్టులు చొరవ చూపాలని అన్నారు.

# భూతగదాలతో అన్నపై తమ్ముడి దాడి

**కోట్‌పల్లి, మే 16, ప్రభాతవార్త:** భూతగదాలతో అన్నపై తమ్ముడు దాడి చేసిన సంఘటన కోట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గురువారం నాడు చోటు చేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ గ్రామానికి చెందిన ఈడ్గి ప్రభాకర్‌గౌడ్, రవిగౌడ్‌లు ఇద్దరు అన్నదమ్ముడులు విరికి ఇద్దరు మధ్యన మూడు ఎకరాల పోలం ఉంది రవిగౌడ్‌కు తెలువ కుండా తల్లి చెన్నమ్మ ప్రభాకర్‌గౌడ్‌కు మూడు ఎకరాల పట్టా చేయడంతో తరచూ ఇద్దరు మధ్య అన్న తమ్ముడులకు గోడవ సూమారు మూడు సంవత్సరాల నుంచి జరుగుతుంది. నాకు పట్టా ఎందుకు చేయవు అంటూ తమ్ముడు రవిగౌడ్ గురువారం నాడు గ్రామంలో ఇంటి వద్ద ఉన్న అన్నపై కట్టెలతో కొట్టాడు దింతో ప్రభాకర్‌గౌడ్‌కు తీవ్ర గాయాలు రక్తంస్రావం అయింది. దింతో చుట్టు పక్కల వారు వెంటనే 108లో ప్రభాకర్‌గౌడ్‌ను తాండూర్ ప్రభుత్వ ఆసుప్రతికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మేరగైన వైద్యా నిమిత్తం అతని హైదరాబాద్‌కు తరలించడం జరిగిందని తల్లి చెన్నమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై స్రవంతి పేర్కొన్నారు,




గాయపడిన ప్రభాకర్‌గౌడ్‌ను 108 వాహనంలో తలిస్తున్న దృశ్యం

# తిరుపతి అలిపిరిలో మంటల్లో కారు దగ్ధం

## తృటిలో తప్పిన ఘోర ప్రమాదం

**తిరుమల, మే 16ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు, చల్లనిచూపు ఉంటే ఎంతటి కష్టాలైనా, ప్రమా దాలైనా కోట్టుకుపోతాయనడానికి ఈ సంఘ టన నిదర్శనం. నంద్యాల జిల్లాకు చెందిన ఓ కుటుంబం కులదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చారు. గురువారం ఉదయం స్వామివారిని దర్శించుకుని ఐదు మంది కుటుంబసభ్యులు తిరుగు ప్రయాణమయ్యారు. కారు తిరుమల ఘాట్ దిగి అలిపిరి వద్దకు చేరింది. టోల్‌గేట్ దాటుకున్న తరువాత తిరుపతికి వస్తుండగా గరుడ విగ్ర హం కూడలి వద్ద ఒక్కసారిగా కారు లో మంటలు లేచాయి. దీంతో కారు నడుపుతున్న డ్రైవర్ వెంటనే పక్కకు నిలిపివేశారు. లోపల ఉన్నవారిని దించేశాడు. అక్కడ నుండి పరు గులు తీశారు. పెద్ద ఎత్తున మంటలు లేవ డంతో కారు పూర్తిగా దగ్ధమైంది.



కారు లోపల షార్టు సర్క్యూట్ కారణంగానే ఈ మంటలు వ్యాప్తి చెందినట్లు తిరుపతి అగ్నిమాపకశాఖ అధికారి తెలిపారు. మంటలు అదుపులోకి తీసుకు రాగ లిగినా కారు దగ్గమైంది. ప్రాణనష్టం లేక పోవ డంతో ఆ స్వామివారి దయగానే పేర్కొన్నారు.


వార్త

ఈ ప్రపంచంలో మిమ్మల్ని మీరు సరిదిద్దుకోవడానికి ఒకే ఒక మార్గం ఉంది. అదే అంతరాత్మ.

-అల్డస్ హక్స్‌లీ

# పతనం అంచున ప్రజారోగ్యం!

జనారోగ్యమే జాతి మహాభాగ్యం అనే లక్ష్యంతో దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులు చేసేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గురించి రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరిచారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా అందరికి కనీస ఆరోగ్యవసతులు కల్పించడంలో కూడా పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. మొన్న కరోనా రక్కసి విజృంభణ సమయంలో మన వైద్యఆరోగ్య రంగ డొల్లతనం బయటపడింది. ప్రాణవాయువు అందక ఎందరి అసువులు గాలిలో కలిసిపోయాయో తెలియంది కాదు. కనీస మౌలిక వసతులు లేక ఎందరు విలవిలలాడారో పాలకులకు కూడా తెలుసు. అయినా ఆ కోణంలో అడుగులు పడడం లేదనే చెప్పొచ్చు. ఇక వ్యాధుల పరంపరను నిలువ రించలేకపోతున్నారు. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తు లు తమకు తాము తెచ్చుకొని సమాజంపై వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నట్లుగా చెప్పొచ్చు. ఇవన్నీ కలిసి ప్రజారోగ్యంపై దాడులు కొనసాగిస్తున్నాయి. ఇందు లో కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సము పార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూ వీరు అని తేడా లేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తి ముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. కొత్త కొత్త మందులు చికిత్సలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వైద్యం అంది స్తున్నా అంతకు రెట్టింపుస్థాయిలో కొత్త కొత్త వ్యాధులు వస్తున్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. ఇటీవల కాలంలో గుండె జబ్బులు పెరిగిపోయాయి. వయసుతో సంబంధం లేకుండా ఇరవై, ముప్పైయేళ్ల యువకులు కూడా గుండె వ్యాధులతో ఆకస్మికంగా కన్నుమూస్తున్నా రు. ఇక కేన్సర్ గురించి చెప్పక్కర్లేదు. రకరకాల కేన్సర్లు ప్రజారోగ్యంపై దాడి చేస్తూ లక్షల సంఖ్యలో బలి తీసుకుంటున్నాయి. మరొకపక్క దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీఇన్నీ కావు. గతంలో వచ్చిన స్వైన్‌ఫ్లూ, ఎబోలా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఒకటేమిటి రకరకాల విషజ్వరాలు విస్తరిస్తూనే ఉన్నాయి. అయితే ఈ వ్యాధుల నుండి రోగనిరోధక శక్తి ఉన్నవారు బయటపడే అవకాశం ఉన్నట్లు డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు ఈ విషయం కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెబుతున్నారు. అయితే ప్రజలకు ఈ వాస్తవాలు తెలిసి కూడా రోగనిరోధక శక్తిని పెంచుకోలేకపోతున్నారు. ఈ రోగాలకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? తదితర అంశాలు పరిశీలించాల్సిన తరుణమిది. రోగనిరోధక శక్తి ఒక్కరోజులోనో, వారం రోజుల్లోనో, నెల రోజుల్లోనో పెరిగేదికాదు. బాల్యం నుంచి సమతుల్యమైన మంచి పోషక విలువలు కలిగిన పౌష్టికాహారం అందించగలగాలి. ఏ మేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దేశంలో పౌష్టికాహార లోపంతో ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్థాకలితో అలమటిస్తున్నవారు భారత్‌లో కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది?ఎక్కడి నుంచి వస్తుంది? మరొకపక్క కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది. కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వాయు, నీటి కాలుష్యం ద్వారా రకరకాల వ్యాధులు విస్తరిస్తున్నాయి. ఎందరో అనారోగ్యానికి గురై బలైపోతున్నారు. వాహనాలు వదులుతున్న పొగ దీనికి తోడవుతున్నది. కాలుష్యం తగ్గించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. ఇంకొకపక్క ధూమపానం ప్రజారోగ్యానికి తీవ్ర హాని కలిగిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా 130 కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతుంటే భారత్‌లో ఇరవై కోట్ల మందికిపైగా పొగాకు ఉత్పత్తులకు అలవాటుపడుతున్నారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువ ఉన్నారు. బీడీలు, సిగరెట్‌లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల మైనర్లు కూడా బీడీలకు అలవాటు పడడం ఆందోళన కలిగించే అంశం. భారత్‌లో రోజూ కొత్తగా దాదాపు నాలుగైదు వేలమంది ధూమపానానికి అలవాటు పడుతున్నారని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. బీడీ, చుట్టా, సిగరెట్, హుక్కా రూపురేఖలు, విలాసాల్లో తేడాలే కానీ వాటన్నింటికి మూలం పొగాకే. ప్రపంచ వ్యాప్తంగా అనారోగ్య కారణాల్లో ధూమపానం ఇప్పుడు రెండోస్థానానికి చేరుకున్నది. మద్యపానం కూడా ఇంకొక పక్క ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్న విషయం తెలియంది కాదు. ప్రజాసంక్షేమమే తమ ధ్యేయమని పదేపదే చెప్పుకునే పాలక పెద్దలు ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టి మద్యపానాన్ని ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. ఇవేకాదు కల్తీ కూడా ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఇలాంటివి ఎన్నో అనారోగ్యానికి కారణమవుతున్నాయి. వీటిని నియంత్రించే విషయంలో పాలకులు మీనమేషాలు లెక్కపెట్టే కొద్దీ ప్రజారోగ్యం పతనం అంచునకు చేరుకుంటున్నది.



ఇద్దరి మధ్య వైరం సంభవించిందంటే అందుకు వారిలో ఒక్కటే కారణం కావచ్చు. కాని అది దీర్ఘకాలం సాగిందంటే ఇద్దరూ బాధ్యులే.

థామస్ ఫుల్లర్



ఉద్వేగం, ఆవేశం ప్రబలమైనప్పుడు వివేకం, విజ్ఞత మరుగునపడతాయి.

జార్జ్ వాషింగ్టన్

## ప్రజావాక్కు



### ప్రజలపై పన్నుల భారం

రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో ఎన్నికల్లో గెలుస్తామన్న భ్రమతో రాజకీయపార్టీలు పోటాపోటీగా జనాకర్షక పథకాలను ప్రకటిస్తున్నాయి. ఏ ప్రభుత్వ రాయితీలైనా ఆసరా లేని నిరుపేదలకే దక్కాలి అన్నది నీతి ఆయోగ్ మూల సిద్ధాంతం. అయితే ఈజనాకర్షక పథకాల భారం పన్నుల రూపంలో మధ్యతరగతి ప్రజానీకంపై భారం పెరుగుతూ పోతోంది. అంతేకాక ఈ బడ్జెట్‌లోటును పూడ్చేందుకు విద్యుత్ ఇంధన ధరలు, ఇంటి పన్నులు, బస్సు చార్జీల వంటివి భారీగా పెంచుతూపోతున్నాయి. ఈ జనాకర్షక పథకాలను పొందని,ఆశించని సామాన్యులు ఈ అదనపు భారాలు మోయలేకపోతున్నారు. పిల్లల చదువుల కోసం పెట్టే ఖర్చు గతంతో పోలిస్తే చాలా వరకు పెరిగిందని సామాన్యులు ఆవేదన చెందుతున్నారు. యూజర్ ఛార్జీల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వివిధ నగర పాలక సంస్థలకు పూర్తి స్వేచ్ఛనివ్వగా గత రెండేళ్లుగా నగర పాలక, మున్సిపాలిటీల పరిధిలో నివాసం ఉంటున్న ప్రజల నుంచి యూజర్ ఛార్జీల పేరుతో చెత్తపన్ను, ఇతర పన్నులు వసూలు చేస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### రాజకీయం తీరు మారాలి

నేటి రాజకీయాలలో ఆశయాలు కాస్త ఆవిరైపోతున్నాయి. సిద్ధాంతాలనుపరిశీలిస్తే అడుగంటిపోతున్నాయి. పార్టీ మారైనా సరే ఏదో ఒక ఎన్నికల్లో పోటీ చేసి సీటు సాధించాలి. ఇకపోటీకి పార్టీ ఏదైతేనేమి పదవి రాబట్టుకోవాల్సిన తీరు, మారిన రాజకీయాలు ప్రజలలో విరక్తిని కలిగిస్తున్నాయి. ఈ పరిస్థితికి ఎవరినీ నిందించి ప్రయోజనం లేదు. ప్రజలే రాజకీయ చైతన్యంతో వ్యవహరించాలి. మళ్లీ రాజకీయాల్లో పూర్వపు నైతిక విలువలకు కొత్త పునాది ఏర్పడుతుంది.

-టి. మోహన్, గుంటూరుజిల్లా

### సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగం ఎక్కువైంది. వాటి ధరలురెక్కలు తొడిగి పెట్టుబడి అవుతోంది. భూమి నిస్సారం అవుతోంది. యేటేటా దిగుబడులు కూడా తగ్గిపోతున్నాయి. అంతేకాదు పంట ఉత్పత్తుల్లో క్రిమినాశిని అవశేషాలు వెలుగు చూస్తున్నాయి. ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

–గొనప అప్పన్న, విశాఖపట్నం

### థియేటర్ల బంద్ బాధాకరం

సినిమాలు చూసేందుకు ప్రేక్షకులు రాక థియేటర్లు మూతపడడం బాధాకరం. భారత చలనచిత్ర రంగంలోనే టాలీవుడ్ చిత్ర పరిశ్రమకు గొప్పపేరుంది. ఇటీవలకాలంలో తెలుగు సినీ హీరోలు పాన్ ఇండియా చిత్రాలు నిర్మించి తెలుగు చిత్ర పరిశ్రమకు మంచి గుర్తింపు తీసుకువచ్చారు. వేసవి సెలవుల్లో పెద్దహీరోల చిత్రాలు రిలీజ్ కాకపోవడం, చిన్న చిత్రాలకు ఆదరణ లేకపోవడం, ఓటిటి, ఐపిఎల్ క్రికెట్ పోటీలు, సార్వత్రిక ఎన్నికలతో ప్రేక్షకులు థియేటర్లకు రావడం మానేశారు. దీంతో పది రోజుల పాటు సింగిల్ స్క్రీన్ థియేటర్లు మూసివేయాలని తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. సినీ తారలు కూడా తమ అభిమాన జట్లను ప్రోత్సహించేందుకు ఐపిఎల్ పోటీలను ప్రత్యక్షంగా వీక్షించి వినోదం పంచుతున్నారు. జూన్‌లో ప్రారంభం కానున్న టి20 క్రికెట్ వరల్డ్ కప్ పోటీల ప్రభావం కూడా సినిమాల రిలీజ్‌పై పడనుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విద్యార్థులకు సహకరించాలి

రెండు రాష్ట్రాలకు చెందిన వివిధ ప్రాంతాల విద్యార్థులు తమ వార్షిక పది, 12వ తరగతి ఫలితాలలో అద్భుతమైన ఫలితాలు సాధించారని సదరు ఆయా కార్పొరేట్ కళాశాలలు వారి ప్రత్యేక కృషియే కారణమని ప్రకటించడం సహజమే. అటువంటి సంస్థలలోనే అది సాధ్యం అని పూర్తిగా సూత్రీకరించడం సరికాదు. వారు పాత తరగతులలో, వారి పునాది కృషి, ఆర్థిక వెసులుబాటు దానిలో ముఖ్యభాగం. అదే పరిస్థితి సాధారణ బడిలోనూ సాధ్యమే. ఉపాధ్యాయులు పట్టుపట్టి అటువంటి విద్యాకుసుమాలను కూడా తగిన అనుకూలత కలిగిస్తే, తల్లిదండ్రులుప్రోత్సహిస్తే కచ్చితంగాసాధ్యమే. ప్రభుత్వం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరిస్తే విద్యాగంధం వికసిస్తుంది.

-బొల్లోజు మేఘనథామ్, విశాఖపట్నం

### గల్ఫ్ దేశాలతో ఒప్పందాలు

భారత్ మరో చారిత్రక ఒప్పందం కుదుర్చుకుంది. ఇరాన్‌లోని చబహర్‌పోర్టులో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధిని భారత్ చేపడుతోంది. ఇది కుదుర్చుకోవడానికి ముఖ్య కారణం అఫ్ఘనిస్థాన్. భారత్ ఏదైనా పంపాలి అంటే పాకిస్థాన్ గుండా పంపవలసి వచ్చేది. దీంతో సరుకు రవాణా చేయ డానికి వీలు అవుతుంది. ఇవన్నీ దాటుకునిఈడీల్ చేసుకోవడం వల్ల రష్యా, ఇరాన్ ఇండియా మధ్య సంబంధం బలోపేతం అవుతుంది.

-భారత అవినాష్, జనగామ

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com


# ఆటుపోట్లు ప్రజాస్వామ్యంలో సహజమే!

**మాటల్లో, చేతల్లో తెలివిని ప్రదర్శించటమే లక్ష్యంగా పెట్టుకున్న పాలకులూ, నాయకులే మనను పాలిస్తున్నారు, శాసిస్తున్నారు. చట్టసభలు పేరుకు మాత్రమే. చట్టాలు ఉల్లంఘించటానికే. పోలీసుల విధి నిర్వహణ నామమాత్రమే. అధికారులు పాలకుల అడుగుజాడల్లో విచక్షణారహితంగా నడవడానికే! న్యాయవ్యవస్థ ఎప్పుడో జరిగిన తప్పును కాలం తీరిన తర్వాత ఎత్తిచూపటానికే అన్నట్లుగా ఉన్నా ఈ పరిస్థితులలో ప్రజలే తమను తాము సరిదిద్దుకొని సక్రమంగా నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినా సరే అమృతం కోసం హాలాహలం చిలకక తప్పదు. ఆ పనిలో మనదేశం, ప్రజలు ఉన్నారనుకున్నప్పుడే కొంత సాంత్వన లభిస్తుంది. భవిష్యత్తు ఆశాజనకంగా కనపడుతుంది. పటిష్టమైన ప్రజాస్వామ్యానికి అది మొదటి మెట్టు! ఆటుపోట్లు సహజం అని అనుకోకతప్పదు.**



రావులపాటి సీతారాంరావు

ఎన్నికలైపోయాయి. తెలంగాణలో గొడవలు లేవు కానీ ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు జరుగుతున్నాయి? తీవ్రంగా ఆలోచించాల్సిన విషయం. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత గూడా యంత్రాంగం పటిష్టంగా ఉండకపోవడం మన పాలకుల అసమర్థతను తెలియచేస్తుంది. శాంతిభద్రతలు వుంటేనే సమాజం అభివృద్ధి సాధిస్తుందన్న చిన్నపాటి ఎరుకను నాయకులు ఎందుకు విస్మరిస్తున్నారు? ప్రపంచ పటంలో మనం ఇన్నో స్థానంలో ఉన్నాం, ఇంత ప్రగతిని సాధించాం అని గొప్పలు చెప్పుకొనే అలవాటును మానేసి మౌలికమైన పద్ధతులను పాలనాపరంగా పునరుద్ధరించుకోవాల్సిన అగత్యం మీదశ్రద్ధ పెట్టే మంచిది. సంఘటనలు ఏ పార్టీ చేసినా, సమాజమే భరించాలి కదా? ఈ రాజకీయ పార్టీలకూ, నాయకులకూ ఎవరిమీద కక్ష? ఎవరి మీద కసి? ఆ కసిని ప్రజల మీద చూపిస్తే వారు ఎవరికి చెప్పుకోవాలి? నిన్నటి దాకా పాలన సాగించినవారికి ఈరోజు అన్నీ తప్పులకుప్పలాగానే కనిపిస్తున్నాయి. ఇ.సి, పోలీసులు పాలనా యంత్రాంగం ఒక టేమిటీ అన్నీ అరాచకాలకు కారణం అని ఆడిపోసుకోవడం ఎంత వరకు సమంజసం? ఇ.సి, పోలీసులు రాజ్యాంగ పరంగా చేయాల్సిన విధులను పాలకులే కదా బలవంతంగా తప్పుదోవ పట్టేట్లు చేసింది. అసలు రాజ్యాంగం ఆల్ ఇండియా సర్వీసులకు భద్రత కల్పించటం ప్రస్తుత పరిస్థితులలో అనవసరమేమో అని అనిపిస్తున్నది. ఇష్టారాజ్యంగా పాలకులు ప్రవర్తిస్తున్నప్పుడు 'జీ హుకుం' అన్న ధోరణిలో అధికారులు ప్రజలకు కాకుండా, పాలకులకే విధేయులై, విధులు నిర్వర్తిస్తున్నప్పుడు రాజ్యాంగంలో పొందుపర్చిన 'సెక్యూరిటీ' వారికి అవసరమా? సమాజం నెత్తిమీద పెట్టుకొని, చట్టసభల ప్రతినిధులు, జ్యుడిషియరీ, మీడియాలలో సమానంగా వారిని ప్రత్యేకంగా చూడటం ఎంతవరకు సమంజసం? ఒక వి.ఆర్.ఓ, ఒక పోలీసు కానిస్టేబుల్, కలెక్టర్,యస్‌ఐల కంటే కొన్ని సంఘటనలలో క్షేత్రస్థాయిలో ఎక్కువ బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తున్న మాటను మర్చిపోలేం! మీడియాను ప్రజాస్వామ్య పాలనలో ముఖ్యంగా గౌరవిస్తున్న సమాజానికి వారిలోని కొందరు ప్రస్తుత పరిస్థితులలో ఏ సంకేతాన్ని ఇస్తున్నారు? అది సమాజ శ్రేయస్సును ప్రతిబింబించేదేమో? ఆలోచించాల్సింది మీడియాలోని పెద్దలు మాత్రమే! ఇ.సి (ఎలక్షన్ కమిషన్) బాధ్యతలు ఎన్నికల ముందు, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకే! కానీ వారి బాధ్యతలను, విధులను అన్ని పార్టీలూ, రాజకీయ నాయకులు, పాలకులూ ఇంతకు మునుపు గౌరవించటమేకాకుండా వారు గీసిన గీతను దాటకపోయేవారు. వారికి ప్రత్యేకంగా అధికార యంత్రాంగం లేకపోయినా, రాష్ట్రాలలోని కేంద్రంలోని యంత్రాంగాలే వారి కనుసన్నలలో మెలిగే విధంగా రాజ్యాంగంలో నిర్వచించింది. కాబట్టి తు.చ తప్పకుండా 'మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్'ను పాటించటమే కాకుండా ఎలక్షన్ల నిర్వహణలో అందరూ చేదోడువాదోడుగా ఉండేవారు. అందుకనే భారతదేశం ప్రజాస్వామ్య పాలనకు నిర్వచనగా ప్రపంచంలో నిన్నటి వరకూ గౌరవించబడింది.



అలాంటి అత్యున్నత స్థానంలో ఉన్న మనం, మన వ్యవస్థలను ఎందుకు కించపరుస్తున్నాం? ఇదివరకటి కాలంలో మార్గదర్శకులుగా మొదట్లో గాంధీజీ తర్వాత నెహ్రూ, పటేల్, రాజాజీ, పట్టాభి లాంటి గొప్ప నాయకులు ఉండటం చేత వ్యవస్థల్లో తప్పులు దొర్లని పాలన, సమాజ హితవు కోసం సాగేది! ఆ నాయకత్వం ఇప్పుడు కరవైందని చెబితే ఈనాటి నాయకులు ఎద్దేవా చేస్తారు. ఇంకా పాత పద్ధతులతోనే పాలన సాగించాలంటే ఎలా? అని ఎదురు ప్రశ్న వేస్తారు! చాలా మంది నాయకులు ప్రస్తుతం వారి నాయకత్వాన్ని కాపాడుకొనే ప్రక్రియలో ప్రజలను జొజ్జర గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఏది మంచి ఏది చెడు అన్నది ఆలోచించనీయకుండా సంక్షేమం అని అభివృద్ధి అని సమాజంలో నుంచి వ్యక్తులను వేరు చేసి స్వలాభపరులుగా మార్చి, పబ్బం గడుపుకుంటున్నారు. అధికారాపేక్షతో విచక్షణను ప్రదర్శించకుండా తాయిలాలు ప్రదర్శిస్తున్నారు. ఈ విపత్కర పరిస్థితులలో ప్రజలు స్వలాభాన్ని కొంత మానుకొని, సంఘటితంగా అలాంటి నాయకుల కపటత్వాన్ని నెట్టేసినప్పుడే మళ్లీ మనం కలలుగన్న సంక్షేమ రాజ్యం కానీ అభివృద్ధి సాధించిన దేశం, రాష్ట్రం మనకు దక్కుతాయి. స్వలాభం కాదు కావల్సింది సమాజ లాభం అన్న ఎరుకతో సంఘటితంగా ఆలోచించినప్పుడే ప్రజాస్వామ్య పరిధిలో మన లక్ష్యసాధన జరుగుతుంది. అధికార యంత్రాంగం గాడి తప్పుతున్నది. మళ్లీ గాడిలో పెట్టాల్సిన బాధ్యత, నిర్దిష్టంగా ఆలోచించే నాయకులు ఏ పార్టీ వారైనా ఏ కులంవారైనా ఏమతం వారైనా, వారిదే అని చెప్పకతప్పదు. కొందరు స్వలాభాపేక్ష పరమావధిగా పెట్టుకున్న వారు రాజకీయాల్లో చేరి ప్రముఖ స్థానాల్లో స్థానం సంపాదించుకొని నాయకత్వాన్ని హస్తగతం చేసుకొని, అధికార పీఠం దక్కించుకొని విచక్షణారహితంగా సమాజాన్ని శాసిస్తున్నారు. కొందరు మేధావులు, వారితో చేరి ప్రజలను ముఖ్యంగా ఎన్నికల సమయంలో తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ గాడిలోనే కులాలు, మతాలు, వర్గాలుగా ఏర్పడి వారికి ఏది లాభదాయంగా ఉంటుందో, అది అనుసరిస్తున్నారు. సమాజంలోని అన్ని వర్గాలకూ అన్ని ఫలాలు, విచక్షణ లేకుండా దక్కటమే ప్రజాస్వామ్య ముఖ్యోద్దేశ్యం అన్నప్రాథమిక సూత్రం క్రమేపీ కనుమరగవుతున్నది. ఇదివరకు కొందరు అనుభవజ్ఞులు, మాట వరుసకు ఎమర్జెన్సీ సరియైనది కాదని చెప్పిన జయప్రకాశ్ నారాయణ్ లాంటి వారు దారి తప్పిన పార్టీలకూ, ప్రజలకూ దారిచూపేవారు. వారు అధికారాన్ని కోరుకోకపోవటం వల్ల వారికి ఆ గౌరవం ఇచ్చి ప్రజలూ, నాయకులూ, వారి మాట విన్నారు. ఇప్పుడు కనుచూపు మేరలో దేశంలో అలాంటి వారు కనపడని దయనీయ పరిస్థితి. ఎక్కడనో మతకల్లోలాలు జరుగుతే ఎవరు చెప్పినా వినకుండా అక్కడకు వెళ్లి ప్రాణాన్ని, తృణప్రాయంగా భావించిన జాతిపితలు మనకు కరవయ్యారు. మాటల్లో, చేతల్లో తెలివిని ప్రదర్శించటమే లక్ష్యంగా పెట్టుకున్న పాలకులూ, నాయకులే మనను పాలిస్తున్నారు, శాసిస్తున్నారు. చట్టసభలు పేరుకు మాత్రమే. చట్టాలు ఉల్లంఘించటానికే. పోలీసుల విధి నిర్వహణ నామమాత్రమే. అధికారులు పాలకుల అడుగుజాడల్లో విచక్షణారహితంగా నడవడానికే! న్యాయవ్యవస్థ ఎప్పుడో జరిగిన తప్పును కాలం తీరిన తర్వాత ఎత్తిచూపటానికే అన్నట్లుగా ఉన్నా ఈ పరిస్థితులలో ప్రజలే తమను తాము సరిదిద్దుకొని సక్రమంగా నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినా సరే అమృతం కోసం హాలాహలం చిలకకతప్పదు. ఆ పనిలో మనదేశం, ప్రజలు ఉన్నారనుకున్నప్పుడే కొంత సాంత్వన లభిస్తుంది. భవిష్యత్తు ఆశాజనకంగా కనపడుతుంది. పటిష్టమైన ప్రజాస్వామ్యానికి అది మొదటి మెట్టు! ఆటుపోట్లు సహజం అని అనుకోకతప్పదు. ●

# పోషకాహార లోపం వ్యాధులకు మూలం

రామ కిష్టయ్య సంగన భట్ల

ఈ రోజుల్లో అన్నం విలువ కొంత మందికే తెలుస్తుంది. ఎందుకంటే అన్నం తినేవాడి కన్నా దానిని పండించే వారికే దాని విలువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక నిమిషం చాలు. కాని ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఆ విషయం తెలియక చాలా మంది దానిని వృథా చేస్తారు. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బు సంపాదిస్తారు. ఇంకొకరు రోజంతా ఎసి గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీ పడతారు. ఎవరు ఎలా కష్టపడినా కడుపు నింపుకోవడానికే. కోటి విద్యలు కూటి కొరకే అని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. ముందు కడుపు నిండాకే మనిషి మరో దానిగురించి ఆలోచిస్తున్నాడు. ప్రస్తుతం కనీస అవసరాల కిందకి చాలా వచ్చాయి. ఎన్ని ఆ జాబితాలో చేరినా మొదటి స్థానంలో ఆహారమే ఉంటుంది. ఎందుకంటే ఆహారం లేకుండా సృష్టిలో ఏ ప్రాణి జీవించలేదు. కానీ ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువు పెరుగుతామనో, లావు అయి పోతామనో ఇలా కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండి లేక అవస్థలు పడుతున్నారు. ఈ రెండు కారణాల వల్ల పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్న వారు చాలా మంది ఉన్నారు. ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన అవసరం. ప్రతి ఒక్కరికీ ఎలాంటి జబ్బుల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలతోపాటు గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బొబ్బర్లు, జీడిపప్పు, బాదంపప్పు, వాల్‌నట్స్ వంటివి ప్రతి రోజూ తీసుకోవాలి. భారతీయులు రోజూ కనీసం 400 గ్రాములు కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది. రాగులు, జొన్నలు, వరి, గోధుమ వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు, చెక్కర, ఉప్పు వాడకాన్ని చాలా తక్కువగా వాడటం ఉత్తమం. 50శాతం కేలరీలు అందిస్తున్న 8 రకాలు ఉన్నాయి. బార్లీ, బీన్స్, వేరుశెనగ, మొక్కజొన్న, వరి, జొన్న, గోధుమలు వీలైనంత ఎక్కువగా ఆహారంలో భాగం చేసుకోవాలి. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్‌ఫుడ్ అసలు తినకపోవడం చాలా మంచిది. చిన్నారులకు కనీసం 9నెలలవరకు తల్లిపాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బా పాలను అలవాటు చేస్తే అప్పటి నుంచే వారిలో పోషకాహారలోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతోపాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినగలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణం ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గుచూపడం. ఇలా ఎన్నో కారణాలు. వీటి పర్యవసానంగా ఆహారధాన్యాల ధరలు అందుబాటులోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాల్లో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70శాతంకంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాల వల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్నిదేశాలలో కరవు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60శాతం జనాభా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం75 దాటింది. దాదాపు 22 దేశాలలో పోషకాహార లోపం 35 శాతం దాటిందని తేలింది. భారతావనిలో విస్తారమైన కోట్లాది ఎకరాల భూములుండి, లక్షలాది ఎకరాల పంట భూములలో పప్పుధాన్యాలు, తదితర ఆహార ధాన్యాలతో విలసిల్లింది. ప్రపంచ వేదికల్లో గొప్పలకుపోయే మన పాలకులు ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి, మాటల్లో కాకుండా ఆచరణతో కూడిన ఆహార భద్రత పరిష్కారానికి పూనుకోవాలి. ●

# దేశ సమస్యలపై చర్చ అవసరమంటున్న మేధావులు!



డాక్టర్ తిరునహరి శేషు

లోక్‌సభ లాంటి అత్యున్నత చట్ట సభలకు జరిగే ఎన్నికలలో దేశంలోని ప్రధాన సమస్యలు, అంశాలు చర్చకి వచ్చినప్పుడే ఆ సమస్యలపట్ల పార్టీల వైఖరి వెల్లడవుతుంది. దాని ఆధారంగానే ప్రజలు ఓట్లువేస్తే అధికారంలోకి వచ్చిన పార్టీలు ఆసమస్యలకి పరిష్కారం చూపెట్టడానికి ప్రయత్నం చేస్తాయి. కానీ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశంలో 18వ లోక్‌సభకు ఎన్నికలు జరుగుతున్నా నాలుగవ దశ పోలింగ్ ముగిసినా ఎన్నికల ప్రచారంలో దేశంలో మెజార్టీ ప్రజలు ముఖ్యంగా కింది వర్గాల ప్రజలు, రైతులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలు చర్చకు రాకపోవడంతో హిందూ దినపత్రిక మాజీ చీఫ్ ఎడిటర్ ఎన్ రామ్, జస్టిస్ మదన్ బి.లోకూర్, మాజీ ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్ అజిత్ పి.షాలు భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి కాంగ్రెస్ యువత నేత మాజీ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి ఒక సూచన చేస్తూ దేశంలోని ప్రధాన అంశాలపైన ఇద్దరి మధ్య వాణిజ్య ప్రయోజనాలకి అతీతంగా పక్షపాతరహిత చర్చ జరిగినప్పుడే ఆరోగ్యకరమైన శక్తివంతమైన ప్రజాస్వామ్య వాస్తవిక చరిత్ర ఆవిష్కృతం అవుతుంది. కాబట్టి దేశంలోని ప్రధాన అంశాలపై ఇద్దరి మధ్య చర్చ జరగాలనే ప్రతిపాదన తీసుకొచ్చారు. ఒకవేళ ఇద్దరి మధ్య చర్చకి అవకాశం లేనప్పుడు వారు పంపే ప్రతినిధుల మధ్య అయినా చర్చలు జరగాలి. అప్పుడే దేశంలోని ప్రధాన అంశాలపైన ఒక అవగాహనకి రాగలుగుతాం. అలాగే దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకి పరిష్కారం దొరికే అవకాశం ఉంటుందనేది వారి ఆలోచనగా కనిపిస్తుంది. మోడీ రాహుల్ మధ్యనే ఎందుకు చర్చ జరగాలని మేధావులు భావిస్తున్నారంటే ఒకరేమో ఒక దశాబ్దకాలంగా ఏక చక్రాధిపత్యంగా దేశాన్ని పాలిస్తున్న నేత, మరొకరేమో జాతీయ కాంగ్రెస్‌కి మాజీ అధ్యక్షులు. ముగ్గురు ప్రధానులను దేశానికి అందించిన కుటుంబం నుండి వచ్చిన నాయకుడు మూడుసార్లు లోక్‌సభకు ఎన్నికైన నేత అన్నింటికీ మించి దేశంలో మోడీ తరువాత అత్యధికులు (28శాతం) ప్రధాని కావాలని కోరుకుంటున్న నాయకుడు కాబట్టి దేశంలోని ప్రధాన అంశాలపై ఇద్దరి మధ్య చర్చలు జరిగినప్పుడు శక్తివంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థగా భారత్ ఆవిష్కరిస్తుందనేది వారి భావన అయి ఉండవచ్చు. ఇక్కడ మరొక విషయాన్ని గమనించాలి. దేశంలో లోక్‌సభ ఎన్నికల ప్రచారం ప్రారంభమైన తర్వాత అటు ఎన్డీయే కూటమి నేతలు ఇటు ఇండియా కూటమి నేతలు దేశంలోని ప్రజలలో విద్వేషపు బీజాలు నాటే విధంగా అనుమానాలు, అపనమ్మకాలు రేకెత్తే విధంగా అబద్ధాల ఆరోపణలతో ప్రచారం చేస్తున్నట్లుగా కనిపిస్తుంది. కానీ దేశం ప్రధానంగా ఎదుర్కొంటున్న నిరుద్యోగం, ఉపాధి కల్పన, నానాటికీ పెరుగుతున్న అసమానతలు, రైతు సమస్యలు, ధరల పెరుగుదల, నియంత్రణ, ప్రైవేటీకరణ, అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లలాంటి అంశాలు ప్రచారంలో కానరాకపోవడం వాటికి చోటు దక్కకపోవడంతో ఆ సమస్యలకు పరిష్కారం దొరకదేమో అనే ఆందోళన, అనుమానం మేధావులలో కలుగుతుందని భావించాలి. 18వ లోక్‌సభ ఎన్నికల సందర్భంగా దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు చర్చక రాకపోవడం బాధాకరం. గత దశాబ్దకాలంలో దేశంలో నిరుద్యోగం ఎన్నడూ లేనంతగా పెరగడమే కాదు. వివిధ కేంద్ర ప్రభుత్వ రంగశాఖలలో, సంస్థలలో 9 లక్షలకుపైగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంలో కూడా ప్రభుత్వం చొరవ చూపకపోవడం, ఎన్నికలకు ముందు రోజ్‌గార్ మేళాలు నిర్వహించడం సమస్య తీవ్రతను పెంచిందనే చెప్పాలి. గత 45 సంవత్సరాలలో ఎన్నడూ లేనంతగా దేశంలో నిరుద్యోగం పెరిగిందని నేషనల్ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్ చెపుతుందంటే దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. దేశ జనాభాలో అత్యధిక శాతం ఉన్న యువకులకి ఉపాధి ఉద్యోగాల కల్పనే ప్రధానంగా ఉంటే యువ భారత్‌కి న్యాయం జరుగుతుంది. మరొక ప్రధాన బాధిత వర్గమైన రైతులు, వారి సమస్యలు వారు పండించే పంటలకి కనీస మద్దతు ధరలు లాంటి అంశాలు కూడా ఎన్నికల సందర్భంగా ప్రస్తావనకు రాకపోవడం శోచనీయం. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన మూడుసాగు చట్టాలకి వ్యతిరేకంగా జరిగిన రైతు ఉద్యమం ఆ సందర్భంగా చనిపోయిన 700కుపైగా రైతులు భారత ప్రధాన మంత్రి క్షమాపణలు కనీస మద్దతు ధరకి ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రస్తావన లోక్‌సభ ఎన్నికలలో ప్రస్తావనకి వస్తే రైతు ప్రయోజనాలు కొంత మేరకైనా కాపాడబడతాయనే అభిప్రాయం కలుగుతుంది. ఈ దశాబ్ద కాలంలో రైతు ఆదాయం పెరగలేదు. వారు పండించే పంటలకు కనీస మద్దతు ధర కూడా లభించలేదు. అలాగే మరొక కీలక అంశం దేశంలో అసమానతలు పెద్దఎత్తున పెరగడం, దేశంలో ధనిక పేదల మధ్య అంతరాలు పెరుగుతున్నాయి. ఈ అంతరాలు ఇలానే కొనసాగితే అది ఆర్థిక హింసకి (ఎకనమిక్ వైలెన్స్) దారితీస్తుందని ఆక్స్‌ఫామ్ అనేసంస్థ తన నివేదికలో వెల్లడిచేసింది. 2020లో దేశంలో 102 మంది బిలియనీర్లు ఉంటే 2022నాటికి వారి సంఖ్య 166కి పెరగడమే కాదు ప్రపంచ కుబేరుల జాబితాలో భారత్‌కి చెందిన వారు మూడోస్థానానికి 11వ స్థానానికి ఎగబాకినారు. ఒకవైపు సంపన్నులు పెరగటం మరొకవైపు అసమానతలు పెరగటం ఆందోళన కలిగించే అంశం. కాబట్టి జాతి ఆధారిత కులగణన జరగాలనే అంశం చర్చకు రాకుండా అడ్డుకుంటున్న విధానం మంచిది కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విపరీతంగా పెరిగిపోతున్న ధరలు ప్రైవేటీకరణ కార్పొరేట్ శక్తుల విజృంభణ బయట పల్లకీల మోత ఇంట్లో ఈగల మోతగా ఉన్న విదేశాంగ విధానం ఆందోళన కలిగించేవే. భారత్‌కి సరిహద్దుగా ఉన్న ఏ దేశంతో సఖ్యత కొనసాగించలేకపోవడం సొంత భూభాగాన్ని ఆక్రమిస్తున్నా కాపాడుకోలేకపోవడం, సరిహద్దు దేశాలతో పెరిగిపోతున్న వైషమ్యాలు భారత్ భద్రతపై ప్రభావం చూపిస్తున్న అంశాలు. ఎన్నికల అంశాలుగా మారకపోవడం చర్చ జరగకపోవడం దేశం ప్రయోజనాలను దెబ్బ తీస్తాయని మేధావులు భావిస్తున్నట్లుగా కనిపిస్తుంది. మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలపైన ద్రవ్యోల్బణం నియంత్రణలో వైఫల్యంపైన రూపాయి విలువ పతనంపైన ప్రైవేటీకరణపైన కార్పొరేట్‌లకి ఎర్రతివాచీ పరుస్తున్న వైనం పైన అనేక సందర్భాలలో మాజీ ఆర్.బి.ఐ గవర్నర్ రఘురాం రాజన్, నోబుల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం బేఖాతరు చేస్తుందనే చెప్పాలి. ఒక కీలకమైన ఎన్నికల ఘట్టం జరుగుతున్నప్పుడు దేశ సమస్యలపైన చర్చ జరగాలని, వాటికి పరిష్కారం నాయకులు చూపించాలని సామాన్యులు మేధావులు కోరుకుంటారు. కానీ ఆవిధంగా జరగడం లేదనే ఆవేదనను రాజకీయకోణంలో కాకుండా దేశహిత దృక్కోణంలో చూడాలి అదే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందనేది ఒకనమ్మకం. మంచి వాళ్ల మౌనం మంచిదికాదు అంటారు. దేశం కోసం ప్రజల కోసం వారు గళం విప్పటాన్ని స్వాగతిద్దాం. ●

# కోవాగ్జిన్‌తోనూ దుష్ఫలితాలే!

## బిహెచ్‌యు రీసెర్చి టీమ్ అధ్యయనం



**న్యూఢిల్లీ, మే 16:** కరోనా నివారక ఔషధం కోవాగ్జిన్ తీసుకున్న వారిలోకూడా దుష్ఫలితాలు ఎక్కువ ఉన్నట్లు బెనారస్ హిందూ వర్సిటీ పరిశోధక బృందం వెల్లడించింది. మొత్తం 926 మందిపై నిర్వహించిన అధ్యయనంలో 50శాతం మందికి శ్వాస కోస వ్యాధుల ఇబ్బందులు ఎక్కువ కనిపించాయని తేలింది. తీవ్రస్థాయి దుష్ఫలితాల్లో ఎక్కువగా గుండెపోటు గుల్లియన్ బార్‌సింద్రోమ్: వంటివి కనిపించాయని ఒకశాతం మంది వ్యాక్సిన్‌తీసుకున్నవారిలో ఈ ఫలితాలు వెల్లడి అయ్యాయని రీసెర్చి బృందం ప్రకటించింది. బిబివి 152 వ్యాక్సిన్ దీర్ఘకాలంలో ప్రయోజనాలు భద్రతపరంగా వయోజనులపైనా, యువతపైనా ఈ అధ్యయనం జరిపినట్లు బిహెచ్‌యు రీసెర్చి బృందం ప్రకటించింది. స్ప్రింగర్ నేచర్‌జర్నల్‌లో పరిశోధక నివేదికను ప్రచురించారు.

ఇప్పటికే ఆస్ట్రాజెనెకా వినియోగం వల్ల రక్తం గడ్డకట్టడం, రక్తకణాలు పడిపోవడం వంటివాటిపై ఔషధ ఉత్పత్తి సంస్థ లండన్ కోర్టులో అంగీకరించిన దరిమిలా ఇపుడు కోవాగ్జిన్ వినియోగంపైనా దుష్ఫలితాలు ఉన్నట్లు తేలింది. వ్యాక్సిన్ తీసుకున్నవారిలో మూడో వంతుమందిలో ఈదుష్ఫలితాలున్నట్లు బృందం వెల్లడించింది. సాధారణ రుగ్మతలు, నరాల బలహీనతలు వంటివి ఎక్కువ వెల్లడి అయ్యాయని బిహెచ్‌యు బృందం వెల్లడించింది. అధ్యయనంలో 635 మంది వయోజనులు, 291 మంది యువ జనాభాపైనా నిర్వహించినట్లు నివేదికలోప్రస్తావించారు. టెలిఫోన్‌పైనే వీరందరితోను చర్చలుజరిపారు. అన్ని ప్రశ్నావళితోను వీరినుంచి మొత్తం అభిప్రాయాలను తీసుకున్నారు. ఏడాదిపాటుకొనసాగిన ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో వెలుగులోకి వస్తున్న దుష్ఫలితాలపైనా ఈ సర్వే నిర్వహించినట్లు బిహెచ్‌యు బృందం తెలిపింది. 4.6శాతం మంది మహిళల్లో రుతుక్రమం సమస్యలు కూడా వెలుగుచూసాయి. హైపోథైరాయిడిజమ్ వంటివి 2.7శాతంమందిలోను, 0.6శాతం మంది మరణించడం జరిగింది. వీరిలో నలుగురు మృతి చెందితే ముగ్గురు మహిళలు, ఒక పురుషుడుగా ఉన్నట్లు నివేదిక ఉటంకించింది. మృతిచెందిన నలుగురికీ కూడా డయాబెటిస్ ఉందని, హైపర్ టెన్షన్ ముగ్గురిలో ఉందని వివరించారు. రెండు మరణాలు గుండెపోటు కారణంగాజరిగాయి. కొవిడ్ వ్యాక్సినేషన్ తర్వాత రినో సెరెబ్రల్ మ్యూకోర్మికోసిస్ కారణంగా ఈమరణాలు జరిగినట్లు వెల్లడించారు. నాలుగో మరణం పరంగా చూస్తే ఆ మహిళలో కొన్నిసార్లు అపస్మారకంలోకి వెళ్లినట్లు తేలింది. ఇప్పటివరకూ మరణానికి కారణం తెలియరాలేదు. ఒక్కడోసు తీసుకున్న వారికంటే మూడు డోసులు తీసుకున్నవారిలో ఈ దుష్ఫలితాలు ఎక్కువ వెలుగులోకి వచ్చాయని, రెండుడోసులు కోవాగ్జిన్ తీసుకున్నవారిలో కూడా ఈరిస్క్‌ను గుర్తించినట్లు వివరించింది.

# మళ్లీ రాగానే ఉచిత విద్యుత్

## అధికార బిజెడి పార్టీ నిర్ణయం

### జగన్నాథుని ఆశీస్సులతో నవీన్ మళ్లీ అధికారంలోకి: పాండ్యన్



**భువనేశ్వర్, మే 16:** నవీన్‌పట్నాయక్ సారథ్యంలోని బిజెడి పార్టీ అధికారంలోకి రాగానే ఒడిశా ప్రజలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తామని ఆ పార్టీ ప్రకటించింది. నవీన్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగానే.. ఈ ఉచిత విద్యుత్‌పై తొలి ఉత్తర్వులు జారీ చేస్తారని పేర్కొంది. ఈ మేరకు నవీన్‌పట్నాయక్ సన్నిహితుడు వికె పాండ్యన్ వెల్లడించారు.

జూన్ 9న ఆ దేవదేవుడు జగన్నాథస్వామి, ప్రజల ఆశీర్వాదంతో నవీన్‌పట్నాయక్ ఆరోసారి ఒడిశా ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారన్నారు. ఈ ఉచిత విద్యుత్ వల్ల ఒడిశాలోని 90 శాతం మంది ప్రజలకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. దేవగఢ్ జిల్లాలో సిఎం నవీన్ పట్నాయక్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం నవీన్, తనకు మధ్య జరిగిన సంభాషణకు సంబంధించిన విడియోను పాండ్యన్ సోషల్ మీడియాలో షేర్ చేశారు.

ఇక బిజెడి తనఎన్నికల మేనిఫెస్టోలో.. రాష్ట్రంలో అన్ని గృహాలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని స్పష్టం చేసింది. అలాగే 100 నుంచి 150 యూనిట్ల విద్యుత్ వాడకం ఉంటే.. అందులో 50 యూనిట్లు ఉచితమని పేర్కొన్నది. వీటివల్ల గ్రామీణ ప్రాంత వాసులు లబ్ధి పొందుతారని పార్టీ మేనిఫెస్టోలో పేర్కొంది.

అలాగే పట్టణ ప్రాంతంలోని గృహ వినియోగ దారులకు సైతం అందువల్ల ప్రయోజనం కలుగుతుందని పేర్కొంది. ఇక రైతులకు సైతం ఉచిత విద్యుత్ అందిస్తామంది. ముఖ్యంగా పశ్చిమ ఒడిశా వాసులకు ఈ ఉచిత విద్యుత్ మరింత ప్రయోజనం కలుగుతుందని బిజెడి తన మేనిఫెస్టోలో ప్రకటించిన సంగతి తెలిసిందే.

సార్వత్రిక ఎన్నికలతోపాటు ఒడిశా అసెంబ్లీకి సైతం ఎన్నికలు జరుగుతున్నాయి. ఆ రాష్ట్ర అసెంబ్లీకి మూడు విడతలుగా ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఈ నెల 13న తొలిదశ పోలింగ్ జరిగింది. మరోవైపు ఒడిశాలో అధికారాన్ని చేపట్టేందుకు బిజెపి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అయితే ఒడిశా ప్రజలు ఏ పార్టీకి పట్టం కట్టారనేది తెలియాలంటే జూన్ 4వ తేదీ వరకు ఆగాల్సిందే.




## చార్‌ధామ్ యాత్రికులకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

### బోర్డు నిబంధనలు జారీ

**డెహ్రాడూన్, మే 16:** ఇతర ప్రాంతాలనుంచి వస్తున్న చార్‌ధామ్ యాత్రీకులు విధిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఉత్తరాఖండ్‌ప్రభుత్వం ప్రకటించింది. రిజిస్ట్రేషన్ లేకుండా ఏ ఒక్కరినీ అనుమతించబోమని ప్రభుత్వ యంత్రాంగం స్పష్టంచేసింది. గత ఏడాదికంటే ఈసారి మరింతగా చార్‌ధామ్ యాత్రీకులు వచ్చే అవకాశాలున్నాయని అందువల్ల కొత్తగా మరిన్ని ఏర్పాట్లు చేసామన్నారు. ఈసారి వచ్చే ప్రయాణీకులు, యాత్రీకులు మొత్తం ముందుగా కౌంటర్లవద్ద రిజిస్ట్రేషన్‌చేయించుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా దినపత్రికల్లో కూడా ప్రకటనలు ఇస్తున్నామని, ఆన్‌లైన్‌లో కూడా విస్తృతప్రచారం చేస్తూయాత్రీకులకు మరింత అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆన్‌లైన్ లేదా కౌంటర్ల వద్ద రిజిస్ట్రేషన్‌లవల్ల నాలుగు మందిరాలవద్ద రద్దీ పేరుకునిపోదని తొక్కిసలాటలు ఉండవని అందువల్ల భక్తులకు ఉత్తమరీతిలో దర్శనం కలుగుతుందని అన్నారు. బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ కూడా జోషిమఠ్‌ప్రాంతంలో నిరంతరం బసచేసి పరిస్థితిని పర్యవేక్షిస్తుందని అన్నారు.

# స్లోవేకియా ప్రధానికి తప్పిన ప్రాణాపాయ ముప్పు!



**ప్రాగ్(స్లోవేకియా), మే 16:** స్లోవేకియా ప్రధాన మంత్రి రాబర్ట్ ఫికోపై ఓ దుండగుడు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. తీవ్రంగా గాయపడ్డ ఆయన ప్రస్తుతం కోలుకుంటున్నారు. దుండగుడి కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన స్లోవేకియా ప్రధానమంత్రి రాబర్ట్ ఫికోకు ప్రాణాపాయ ముప్పు తప్పినట్లు ఉపప్రధాని టోమస్ తారాబా వెల్లడించారు. వైద్యుల నిరంతర పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు తెలిపారు. హాండ్లోవా పట్టణంలో బుధవారం మధ్యాహ్నం ఆయనపై కాల్పులు జరిగిన విషయం తెలిసిందే. మొత్తం నాలుగు రౌండ్ల కాల్పులు చోటు చేసుకున్నాయి. దీంతో ఆయన కడుపులో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయన్ను బన్‌స్కా బైస్ట్రికాలోని ఓ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీన్ని పిరికిపందల చర్యగా అభివర్ణిస్తూ తీవ్రంగా ఖండించారు. ఫికో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. స్లోవేకియా ప్రజలకు భారత్ మద్దతుగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఫికో 1964లో అప్పటి చెకోస్లోవేకియాలో జన్మిం చారు. డెమోక్రటిక్ లెఫ్ట్ పార్టీ తరఫున 1992లో తొలిసారి స్లోవేకియా పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. 1999లో స్లోవేక్ సోషల్ డెమోక్రసీ పార్టీకి ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిం చారు. 2006లో స్మెర్ పార్టీ విజయంతో ఆయన ప్రధాని బాధ్యతలు చేపట్టారు. 2010లో అధికారం కోల్పోయి ప్రతిపక్ష నేతగా మారారు. 2012లో అప్పటి ప్రధాని ఇవేటా రాడి కోవాపై పెట్టిన అవిశ్వాస తీర్మానంనెగ్గడంతో రాజకీయాల్లో ఫికో ప్రాబల్యం నిరూపితమైంది. అనంతరం జరిగిన ఎన్నికల్లో ఆయన భారీ విజయం సాధించారు. 2014లో అధ్యక్ష పదవికి ఫికో పోటీ చేశారు. రాజకీయ ప్రత్యర్థి అంద్రెజ్ కిస్కా చేతిలో ఓడిపోయారు. 2018లో అర్ధంతరంగా ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సివచ్చింది. తీవ్ర ఆరోపణలు రావడంతో అప్పటి ఉప ప్రధాని పీటర్ పెల్లెగ్రినికి బాధ్యతలు అప్పగించారు. 2023లో జరిగిన ఎన్నికల్లో ఫికో తిరిగి ప్రధాని పదవి దక్కించుకున్నారు.

## కాంగ్రెస్ సీనియర్‌నేత కమలా బేనివాల్ కన్నుమూత



**జైపూర్, మే 16:** కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు గుజరాత్ మాజీ గవర్నర్ కమలా బేనీవాల్ కన్నుమూసారు. ఆమె వయసు 97 సంవత్సరాలు. కొంతకాలంగా వృద్ధాప్య సంబంధిత సమస్యలు అనారోగ్యంతో బాధపడుతున్న బేనీవాల్ జైపూర్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తుదిశ్వాస విడిచారు. ఆమె అంత్యక్రియలు గురువారమే నిర్వహించారు.

బేనివాల్ ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. రాజస్థాన్ ఉపముఖ్యమంత్రిగా కూడా పనిచేసారు. కాంగ్రెస్‌లో పలు పదవుల్లో కొనసాగారు. గుజరాత్‌తోపాటు త్రిపుర, మిజోరమ్ గవర్నర్‌గా కూడా విధులు నిర్వర్తించారు.

# 72 గంటలు.. రూ.కోట్లల్లో నోట్లగుట్టలు

**ముంబయి,మే 16:** పన్ను ఎగవేత ఆరోపణ ఆదాయపన్ను విభాగం జరిపిన సోదాల్లో లెక్కలోకి రాని కోట్లాది రూపాయల సొత్తు బయటపడింది. సార్వత్రిక ఎన్నికల వేళ, మహారాష్ట్రలో నోట్ల కట్టల గుట్టలు వెలుగు చూశాయి. మూడు రోజులపాటు జరిపినసోదాల్లో రూ.170 కోట్ల విలువైన సొత్తును ఆదాయపన్ను విభాగం స్వాధీనం చేసుకుంది. అందులో 8కేజీల బంగారం, రూ.14కోట్ల నగదు ఉందని అదికారిక వర్గాలు వెల్లడించాయి. పన్ను ఎగవేతకు సంబంధించిన ఆరోపణలతో నాందేడ్‌లోని ఆర్థిక లావాదేవీలు జరిపే సంస్థలపై ఈ సోదాలు జరిగాయని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. పుణె, నాసిక్, నాగ్‌పూర్, పర్భని, ఛత్రపతి, శంభాజీనగర్, నాందేడ్‌కు చెందిన ఆదాయపన్ను విభాగం అధికారులు సంయుక్తంగా ఈతనిఖీలు చేపట్టారు. 25 వాహనాల్లో వచ్చినవారు మే 10 నుంచి మే 12 వరకు ఆయా సంస్థలకు చెందిన పలు కార్యాలయాలతో పాటు యాజమాన్యానికి చెందిన వ్యక్తిగత నివాసాల్లోనూ సోదాలు చేశారు. నాందేడ్‌లో ఈ స్థాయిలో రైడ్స్ జరగడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో కోట్ల రూపాయిల సంపదను గుర్తించారు. దాంతో నిందితులపై అధకారులు తదుపరి చర్యలను ప్రారంభించారు. ఇదిలా ఉంటే.. దొరికిన సొమ్మును లెక్కించడానికి 14 గంటల సమయం పట్టినట్లు సమాచారం. బస్తాలోలన ఉన్న డబ్బును బయటకు తీస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

# యుద్ధంపై చర్చలకు సిద్ధమే..

## మా ప్రయోజనాలనూ పరిగణనలోకి తీసుకోవాలి:రష్యా అధ్యక్షుడు పుతిన్



**కీవ్, మే 16:** ఉక్రెయిన్‌తో యుద్ధంపై చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగానే ఉన్నామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. ఆ సంప్రదింపుల్లో తమ దేశ ప్రయోజనాలనూ తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. పుతిన్ గురువారం నుంచి రెండు రోజులపాటు చైనాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో చైనాకు చెందిన ఓ వార్తాసంస్థతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. 'యుద్ధం గురించి చర్చలు జరిపేందుకు మేమెప్పుడూ నిరాకరించలేదు. ప్రస్తుత ఘర్షణకు శాంతియుత మార్గాల్లో సమగ్ర, సుస్థిర పరిష్కారాన్ని మేం కోరుకుంటున్నాం. ఉక్రెయిన్ విషయంపై సంప్రదింపులకు మేం సిద్ధం. కానీ ఆ చర్చల్లో– మాతో సహా అన్ని భాగస్వామ్య దేశాల ప్రయోజనాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి' అని పుతిన్ పేర్కొన్నారు. తమ దేశ ప్రదేశిక సమగ్రతను పునరుద్ధరించడం, రష్యా బలగాల ఉపసంహరణ, ఖైదీల విడుదల, ఘర్షణకు బాధ్యులెవరో తేల్చేందుకు ట్రైబ్యునల్ ఏర్పాటు వంటి అంశాలు రష్యాతో యుద్ధంపై చర్చల ఎజెండాలో ఉండాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పట్టుపడుతున్న సంగతి గమనార్హం.

**జెలెన్‌స్కీ విదేశీ పర్యటనలన్నీ వాయిదా**

ఈశాన్య ఉక్రెయిన్‌లోని ఖర్కీవ్ ప్రాంతంలో రష్యా దూకుడు పెంచిన నేపథ్యంలో జెలెన్‌స్కీ కీలక నిర్ణయం తీసుకున్నారు. స్పెయిన్, పోర్చుగల్ సహా మరికొన్ని దేశాలకు రాబోయే కొన్ని రోజుల్లో తానుచేపట్టాల్సిన పర్యటనలను వాయిదావేసుకున్నారు. వారం రోజులుగా రష్యా దాడుల ఉద్ధృతి పెరగడంతో ఖర్కీవ్ నుంచి దాదాపు 8వేలమంది వలస బాట పట్టిన సంగతి గమనార్హం.

**ఉక్రెయిన్‌కు 200 కోట్ల డాలర్ల ఆయుధ ప్యాకేజీ ప్రకటించిన అమెరికా**

ఉక్రెయిన్‌కు అమెరికా 200 కోట్ల డాలర్ల ఆయుధ ప్యాకేజీ అందించనుంది. ఉక్రెయిన్ పర్యటనలో ఉన్న అగ్రరాజ్య విదేశాంగ మంత్రి అంటోనీ బ్లింకెన్ బుధవారం ఈ మేరకు ప్రకటన చేశారు. అయితే ఈ ప్యాకేజీలో దాదాపు 160 కోట్ల డాలర్ల వరకు.. అమెరికా ఇప్పటికే కేటాయించిన 6 వేలకోట్ల డాలర్ల ప్యాకేజీ నుంచి రానున్నాయి. ఉక్రెయిన్ పర్యటనలో ఉన్న బ్లింకెన్ తాజాగా కీవ్ సరిహద్దుల్లోని డ్రోన్ తయారీ కేంద్రాన్ని సందర్శించారు.

**16 మంది శ్రీలంక మాజీ సైనికుల మృతి**

రష్యా, ఉక్రెయిన్‌మధ్య జరుగుతున్న యుద్ధంలో ఇప్పటిరకు తమ దేశ మాజీ సైనికులు 16 మంది మరణించారని శ్రీలంక రక్షణ శాఖ బుధవారం వెల్లడించింది. ఇంకా 288 మంది లంక మాజీ సైనిక సిబ్బంది ప్రస్తుతం అక్కడి యుద్ధంలో (ఇరు దేశాల తరఫున) పోరాడుతున్నారని పేర్కొంది. వారిని సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపింది. విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ కొన్ని మోసపూరిత ఏజెన్సీలు వారిని యుద్ధరంగంలోకి పంపించాయని ఆరోపించింది. రమేశ్ అనే భారతీయ ఏజెంట్ సహా పలువురు శ్రీలంక ఏజెంట్ల పాత్ర ఇందులో ఉందని పేర్కొంది.

# 'పోల్' పదనిసలు



కాశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో గురువారం పిడిపి చీఫ్ మెహబూబాముఫ్తీ తరఫున ప్రచారం జరిపిన ఆమె కుమార్తె లితిజా ముఫ్తి

## నాలుగు విడతల్లో ఓటరు భాగస్వామ్యం 67%: సిఇసి

**న్యూఢిల్లీ, మే 16:** సార్వత్రిక ఎన్నికల్లో ఇప్పటివరకూ జరిగిననాలుగు విడతల ఎన్నికల్లో 66.95శాతంమంది ఓటుహక్కు వినియోగించుకున్నారని ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇప్పటివరకూ 97 కోట్లమంది ఓటర్లలో 45.10 కోట్లమంది పోలింగ్‌లోపాల్గొన్నట్లు తెలిపింది. మిగిలిన మూడు విడతల పోలింగ్‌లోను ఓటర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తిచేసింది. నాలుగోదశ ఎన్కిల్లో 69.16శాతం పోలింగ్ నమోదదయిందని, 2019 పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే 3.65శాతం ఎక్కువ ఓటింగ్‌జరిగిందని ఎన్నికల సంఘం స్పష్టంచేసింది. మూడోదశ పోలింగ్‌లో 65.68శాతం నమోదయిందని, అదే 2019 ఎన్నికలతోపోలిస్తే 68.4శాతంగా ఉందని వివరించింది. ఇక రెండోదశ ఎన్నికల్లో ఏప్రిల్ 26వ తేదీ జరిగిన పోలింగ్‌లో గత ఏడాది 69.64శాంతోపోలిస్తే తగ్గింది. 66.71శాతం మాత్రమే నమోదయింది. ఇకమొదటి విడతగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గత ఏడాది కంటే తక్కువ నమోదయింది. గత ఏడాది 69.43శాతం నమోదయితే ఈ సారి 66.శాతం మాత్రమే నమోదయినట్లు ఎన్నికల సంఘంప్రకటించింది.

మిగిలిన మూడుదశల్లోను ఓటర్లలో ఎక్కువ చైతన్యం తెచ్చేందుకు కృషిచేస్తున్నామనిరాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారులు ఓటర్లలో చైతన్యకార్యక్రమాన్ని మరింతగాపెంచాలని కోరారు. మొత్తం నాలుగుదశల్లో ఇప్పటివరకూ 23 రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో 379 స్థానాలకు పోలింగ్ పూర్తయింది. ఇక ఎక్కువ మంది ఓటర్లు రావడంపై సిఇసి రాజీవ్‌కుమార్‌మాట్లాడుతూ భారతీయ ఓటర్లు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా సరే వస్తుండటం శుభసూచకమన్నారు. ఇదే భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు పట్టుకొమ్మవంటిదన్నారు. భారీ సంఖ్యలో ఓటర్లు తరలివచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తిచేసారు. బ్యాంకులు, పోస్టాఫీసులు, ప్రైవేటు సంస్థలు, టెలికాం ప్లాట్‌ఫారాలపైనా ఓటర్లలో చైతన్యం తెచ్చేందుకు విస్తృతప్రచారం జరుగుతున్నదనిచెప్పారు.

## సిఎం షిండే లగేజిని తనిఖీచేసిన ఎన్నికల అధికారులు

**ముంబయి, మే 16:** మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే లగేజిని ఎన్నికల సంఘం అధికారులుతనిఖీలుచేసారు. హెలికాప్టర్‌లో ఆయన వెంట తెచ్చిన సూట్‌కేసులు, బ్యాగ్‌లను తెరిచి చెక్‌చేసారు. మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో ఈసంఘటన జరిగింది. శివసేన అభ్యర్థి ప్రస్తుత ఎంపి హేమంత్ గాడ్సేకు మద్దతుగా ఎన్నికల ప్రచారంకోసం సీఎం ఏక్‌నాథ్‌షిండే గురువారం నాసిక్‌లోని పంచవటికి హెలికాప్టర్‌లోచేరుకున్నారు. ఈ సందర్భంగా ఇసి అధికారులు ఆయన లగేజిని తనిఖీచేసారు. కాగా సీఎం ఏక్‌నాథ్‌షిండే హెలికాప్టర్లలో బ్యాగులు తీసుకెళుతున్నారని శివసేన ఎంపి సంజయ్‌రౌత్ ఆరోపించారు. ప్రజలమద్దతు తమకే ఉందనిచెప్పుకుంటున్న ఆయనకు ఓటర్లనుప్రలోభ పెట్టడానికి డబ్బు ఎందుకు అవసరం అని ప్రశ్నించారు. తమ హెలికాప్టర్లను తనిఖీచేసే సమయం ఎన్నికల అధికారులకు ఉందికానీ ఈ వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోరని సోషల్‌మీడియాలో పోసు పెట్టారు. అలాగే సిఎం షిండే సిబ్బంది హెలికాప్టర్లనుంచి సూట్‌కేసులు, బ్యాగులు తీసుకెళు తున్న విడియోక్లిప్‌ను కూడా షేర్‌చేసారు. దీనితో గురువారం ఇసిఅధికారులు షిండే లగేజిని తనిఖీచేసారు.

## బిజెపి హయాంలో సంపన్నులకే రుణమాఫీ: ప్రియాంక



**రాయ్‌బరేలి,మే 16:** ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్ సహా మేం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రైతు రుణాలను మాఫీ చేశామని కానీ కాషాయ పాలకులు ఏంచేశారో ప్రజలు గమనించాలని కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలోభాగంగా యుపిలో ప్రియాంక ఎన్నికల సభల్లోమాట్లాడారు. తాము రైతుల రుణాలు మాఫీచేస్తే కాషాయ పాలకులు సంపన్నుల రుణాలు మాఫీచేసారని చెప్పారు. ఆవుల గురించి బిజెపినేతలు మాట్లాడుతుంటారని, కానీ గోశాలల్లో గోవుల పరిస్థితి దయనీయంగా ఉందని ఆమె ఆందోళన వ్యక్తంచేసారు. మోడీ సర్కారు బడా పారిశ్రామికవేత్తల సంక్షేమంకోసమే పనిచేస్తున్నదని, మతపరమైన రిజర్వేషన్లు తెచ్చేందుకు తహతహలాడుతోందని రాజ్యాంగం రద్దు ఏకైక లక్ష్యంగా పనిచేస్తోందని అందుకే అబ్‌కీబార్ చార్‌సౌపార్ అంటూ నినాదాలు గుప్పిస్తోందని ప్రియాంక మండిపడ్డారు. యుపిలోని అమేథి, రాయ్‌బరేలి నియోజకవర్గాలపైనే ఇపుడు గాంధీ కుటుంబం ఎక్కువ దృష్టిసారించింది. అమేథిలో కాంగ్రెస్ విదేయుడు కిశోరిలాల్‌శర్మ విజయంకోసం ప్రియాంకగాంధీ అనేకర్యాలీల్లోఇప్పటికే పాల్గొనిమోడీ, యోగి పాలనపై ధ్వజమెత్తారు. అలాగే రాయ్‌బరేలిలోకూడా ఆమె తన సోదరుడు రాహుల్ విజయం కోసం అవిరళ కృషిచేస్తున్నారు.

## మోడీకి ఎంతో సాయం చేసా: శరద్‌పవార్



**ముంబయి, మే 16:** సంక్షోభం సమయంలో నరేంద్రమోడీకి తాను ఎంతో సాయం చేసానని అలాంటి తనపైనే ఇపుడుమోడీ విమర్శలు చేస్తున్నారని ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ వ్యాఖ్యానించారు. ఎన్సీపీఎస్పీ అధినేత పవార్ మోడీ తనపై చేసినవ్యాఖ్యలను తిప్పికొట్టారు. ఇపుడు నరేంద్రమోడీ ఏం మాట్లాడినా తాను పట్టించుకోనని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శరద్‌పవార్‌ను ప్రధానిమోడీ పరోక్షంగా విమర్శించారు. కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఉన్నపుడు రైతులకోసం ఆయన ఏమీచేయలేదన్నారు. అందుకే రైతులు కష్టాల్లో ఉన్నారన్నారు. ఈవ్యాఖ్యలపై పవార్‌స్పందిస్తూ తాను కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఉన్నపుడు అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నేటిప్రధాని అయిన మోడీకి చాలా సాయం చేసానని తెలిపాడు. ఆయన వ్యవసాయ రంగం సమస్యలతో నాదగ్గరకు వచ్చేవారని నన్ను గుజరాత్‌కు కూడా తీసుకెళ్లారని, ఒకసారి ఆయన ఇజ్రాయెల్‌ను సందర్శించాలనుకున్నారు. నేను ఆయననుఅక్కడికి కూడా తీసుకెళ్లానని, ఇపుడు నరేంద్రమోడీ ఏం మాట్లాడినా నేను పట్టించుకోనని పవార్ అన్నారు.

## ఇద్దరు టిఎంసి అభ్యర్థుల నామినేషన్లు రద్దుచేయాలి

**బెంగాల్‌లో బిజెపి నిరసనలు**

**కోల్‌కత్తా, మే 16:** పశ్చిమబెంగాల్‌లో ఒక సిట్టింగ్ ఎంపి సహా ఇద్దరు తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్లను రద్దుచేయాల్సిందేనని భారతీయ జనతాపార్టీ డిమాండ్‌చేస్తోంది. వారినామినేషన్ పత్రాల్లో తీవ్రమైన లోపాలున్నాయని రాష్ట్ర బిజెపి ఎన్నికల కమిషన్‌ని ఆశ్రయించింది. బిజెపి పశ్చిమబెంగాల్‌ప్రధానకార్యదర్శి జగన్నాథ్‌ఛటోపాధ్యాయ మీడియాతో మాట్లాడుతూ కోల్‌కత్తా దక్షిణ్‌నుంచి టిఎంసి అభ్యర్థి సిట్టింగ్ ఎంపి మాలారాయ్ ఎంపిగానేకాకుండా కోల్‌కత్తామున్సిపల్ కార్పొరేషన్‌ఛైర్‌పర్సన్‌గా కూడా ఉన్నారని లాభదాయకమైనదిగాపరిగణించే ఆపదవికి రాజీనామా చేయకుండానే ఆమె ఈసారి నామినేషన్ వేసారని ఛటోపాధ్యాయ ఆరోపించారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బసిర్హట్ స్థానంనుంచి పోటీచేస్తున్న హాజీ నూరుల్ ఇస్లాం నామినేషన్‌కూడా రద్దుచేయాలని బిజెపి డిమాండ్‌చేస్తోంది. ఇదేనియోజకవర్గంనుంచి టిఎంసి ఎంపిగా 2009నుంచి 2014వరకూపనిచేసారు. నామినేషన్‌దాఖలుచేసే వారెవరైనా గతంలోప్రభుత్వ, శాసనసభ పార్లమెంటరీ హోదాలోఉన్నట్లయితే తమ నామినేషన్‌తోపాటుగత పదిసంవత్సరాలకుసంబంధించి ప్రభుత్వం నుంచి నోడ్యూ సర్టిఫికేట్‌అందించాలి. కాని నూరుల్ ఇస్లాం ఆ సరిఫ్టిఫికేట్ ఇవ్వలేదని బెంగాల్ బిజెపి కార్యదర్శి జగన్నాథ్‌ఛటోపాధ్యాయ అభ్యంతరాలు వ్యక్తంచేసారు. బీర్భూమ్ నియోజకవర్గానికి తమ మొదటి అభ్యర్థి మాజీ ఐపిఎస్ అధికారి దేబాసిస్‌ధర్‌నామినేషన్‌ను ఇదేకారణంతో రద్దుచేసారని ఛటోపాధ్యాయ గుర్తుచేసారు. దీనితో తాము అభ్యర్థిని మార్చాల్సి వచ్చిందన్నారు. రాయ్ ఇస్లాం నామినేషన్లలో ఈలోపాలను ఎత్తిచూపుతూ ఇప్పటికే ఈసీని ఆశ్రయించామని ఈ విషయంలో సుప్రీంకోర్టు సహా ఎంతవరకూ అయినా వెళతామని ఆయన స్పష్టంచేసారు.

# రుణమాఫీ మార్గదర్శకాల రూపకల్పన

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త :** రుణ మాఫీ మార్గ దర్శకాల రూప కల్పన జరుగుతోందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన మేరకు వ్యవసాయ రుణాల మాఫీ పథకం విధివిధానాలపై చర్చించినట్లు గురువారం మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. అలాగే వచ్చే ఖరీఫ్ సీజనులో పంటల బీమా విధివిధానాలు, టెండర్ల నిబంధనలు, కంపెనీల అర్హతలు తదితర వాటిపై చర్చించినట్లు చెప్పారు. పంటలు నష్టపోయిన సందర్భాల్లో ఈ బీమా పథకం వారిని ఆదుకునేలా ఉండాలన్నారు. పచ్చి రొట్ట విత్తనాలను సబ్సిడీపై సరఫరా చేయాలని సూచించారు. అల్లాగే ఏప్రిల్‌లో రెండో విడత అకాల వర్షాలతో పంట నష్టాలకు సంబంధించిన వివరాలను సమర్పించాలని తెలిపారు. ఇక మట్టి నమూనాలను సేకరించి జూన్ నెలాఖరులోగా వాటి ఫలితాలు ఇవ్వాలన్నారు. అలాగే మొక్కజొన్న, పొద్దుతిరుగుడు కొనుగోళ్ల వేగవంతం చేయాలని ఆదేశించారు.

# రెండు సెషన్‌లలో లా సెట్ పరీక్ష

## అపరాధ రుసుంతో 20 వరకు దరఖాస్తుల స్వీకరణ

### జూన్ 3న లా సెట్, పిజి లా సెట్ పరీక్షలు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని న్యాయ శాస్త్ర కోర్సుల్లోని 3 సంవత్సరాల లా కోర్సులో చేరడానికి నిర్వహించే లాసెట్-2024 పరీక్షను ఈసారి రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. విద్యార్థుల నుంచి ఎక్కువ దరఖాస్తులు వచ్చిన నేపథ్యంలో జూన్ 3న రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నట్టు కన్వీనర్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లాసెట్-2024తో పాటు పీజీలాసెట్-2024కి సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 20 వరకు అపరాధ రుసుం రూ. 200తో స్వీకరించనున్నారు. ఇప్పటి వరకు 35వేలకుపైగా దరఖాస్తులు వచ్చినట్టు తెలిసింది. లాసెట్ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 28న జారీ చేశారు. మార్చి 1 నుంచి దరఖాస్తు లను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. అపరాధ రుసుం రూ. 2000తో ఈ నెల 20 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. 3 సంవత్సరాల లాసెట్ పరీక్షను జూన్ 3న ఉదయం 9 గంటల నుంచి 10.30 గంటల వరకు మరో సెషన్‌ను మధ్యాహ్నం 12,30 గంటల 2 గంటల వరకు నిర్వహిం చనున్నట్టు ప్రకటించారు. పీజీ లాసెట్, 5 సంవత్సరాల లా కోర్సులో ప్రవేశాల కోసం జూన్ 03న మధ్యాహ్నం 4 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు.

# 25వ తేదీ వరకు పిఇ సెట్ దరఖాస్తుల స్వీకరణ

### జూన్ 10 నుంచి 13 వరకు పరీక్షలు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఫిజికల్ ఎడ్యుకేషన్ సెట్(పీఈసెట్)-2024కు దరఖాస్తు గడువును పెంచారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 15 (బుధవారం) వరకు ఉన్న గడువును కాస్త ఈ నెల 25 వరకు పొడిగించినట్టు పీఈ సెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ రాజేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందు కు సంబంధించిన నోటిఫికేషన్ మార్చి 12న జారీ చేయగా.. దరఖాస్తులను మార్చి 14 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. అపరాధ రుసుంతో మే 31 వరకు స్వీకరించనున్నట్టు నోటిఫికేషన్ జారీ సమయం లోనే ప్రకటించారు. పీఈ సెట్ పరీక్షలను జూన్ 10 నుంచి 13 వరకు నిర్వహించనున్నారు.

# నిలిచిపోయిన బదలీలు, పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయాలి

## విద్యా శాఖ ముఖ్యకార్యదర్శికి పిఆర్‌టియు టిఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గతంలో నిలిచిపోయిన బదలీలు మరియు పదోన్నతుల ప్రక్రియను వెంటనే చేపట్టి, పూర్తి చేయాలని పీఆర్‌టీయూ టీఎస్ నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ గురువారం సచివాలయంలో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకి వినతిపత్రం సమర్పించారు. టెట్‌తో నిమిత్తం లేకుండా ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు కల్పించాలని కోరినట్టు సంఘం నేతలు తెలిపారు. గతంలో బదలీ పొందిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించిన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకొని ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని శ్రీపాల్ రెడ్డి, కమలాకర్ తెలిపారు. టెట్ విషయంలో సరైన సమాచారాన్ని అందించకుండా ఉపాధ్యాయులను గందర గోళానికి గురిచేసిన పాఠశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన, అదనపు సంచాలకులు లింగయ్యపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని పీఆర్‌టీయూ నేతలు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యలను పట్టించుకోకుండా అక్రమాలకు పాల్పడినవీరిపై చర్యలుతీసుకోవాలని విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి వెంకటేశంకు విజ్ఞప్తి చేశారు.

# 15 నిమిషాల ముందుగానే టెట్ పరీక్ష కేంద్రాల మూసివేత

### వెబ్‌సైట్‌లో అభ్యర్థుల హాల్‌టికెట్లు.. 20 నుంచి జూన్ 2 వరకు పరీక్షలు

### ఉదయం సెషన్ 9 గంటల నుంచి 11.30 వరకు

### మధ్యాహ్నం సెషన్ 2 గంటల నుంచి 4.30 వరకు

### ఎమ్మెల్సీ ఉపఎన్నిక నేపథ్యంలో 26, 27 తేదీల్లో పరీక్షలు లేకుండా షెడ్యూల్

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)-2024 పరీక్షలను ఈ నెల 20 నుంచి జూన్ 2 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లను టెట్ అధికారక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. పరీక్షా కేంద్రంలోనికి 15 నిమిషాల ముందుగానే చేరాల్సి ఉంటుందని.. పరీక్షకి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేటును మూసివేస్తామని.. కాబట్టి అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోనికి 15 నిమిషాల ముందుగానే చేరుకోవాలని అభ్యర్థులకు జారీ చేసిన హాల్ టికెట్స్‌లో అధికారులు స్పష్టం చేశారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రంలోనికి గంటన్నర ముందు నుంచే అనుమతించనున్నారు. ఉదయం సెషన్ పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్‌ని 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నారు. పరీక్ష ముగిసిన తరువాతనే అభ్యర్థులను బయటికి పంపిస్తారు. ఈ నెల 20 నుంచి ప్రారంభం కానున్న పరీక్షలు జూన్ 2 వరకు కొనసాగనున్నాయి. ఈ నెల 27న నల్గొండ-ఖమ్మం-వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ఉండటంతో 24 నుంచి 27 వరకు పరీక్షలు లేకుండా షెడ్యూల్‌ను రూపొందించారు. 23 తరువాత ఈ నెల 28 నుంచి జూన్ 2 వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. పరీక్షలను మొదటిసారి ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. గతంలో 15 రోజులపాటు పరీక్షలను నిర్వహించడం కోసం షెడ్యూల్‌ను రూపొందించగా.. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ నేపథ్యంలో కేవలం 10 రోజులపాటు రెండు సెషన్‌లలో పరీక్షలను నిర్వహించడానికి టెట్ అధికారులు షెడ్యూల్‌ను ఫైనల్ చేశారు. ప్రతి రోజూ రెండు సెషన్‌లలో పరీక్షలను నిర్వహించనున్నారు. మే 20 నుంచి టెట్ పేపర్-2 పరీక్షలను.. మే 30 నుంచి టెట్ పేపర్-1 పరీక్షలను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 11 జిల్లాల్లో టెట్ ఆన్‌లైన్ పరీక్షలను నిర్వహించనున్నారు.

**టెట్-2024కు 2.86 లక్షల దరఖాస్తులు**

టెట్-2024కి దరఖాస్తు గడువు ముగిసే సమయానికి 2,86,386 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో పేపర్-1కి 99,958 దరఖాస్తులు రాగా.. పేపర్-2కి 1,86,428 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో ఇన్ సర్వీస్ ఉపాధ్యా యులు 48,582 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో పేపర్-1కి 9756 దరఖాస్తులు ఉండగా.. పేపర్-2లో గణితం సబ్జెక్టుకి 22,369 దరఖాస్తులు రాగా.. పేపర్-2 సోషల్ స్టడీస్‌కి 16,457 దరఖాస్తులు వచ్చాయి.

# 40 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలి

### సిపిఎస్‌ను రద్దుచేసి పాతపెన్షన్ స్కీమ్ అమలు చేయాలి

### పిఆర్సీని జూలై 1, 2023 నుంచే అమలు చేయాలి

### పీఆర్సీ ఛైర్మన్‌కు ఆర్‌యుపిపిటిఎస్ ప్రతిపాదనలు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు 2వ పీఆర్‌సీ కోసం ఎదురు చూస్తున్నారని అందులో భాగంగా 40 శాతం ఫిట్‌మెంట్‌తో 2వ పీఆర్‌సీని రూపొందించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు, తెలంగాణ రాష్ట్రం పీఆర్‌సీ ఛైర్మన్‌కి గురువారం తమ సంఘం తరపున ప్రతిపాదనలు సమర్పించింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి జగదీశ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ నర్సిములు, కోశాధికారి కట్టా గిరిజారమణ శర్మ తదితరులు తమ సంఘం తరపున ప్రతిపాదనలను సమర్పించారు. మాస్టర్ స్కేల్‌ను 32 గ్రేడ్లుగా 84 సెగ్మెంట్లుగా కొనసాగించాలని, ప్రస్తుతం ఉన్న మాస్టర్ స్కేల్‌ను అలాగే కొనసాగిస్తూ 84 సెగ్మెంట్లను అనుసరించాల్సిందిగా కోరారు. వార్షిక వేతన పెంపుదలను కనీసంగా బేసిక్‌పేలో 3.5 శాతంగా కొనసాగించాలని, ప్రస్తుత వార్షిక వేతన పెంపుదల 3 శాతం కన్న తక్కువగా ఉందని.. కావున దానికి కనీసం 3.5 శాతానికి తక్కువ కాకుండా అనుమతిస్తూ అన్నిగ్రేడ్ల వారికి న్యాయం చేయాలని కోరారు. జులై 1, 2023న గల డీఏను బేసిక్ పేతో కలిసి నూతన స్కేళ్లను నిర్ణయించాలని, ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న 4 డీఏలను విడుదల చేయించాలని కోరారు. ఫిట్‌మెంట్‌ను కనీసం 40 శాతం ఉండేవిధంగా నిర్ణయించాలని నేతలు పీఆర్‌సీ ఛైర్మన్‌ని కోరారు. గత పీఆర్‌సీలో ఫిట్‌మెంట్‌లో అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. పీఆర్‌సీని జులై 1, 2023 నుంచే అమలు చేయాలని కోరారు. గ్రాట్యూటీని రూ. 30 లక్షలకు పెంచాలని కోరారు. టెట్ మినహాయించి ప్రస్తుతం 2010 కన్నా ముందు ఉద్యోగంలోకి ప్రవేశించిన వారికి పదోన్నతులలో అడ్డంకులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

**పండితుల అప్‌గ్రేడేషన్‌ను వేగవంతం చేయాలి**

పండితుల పోస్టులను పండితులకే కేటాయిస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో అలాగే గ్రేడ్-2 పండితులకు టెట్ నుంచి మినహాయింపు ఇస్తూ తీర్పులను ఇచ్చిన నేపథ్యంలో .. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్-2 భాషా పండితులకు ప్రభుత్వం కల్పించిన అప్‌గ్రేడేషన్‌కి, అలాగే పదోన్నతులకు అడ్డంకులు తొలగిపోయినందున వెంటనే ఎలక్షన కమిషన్ అనుమతి తీసుకొని ప్రత్యేక చొరవతో పదోన్నతుల షెడ్యూల్‌ను ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంకి సంఘం నేతలు గురువారం విజ్ఞప్తి చేశారు.

# ఇక వాహనాల నంబర్ ప్లేట్లపై టిజి

### కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త :** తెలంగాణలో వాహనాల నంబర్ ప్లేట్లకు టీఎస్‌కు బదులు టీజీగా ఉండాలంటూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే అప్పటి వరకు ఉన్న విధంగా కాకుండా వాహనాలకు టీజీ పేరును మార్చాలని నిర్ణయించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా, రాష్ట్ర కోడ్ టీజీ ఉండే విధంగా గెజిట్ నోటిఫికేషన్‌ను కేంద్రంలోని ఉపరితల రవాణా శాఖ నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. దీంతో ఇకపై వాహనాల నంబర్ ప్లేట్లపై టీఎస్ స్థానంలో టీజీ ఉండే విధంగా రిజిస్ట్రేషన్ చేయాలని తెలిపింది. కేంద్రం నోటిఫికేషన్ ప్రకారం సీరియల్ నంబర్ 29 ఎ టీఎస్ కింద రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కోసం వాహనాలపై రిజిస్ట్రేషన్ గుర్తు టీజీగా సవరించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

# ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులు చేపట్టాలి

### ముఖ్యమంత్రికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి విజ్ఞప్తి

### ఇసి అనుమతితో చేపడతామని

### హామీ ఇచ్చిన విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పాఠశాలల పునః ప్రారంభం కంటే ముందే విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి గురువారం వినతిపత్రం సమర్పించారు. అందుకు వెంటనే స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంతో చర్చించి నిర్దిష్టమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని సూచించి.. వెంటనే బుర్రా వెంకటేశంకి ఫోన్ చేసి చెప్పారు. సీఎం సూచన మేరకు ఎమ్మెల్సీ నర్సిరెడ్డితోపాటు యూఎస్‌పీసీ, జాక్టో నాయకులతో గురువారం మధ్యాహ్నం బుర్రా వెంకటేశం చర్చలు జరిపారని యూఎస్‌పీసీ, జాక్టో నేతలు తెలిపారు. 2010 ఆగస్టు 23కి పూర్వం నియామకమైన ఉపాధ్యాయులకు టెట్‌తో నిమిత్తం లేకుండా పదోన్నతులు ఇవ్వాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చినందున మరియు ప్రధానోపాధ్యాయులకు, పాఠశాల స్థాయి మారిన సందర్భంలో మాత్రమే టెట్ అవసరమైని ఎన్‌సీటీఈ వివరణ ఉత్తర్వులు ఇచ్చినందున పదోన్నతులకు గల ఆటంకాలన్నీ తొలగిపోవడంతో.. నిలిచిపోయిన ప్రక్రియను ప్రారంభించాలని కోరగా.. అందుకు అంగీకరించిన విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఎన్నికల సంఘం అనుమతి తీసుకొని బదలీ అయి రిలీవ్ కాకుండా ఉన్న ఉపాధ్యాయులను వెంటనే బదలీచోటకి పంపిస్తామని స్పష్టం చేశారు. మోడల్ స్కూల్స్, ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లో బదలీలు, పదోన్నతుల ప్రక్రియను స్కూల్స్ పునః ప్రారంభించేలోగా చేపడతామన్నారు. సీఎం సూచన మేరకు ఆయా శాఖల అధికారులతో మాట్లాడతానని తెలిపారు. పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్ నియామకం, ఉచిత విద్యుత్తుపై నిర్ణయం తీసుకుంటామన్నారు. పర్యవేక్షణాధాకారుల పదవుల భర్తీపై న్యాయ సలహాలు తీసుకొని ప్రత్యామ్నాయ వ్యవస్థను ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్టు తెలిపారని యూఎస్‌పీసీ, జాక్టో నేతలు తెలిపారు. యూఎస్‌పీసీ, జాక్టో నాయకులు జంగయ్య, అశోక్ కుమార్, లింగారెడ్డి, జి సదానందం గౌడ్, కె కృష్ణుడు, జాడి రాజన్న, బి కొండయ్య, ఎస్ హరికృష్ణ, చావ రవి, పి నాగిరెడ్డి, గీతాంజలి, లక్ష్మారెడ్డి తదితరులు చర్చల్లో పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించొద్దు

### తక్షణమే సమగ్ర కులగణన చేపట్టి కులాల లెక్కలు తేల్చాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్




సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్, శ్రీశైలం యాదవ్, కుల్కచర్ల శ్రీనివాస్ తదితరులు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తుదని రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసి కులసంఘాల జేఏసీ చైర్మన్ చిన్నశ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తన ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీమేరకు సమగ్ర కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుని అందుకు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మాణం చేశారని, అలాగే కులగణన చేపట్టడానికి ఇప్పటికే జీవో నెంబర్ 26ను విడుదల చేసి 150కోట్ల బడ్జెటనను కూడా విడుదల చేసిందని గుర్తుచేశారు. ఈలోపు లోక్‌సభ ఎన్నికలు రావడంతో కులగణ లెక్కలు సేకరించడానికి బ్రేక్‌పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు ముగిసినందున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకని కులగణన ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కులగణన చేపట్టిన తర్వాతనే గ్రామపంచాయితీ, మండల,మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని లేకుంటే బిసిలు రాజకీయంగా నష్టపోతారన్నారు. బిసిలు ఆర్థికంగా లేరనే నేపంతో గత అసెంబ్లీలో ఎన్నికలు నిన్నమొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిసిలకు టికెట్లు ఇవ్వలేదని కనీసం స్థానిక సంస్థల ఎన్నికల్లోనైనా బిసిలు పోటీ చేయడానికి అవకాశం రావాలంటే జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలకు వెళ్ళాలని కోరారు. ఈసమావేశంలో బిసిసంక్షేమసంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బిసి మహిళా సంఘం అధ్యక్షురాలు మణిమంజరి , బిసి జనసైన్యం అధ్యక్షులు సింగ నగేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎసిబికి చిక్కిన ముగ్గురు అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 16:** తెలంగాణ రాష్ట్రంలో అవినీతి అధికారుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులే... వారి రక్తాన్ని జలగల్లా పీలుస్తున్నారు. ఏ శాఖలో చూసినా అవినీతి మరకలు కనిపిస్తూనే ఉన్నాయి. గురువారం ఒక్కరోజే రాష్ట్రంలో ముగ్గురు అవినీతి అధికారులు ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబట్టారు. వ్యవసాయ శాఖ,విద్యుత్ శాఖకు చెందిన ముగ్గురు అధికారులను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలానికి చెందిన వ్యవసాయ శాఖ అధికారి అనిల్‌కుమార్ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. అగ్రో ఏజెన్సీ షాపు అనుమతి కోసం రూ.30వేలు వ్యవసాయ శాఖ అధికారి డిమాండ్ చేశాడు. బాధితుడు ఏసీబికి ఫిర్యాదు చేయడంతో రూ.30వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లికి చెందిన సూర్యనారాయణ అనే రైతు పొలంలో బోరుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు విద్యుత్ శాఖ ఉద్యోగి వేణు రూ.50వేలు డిమాండ్ చేశారు. తొలి విడతగా రూ.20వేలు లంచం తీసుకుంటూ ఓ లైన్‌మెన్ వేణు ఏసీబీకి చిక్కాడు. విద్యుత్ స్తంభాల ఏర్పాట్లు,వైర్లు లాగడం కోసం రైతును వేణు లంచం డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఎలక్ట్రికల్ ఏఈ శరత్‌కుమార్ రైతుకు ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసేందుకు రూ.లక్ష లంచం డిమాండ్ చేశారు. సరిహద్దు చెక్‌పోస్టు వద్ద ఆ మొత్తాన్ని తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# అయిజలో ఆటో బోల్తా

### పది మంది కూలీలకు గాయాలు

### బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే విజయుడు

**అయిజ, మే 16, ప్రభాతవార్త :** పట్టణ పరిధిలోని కట్ట కింద తిమ్మప్పస్వామి ఆలయ సమీపంలో సుమారు 30 మంది కూలీలతో వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడ్డ సంఘటన గురువారం జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు పదిమందికి తీవ్ర గాయాలు కాగా వారిని స్థానిక హాస్పిటల్‌కు తరలించారు. ఇందులో ఇద్దరు కూలీలు విష మంగా ఉండడంతో కర్నూలుకు తరలించారు. విషయం తెలుసు కున్న అలంపూరు ఎమ్మెల్యే విజయుడు కర్నూల్‌లోని ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. అలాగే నిబంధ నలు అతిక్రమించి కొందరు ఆటో డ్రైవర్లు సామర్థ్యానికి మించే కూలీలను ఆటోలో ఎక్కించుకోని ఈ ప్రమాదాలు గురవుతున్నారని ఈ ఘటన ద్వారా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

# పెరుగుతున్న అగ్రిస్టార్టప్‌లు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త :** వ్యవసాయం, అనుబంధ రంగాల్లో స్టార్టప్‌ల సంఖ్య భారీగా పెరిగిందని ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫ్ ఇండియాస్ అగ్రికల్చర్ నివేదిక వెల్లడించింది. వ్యవసాయ, దాని అనుబంధ రంగాల్లో గత తొమ్మిదేళ్లుగా స్టార్టప్‌ల సంఖ్యం 7 వేలకు పెరిగిందని అఖిల భారత రైతు సంఘాల సమాఖ్య విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో రాష్ట్రీయ కృషజ వికాస్ యోజన (ఆర్‌కేవీవై) కింద ఇన్నోవేషన్ అండ్ అగ్రి ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్‌ను 2018-19 నుండి అమలు చేస్తోంది. ఇన్నోవేషన్, అగ్రి ఎంట్రప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సమించడం ద్వారా ఆర్థిక సహకారం అందించడం దీని లక్ష్యంగా తెలిపింది. వేశ వ్యాప్తంగా స్టార్టప్‌ల ఇంక్యువేషన్ ప్రోగ్రామ్‌ను అమలు చేయడం కోసం డిపార్ట్‌మెంట్ ద్వారా ఐదు నాలెడ్జ్‌పార్టనర్‌లు (కేపీలు) 24 ఆర్‌కేవీవై-అగ్రిబిజినెస్ ఇంక్యుబేటర్‌లు (ఆర్‌ఎబిఐ) ఏర్పాటయ్యాయి. దశాబ్దకాలంగా రైతుల కోసం కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను నివేదికలో ప్రశంసించింది. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, మహిళా రైతుల సాధికారత, మౌలిక సదుపాయలను పెంపొందించడం, సేవలను డిజటలైజ్ చేయడం వరకూ పలు కార్యక్రమాలు జరిగాయని పేర్కొంది.

# మల్కాజిగిరిలో బిజెపి కార్పొరేటర్ శ్రవణ్ కిడ్నాప్ కలకలం



కార్పొరేటర్ శ్రవణ్(ఫైల్)

**హైదరాబాద్ (మల్కాజిగిరి), మే 16, ప్రభాతవార్త :** మల్కాజిగిరి మల్కాజిగిరి బిజెపి కార్పొరేటర్ వి.శ్రవణ్ కిడ్నాప్ కలకలం మల్కాజిగిరిలో గురువారం సాయంత్రం తీవ్ర సంచలనం సంచలనం రేపింది. కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఆర్‌కెనగర్‌లోని ఆయన కార్యాలయంలోకి వెళ్లి ఆయనను బయట ఉన్న కారులోకి పిలిపించుకుని అందులో ఎక్కించుకొని వెళ్లినట్లు సిసి ఫుటేజ్‌లలో కనిపిస్తుంది. కిడ్నాప్ సమాచారం తెలవడంతో కార్పొరేటర్ శ్రవణ్ కుటుంబ సభ్యులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మల్కాజిగిరిలో కార్పొరేటర్‌గా, బిజెపి పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ, అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తున్న శ్రవన్‌ను కిడ్నాప్ చేయడం పట్ల బిజెపి నాయకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మరోవైపు పోలీసులే మఫ్టీలో వచ్చి కిడ్నాప్ చేసి ఉంటారని కుటుంబ సభ్యులు, బిజెపి నాయకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాగా పది మంది సివిల్ దుస్తులలో ఉన్న వ్యక్తులు బలవంతంగా కారులో ఎక్కించుకొని తీసుకెళ్లినట్లు సిసి పోటీలలో కనిపిస్తుంది. ఈ మేరకు కుటుంబ సభ్యులు మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మల్కాజిగిరిలో పలు ప్రజా సమస్యలపై అధికారులను ఎప్పటికప్పుడు నిలదీస్తూ పలు కేసులలో ఉన్న సందర్భాలున్నాయి. గతంలో పాత కేసులు ఉండటంవల్ల పోలీసులే కిడ్నాప్ చేసుంటారని పేర్కొంటున్నారు. బిజెపి పార్టీ ప్రజా సమస్యలపై నగరంలో ఎప్పుడు ధర్నాలు నిర్వహించిన కార్పొరేటర్ శ్రవణ్ కార్యక్రమాల్లో ఎంతో చురుగ్గా పాల్గొంటారు. నగరంలో జిహెచ్ఎంసి పరిధిలో పలు సమస్యలపై పాలకమండలిలో కూడా అధికారులను నిలదీసేవాడు. ఉద్యమాలు, ఆందోళనలు చేసి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నాడు.
నగరంలో ఉద్యమాలు చేసిన సమయంలో ప్రజా సమస్యలపై పోరాడిన సమయంలో పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేసిన సంఘటనలు కూడా ఉండడంతో పాత కేసులలో పోలీసులే తీసుకువెళ్లి ఉంటారని పలువురు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా మల్కాజిగిరి కార్పొరేటర్ కిడ్నాప్ తీవ్ర కలకలం లేపింది. పోలీసులు వెంటనే విచారణ జరిపి కార్పొరేటర్‌ను విడిపించాలని కుటుంబ సభ్యులు, బిజెపి నాయకులు పేర్కొంటున్నారు. కిడ్నాప్ సమాచారం తెలపకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని బిజెపి నాయకులు, కార్యకర్తలు పేర్కొంటున్నారు. మల్కాజిగిరిలో బిజెపి కార్పొరేటర్లు, నగర నాయకులు, సీనియర్ నాయకులు, కార్పొరేటర్ కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

### విద్యుత్ కొనుగోళ్లు, థర్మల్ పవర్‌ప్లాంట్ల నిర్మాణంపై ..

# జ్యుడీషియల్ ఎంక్వైరీ వేగవంతం

### సాక్ష్యాలు ఉంటే అందించాలని ప్రకటించిన కమిటీ

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త :** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లు, థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంలో అక్రమాలు, అవకతవకలపై విచారణకు నియమించిన జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి కమిటీ తన విచారణను వేగవంతం చేసింది. ప్రధానంగా ఛత్తీస్‌గఢ్‌తో రాష్ట్రానికి విద్యుత్ సరఫరా చేసేందుకు చేసుకున్న ఒప్పందాల్లో అవకతవకలు జరిగాయని, అలాగే యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణంలో కూడా అవినీతి జరిగిందనే దానిపై ఈ కమిటీ విచారణ చేపట్టింది. ఈ అవకతవకలు, అవినీతి అక్రమాలను గూర్చి వివరాలు, సాక్ష్యాలు ఎవరికైడనా తెలిసి ఉన్నట్లయితే అటువంటి వారు పది రోజుల్లో తమకు సమర్పించాలని గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. 2014లో బహిరంగ పోటీ బిడ్డింగ్ ప్రక్రియను అమలు చేయకుండా నామినేషన్ ప్రాతిపదికన ఛత్తీస్‌గఢ్‌తో తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల మధ్య కుదురిన ఒప్పందం, ఇందులో అప్పటి ప్రభుత్వ నిర్ణయాలు, తదుపరి పరిణామాలుపై సమాచారాన్ని తెలియచేయాలని పేర్కొంది. అలాగే భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో సూపర్ క్రిటికల్ టెక్నాలజీ కాకుండా సూపర్ సబ్ క్రిటికల్ టెక్నాలజీని వినియోగించడం సహా రెండేళ్లలో పూర్తి కావాల్సిన నిర్మాణానికి 7 ఏళ్ల పాటు సమయం తీసుకోవడంపై వివరాలు కోరింది.

# కేజ్రీవాల్ ఎప్పుడు లొంగిపోవాలో ఉత్తర్వుల్లోనే స్పష్టత ఇచ్చాం

## విచారణ వాదనలపై సుప్రీం న్యాయమూర్తులు వెల్లడి



**న్యూఢిల్లీ, మే 16:** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ ఇవ్వడంలో ఎలాంటి మినహాయింపు లేదని సుప్రీంకోర్టు గురువారం తెలిపింది. ఈతీర్పుపై విశ్లేషణను స్వాగతిస్తామని వెల్లడించింది. ప్రజలుతనకు ఓటేస్తే జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లాల్సిన అవసరం ఉండదని కేజ్రీవాల్ తన ప్రసంగాల్లో పేర్కొన్నారంటూ ఈడీ తరపున వాదిస్తున్న సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా కోర్టుకు వెల్లడించారు. ఆయన ఆ మాట ఎలా అంటారని అభ్యంతరం వ్యక్తం చేసారు. మరోవైపు ఢిల్లీ సీఎంకు బెయిల్‌రావడంపూఐ కేంద్రంలోని ఒక సీనియర్‌మంత్రి చేసిన వ్యాఖ్యలను ఆయన తరపు న్యాయవాది అభిషేక్‌మను సింఘ్వి ప్రస్తావించారు. ఇరుపక్షాల వాదనలపై కోర్టు స్పందిస్తూ ఈతీర్పుపై విమర్శలను స్వాగతిస్తు న్నామని ఆయన ఎప్పుడు లొంగిపోవాలో మా ఆదేశాల్లో స్పష్టంగా ఉందని ఇది సర్వోన్నత న్యాయస్థానం ఆదేశం అన్నారు. చట్టపాలనదీని ఆధారంగానే ఉంటుందని, మేం ఎవరికీ మినహాయింపు ఇవ్వలేదని అదంతా ఆయన ఊహేనని దానిపై మేంఏం మాట్లాడటానికి ఏమీలేదనిఅన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆప్ విజయం సాధిస్తే తానుమళ్లీజైలుకువెళ్లాల్సిన అవసరం రాదని కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలపై అమిత్‌షా మండిపడ్డారు.

కేజ్రీవాల్‌చేసిన వ్యాఖ్యలు సుప్రీంకోర్టును ధిక్కరించడమే అవుతుందన్నారు. ఏదైన కేసులో దోషులుగా ఉన్నవారు ఎన్నికల్లో విజయం సాధిస్తే దోషులుగా తేలినవారిని న్యాయస్థానం జైలుకు పంపదనిచెప్పేందుకు ఆయన ప్రయత్నిస్తు న్నారని, బెయిల్‌ను ఎలా ఉపయోగించుకుం టున్నారో మధ్యంతర బెయిల్ ఇచ్చిన న్యాయమూర్తులూలోచించాలని షా అన్నారు. అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు అసాధారణంగా కనిపిస్తున్నదన్నారు.

# రైతుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం

## బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్



**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు సంబంధించిన అనేక విషయాల్లో పూర్తిగా నిర్లక్ష్యంగా వహిస్తుందని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ మండిపడ్డారు. రైతుల కడగండ్లను పట్టించుకునే స్థితిలో లేరని, ఎన్నికల కంటే ముందు రైతులకు తన మాటలతో మభ్యపెట్టి, వియం సాధించి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతుల సమస్యలను పూర్తిగా గాలికొదిలేసిందన్నారు. రాష్ట్రంలో పంట విస్తీర్ణం, దిగుబడి గణనీయంగా తగ్గిందని, వ్యవసాయానికి కరెంటు కోతలు పెరిగాయన్నారు. కాల్వలకు నీళ్లు అందని పరిస్థితి నెలకొందన్నారు. అనావృష్టిలో అకాల వర్షాలతో పంటనష్టం జరిగితే ప్రభుత్వం మొక్కబడిగా పరిహారం చెల్లిస్తామని ప్రకటించింది, రెండుసార్లు రైతులను మోసం చేసిందన్నారు. వరికోతలు కోసి ధాన్యం కుప్పలుగా పేరుకుపోతే, కొనుగోలు చేయకుండ ఇబ్బంది పెడతోందన్నారు. మరోవైపు ధాన్యం కొనుగోలు చేస్తుందని రైతులు ఎదురుచూస్తుంటే ఇంకా రాష్ట్రంలోని చాలా మండలాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు రైతులకు వరి ధాన్యానికి మద్దతు ధరతోపాటు రూ.500ల బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తామని గొప్పలు చెప్పారన్నారు. ఆ హామీ అమలుకు నోచుకోలేదన్నారు. ఆ హామి అమలుకు ఓచుకోలేదన్నారు. లక్ష రూపాయల మేరకు రైతు రుణమాఫీ చేసేందుకు కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లు తాత్సారం చేసిందన్నారు. ఇప్పటికే ఆ రుణమాఫీ కాక అనేక మంది రైతుల పాసుపుస్తకాలు తనఖాపై బ్యాంకుల్లో ఉన్నాయన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఓట్లు దండుకునేందుకు హామీల మీద హామీలు ఇచ్చింది. రూ.2లక్షలు మాఫీ చేస్తామని గొప్పలు చెప్పారని, మాఫీ చేయనేలేదని, రైతుబంధు విషయంలోనూ జాప్యం చేస్తూనే ఉన్నారన్నారు. రైతు కార్పోరేషన్ అంటూ మళ్లీ కొంత్తగా మాటలు చెబుతున్నారన్నారు. ఒకవైపు ఎఫ్ఆర్‌బిఎం పరిమితి దాటిందన్నారు. ఇప్పుడు కార్పోరేషన్‌కు రుణం దక్కాలలంటే బడ్జెటేతర రుణం కావాలి అన్నారు. అయితే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతు రుణమాఫీ ఏ విధంగా చేయగలుతారనే విషయాన్ని స్పష్టం చేయకుండా, తాత్సారం చేస్తూ రైతులకు శాశ్వతంగా రుణగస్తులను చేస్తోందన్నారు.

రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను రోజురోజుకు నీరుగార్చుతోందన్నారు. ఉచిత విద్యుత్ అమలు చేయడంలో దారుణంగా వైఫలంగా చెదిందన్నారు. రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని అచల పక్ష సమావేశంలో పాటు రైతు సంఘాల ప్రతినిధులతో యుద్ధ ప్రాతిపదికన అచలపక్షం సమావేశం ఏర్పాటు చేసి, రైతు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బిజెపిని నిరోధించేందుకు ఓటుకు నోటు కేసులో రేవంత్‌రెడ్డిని కాపాడారు. నేడు మళ్లీ బిజెపిని నిరోదించేందుకు గెలుపును అడ్డుకునేందుకు ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్‌ను కాపాడేందుకు ప్రచారం వ్యవహారంలో అభ్యర్తులు ఎంపికలతో బట్టబయటలైందన్నారు. వారు ఎన్ని రకాలుగా కుట్రలు పన్నినా, నా కపట నాటకాలు ఆడినా రాష్ట్రంలో బిజెపి గెలుపును ఆపలేరు అన్నారు. పార్లమెంటు ఎన్నికల ఫలితాలు ఖచ్చితంగా తెలంగాణ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చబోతున్నాయని భావిస్తున్నట్లు ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ తెలిపారు.

# కోట చేరే రాజు ఎవరో?



## పోటెత్తిన ఓటు దేనికి సంకేతం!

## అర్ధరాత్రి దాకా ఓటింగ్ సరికొత్త రికార్డు

## తెలంగాణ జిల్లాల నుంచి వెల్లువలా వచ్చిన ఓటర్లు



**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల పోలింగ్ రికార్డు స్థాయిలో జరిగింది. అర్థరాత్రి రెండు గంటల వరకు పోలింగ్ కొనసాగిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసు కోవచ్చు. దర్శిలో ఏకంగా 90.91 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. అనకాపల్లి, అనంతపురం, నంద్యాల, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, చిత్తూరు, కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదా వరి, ఏలూరు, కృష్ణ, సత్యసాయి జిల్లాలో 80 నుంచి 87 శాతం వరకు పోలింగ్ జరిగింది. ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం అయితే తెల్లవారు జామున ఆరుగంటల నుంచి కేంద్రాల వద్ద క్యూలు ఏర్పడ్డాయి. గిరిజన ప్రాంతాల్లో ఐదు నుంచి పది కిలోమీటర్లు నడిచివెళ్లి మరీ ఓట్లు వేశారు. ఇక హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి ఓటర్లు వెల్లవలా తరలివెళ్లారు. ఎక్కడ చూసినా పండుగ సందడి కనిపిం చింది. ఓటర్లు కసిగా మరీ ఓట్లు వేశారన్న విషయం పోలింగ్ శాతాన్ని బట్టి అర్థం చేసుకో వచ్చు. అయితే ఈ ఓట్లు ఎవరికి పడ్డాయన్న విషయంలో భిన్నమైన వాదనలు కొనసాగుతు న్నాయి. ప్రధాన రాజకీయ పక్షాలైన వైసీపీ, తెలుగుదేశం, బిజెపి, జనసేన, కాంగ్రెస్ పార్టీలు ఎవరికి తమకు అనుకూలంగా పోలింగ్ జరిగిందని అంచనాలు వేసుకుంటున్నారు. జగన్ అమలుచేసిన సంక్షేమ పథకాలకు ఓట ర్లు ఆకర్శితులై పోలింగ్‌లో పాల్గొన్నా రని అధికారపార్టీకి చెందిన నేతలు, ఆ పార్టీఅభిమానులు పేర్కొంటున్నారు. అభివృద్ధి కొరవడిందని, ఆరాచకం పెరిగిందని అధికార పార్టీకి చరమగీతం పాడేందుకు వెల్లువలా ఓటర్లు తరలివచ్చారని ప్రతిపక్షాలు భావిస్తున్నాయి. అయితే ఓటర్లు మాత్రం ఎవరి పక్షాన నిలబడ్డారన్న విషయం తెలియకుండా గుంబనంగా పోలింగ్‌లో పాల్గొన్నారు, జగన్ పథకాల వల్ల ఎక్కువగా దిగువ స్థాయి, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం కలిగింది. విద్యాదీవెన వంటి పథకాల ప్రభావంతో ప్రభుత్వ పాఠశాలలకు అడ్మిషన్లు పోటెత్తాయి. వివిధ వృత్తిపనివారికి ప్రభుత్వం నుంచి నేరుగా డబ్బు వారి ఖాతాల్లో జమ అయ్యింది. ఈ పథకాల అమలుకు అధికార పార్టీ పెద్ద మొత్తంలో అప్పులు తీసుకువచ్చి కొనసాగించింది. ముఖ్యం గా వాలంటీర్ల వ్యవస్థతో 40 శాతం ప్రభుత్వ పాలన సాధారణ ప్రజల ఇంటి గుమ్మానికి వచ్చి చేరింది. దైనందిన పనులను వదిలిపెట్టి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే సామాన్యులు ఇంటిపట్టునే ఉండి వాలంటీర్ల సహకారంతో ప్రయోజనాలు పొందారు. దాదాపుగా ప్రతి కుటుంబానికి ఏదో ఒక పథకం ద్వారా లబ్ది జరిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తే మెజారిటీ కుటుంబాలు తమకు ప్రభుత్వ పథకాల వల్ల ఎంతో ప్రయోజనం కలిగిందని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో జగన్మోహన్‌రెడ్డి సభలకు ప్రజలు వెల్లువెత్తారు. ముఖ్యంగా ప్రకాశం జిల్లా మేదరమెట్టలో ఏర్పాటుచేసి సభకు రికార్డు స్థాయిలో ప్రజలు హాజరయ్యారు. సభా ప్రాంగణంలోకి చేరుకునే పరిస్థితి లేకపోవడంతో చెన్నయ్ - కలకత్తా హైవేపై సుమారు నాలుగైదు కిలోమీటర్ల మేర లక్షలాది మంది ప్రజలు నిలబడి పోవలసి వచ్చింది. ఇక ఈ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోకుండా చూసే ఉద్దేశ్యంతో తెలుగుదేశం, జనసేన, బిజేపీలు కూటమిగా ఏర్పడి రంగంలో దిగాయి. చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, పురందేశ్వరి విరామం లేకుండా ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. యువతకు ఉద్యోగాలు రాకపోవడం, అభివృద్ధి కొరవడటం, రాజధాని ఏర్పాటుచేయలేకపోవడం, నాసిరకం మద్యం ఏరులై పారడం, ఇసుక మాఫియా ఆగడాలు పెరిగిపోవడం, రోడ్డు ఛిద్రమైపోవడం వంటి సమస్యలను ప్రధాన అజెండాగా ప్రజల వద్దకు వెళ్లారు. ఎన్నికల ముందు చంద్రబాబు అరెస్ట్ కావడంతో ప్రజల్లో సానుభూతి కొంత అనుకూలంగా మారిందని అంచనాలు వేశారు. అదేవిధంగా ల్యాండ్ టైటిలింగ్ చట్టం కొంత అధికారపార్టీకి వ్యతిరేక పవనాలు వీచేలా చేసింది. తమ భూములకు సంబంధించిన ఒరిజనల్ డాక్యుమెంట్లు ఇవ్వకుండా ప్రభుత్వం తన వద్ద పెట్టుకుని బ్యాంకుల నుంచి రుణాలు పొందుతుందని ప్రతిపక్షాలు హోరెత్తించాయి. దీనితో మధ్యతరగతి, సంపన్న వర్గాలు తీవ్ర ఆందోళనకు గురయ్యాయి. అదేవిధంగా రైతులపై కూడా ఈ ప్రభావం చూపించింది. ఈ వర్గాలు అధికారపార్టీకి వ్యతిరేకంగా ఓటింగ్ చేశారని ప్రచారం జరుగుతోంది. ఇక పోలింగ్ నాడు ఓటింగ్ సరళిని పరిశీలిస్తే ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు దిగువ స్థాయి కుటుంబాలు, మహిళలు ఎక్కువగా పాల్గొన్నారు. వీరిలో అధిక శాతం మంది ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా డబ్బు వారి ఖాతాల్లో జమ అయి లబ్ది పొందిన ఉన్నారు. ఇక మధ్యాహ్నం నుంచి ఒక్కసారిగా పెరిగిన ఓటింగ్‌లో ఎక్కువ మంది అధికార పార్టీకి వ్యతిరేకంగా ఓటింగ్ చేశారని అంచనాలు వేస్తున్నారు. అదేవిధంగా రాష్ట్రేతర ప్రాంతల నుంచి, విదేశాల నుంచి వచ్చిన వారిలో మెజారిటీ ఓటర్లు ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఓటింగ్‌లో పాల్గొన్నారని భావిస్తున్నారు. మధ్యా హ్నం వరకు 30 నుంచి 35 శాతం ఓటింగ్ జరిగితే ఆ తరువాత ఒక్కసారిగా పోలింగ్ సరళి పెరుగుతూ వచ్చింది. ఆరు గంటలు దాటిన తరువాత 3,500 కేంద్రాల్లో ఓటింగ్ జరిగిందంటే ఆ ప్రభావం ఏమేరకు చూపుతుందో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల పోలింగ్ వరకు వేసుకున్న అంచనాలు పోలింగ్ తరువాత తారు మారు అయ్యాయి. వెల్లువెత్తిన సైలెంట్ ఓటింగ్ ఎవరికిపట్టం కడుతుందో, ఎవరిని ముంచుతుం దో అన్న విషయంపై చర్చ జోరుగా సాగుతోంది.

# రైతులకు ఆరు గ్యారంటీల పేరుతో ఆరు మోసాలు

## కాంగ్రెస్ ప్రభుత్వంపై బిజెపి సీనియర్ నేత, మాజీ ఎంపి డా.బూర నర్సయ్యగౌడ్ ధ్వజం



గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ సీనియర్ నేత బూర నర్సయ్యగౌడ్

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఆరుగ్యారెంటీల పేరుతో ఆరు మోసాలు చేసిందని బిజెపి సీనియర్ నేత, మాజీ ఎంపి బూర న్సయ్యగౌడ్ మండిపడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఎంతో ఆర్భాటంగా ఆరు గ్యారెంటీల పేరుతో అనేక హామీలు, వరాలు ఇచ్చిందన్నారు. రైతులకు రూ.2లక్షల రుణహాఫీ చేస్తామని వాగ్దానం చేశారు, ఇవ్వకుండా రైతులకు ద్రోహం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 చొప్పున ఇస్తామని చెప్పి ఇచ్చింది లేదన్నారు. రైతు భరోసా కింద ప్రతి యేటా రైతులకు, కౌలు రైతులకు రూ.15000 చొప్పున ఇస్తామన్నారు. ఇంత వరకు ఇవ్వలేదన్నారు. రైతు కూలీలకు భరోసా ప్రతియేటా రూ.12000 ఇస్తామని గొప్పలు చెప్పారు, అమలు చేసింది లేదన్నారు. ఫసల్ భీమా యోజనతో పంటనష్టం పరిహారం అందిస్తామని మభ్యపెట్టారు. అధికారంలోకి వచ్చిన తరువాత బాధిత రైతులకు పట్టించుకున్న పాపానపోలేదన్నారు. డిసెంబరు 9న తేదిన ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ అన్నారు. ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ క్వింటాకు రూ.500 బోనస్ చెల్లిస్తామని చెప్పి, చెల్లించకుండా మోసం చేశారన్నారు. రైతు భరోసా పేరుతో ఎకరానికి 10 నుంచి 15వేల వరకు పరిహారం అందిస్తామంటూ ప్రకటించారన్నారు. ప్రతి యేటా రైతులకు, కౌలు రైతులకు రూ.15000, వ్యవసాయ కూలీలకు భరోసాగా ప్రతియేటా రూ.12000 అందిస్తామన్నారు. రైతు కూలీలకు ఆదుకుంటామని ఉత్తర కుమారుడి ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చాక మోసం చేశారన్నారు. ఫసల్ భీమా యజన అమలు చేసి నష్టపోయిన ప్రతి ఎకరాకు నష్టపోయిన ప్రతి ఎకరాకు నష్టపరిహారం రూ.25వేలు అందిస్తామని చెప్పి ఆదుకోకుండా మోసం చేశారన్నారు.

రాష్ట్రంలో వానాకాలామైన, యాసంగి అయినా దొడ్డు వడ్లే ఎక్కువ సాగు అవుతాయని, సన్నవడ్లు సాగు తక్కువ ఉంటుందన్నారు. కాంగ్రెస్ అభయహస్తం అనేది భస్మాసుర హస్తంగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన అన్ని హాఈలు నెరవేర్చకపోతే, ఆ పార్టీని రైతులే సమాధి చేస్తారని హెచ్చరిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను ఆ పార్టీ మెడలు వంచి నెరవేర్చేలా పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో ఖచ్చితంగా గెలిచి తీరుతామన్న ధీమాను వ్యక్తం చేశారు.

# పిడుగు పడి ఒకరి మృతి

## మరొకరి పరిస్థితి విషమం

**కడ్తాల్, మే 16, ప్రభాతవార్త :** పసునురి ప్రవీణ్ (30) అతని మామ నాలుగోజు జంగయ్య (59) ఇద్దరు కలిసి కడ్తాల్ నుండి సాయంత్రం 6 గం.లకు పనులు ముగించుకుని ఒకే బైక్‌పై వెళుతుండగా వర్షానికి వాసుదేవ్‌పూర్ బస్టాండ్ దగ్గర నిలబడగా అక్కడ పిడుగు పడి ప్రవీణ్ అక్కడికక్కడే చనిపోయాడు. మరికరి పరిస్థితి విషమంగా ఉండడంతో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు కడ్తాల్ ఇన్స్‌పెక్టర్ శివప్రసాద్ తెలిపారు ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



# టిష్యూపేపర్‌పై 'బాంబ్' నోట్ ..

## విమానంలో కలకలం!

**న్యూఢిల్లీ, మే 16:** బయల్దేరేందుకు సిద్ధంగా ఉన్న ఓ విమానంలో 'బాంబ్' రాసి ఉన్న టిష్యూ పేపర్ లభ్యం కావడం కలకలం రేపింది. దీంతో సిబ్బంది, ప్రయాణికులు భయాందో ళనకు గురయ్యారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గుజరాత్‌లోని వడోదరకు వెళ్లేందుకు ఎయిర్ ఇండియా విమానం సిద్ధమైంది. అంతలోనే ఒదులోని వాష్ రూంలో 'బాంబ్' అని రాసిఉన్న ఓ టిష్యూపేపర్ విమాన సిబ్బంది కంటపడింది.

దీంతో అప్రమత్తమైన వెంటనే ప్రయాణికులందరినీ కిందికి దించేశారు. సీఐఎస్‌ఎఫ్‌తోపాటు డిల్లీ పోలీసులకు సమాచారం అందించారు. ఈ క్రమంలో రంగంలోదిగిన భద్రతా సిబ్బంది విమానంలో క్షుణ్ణంగా తనిఖీ చేపట్టారు. అయితే, అనుమానస్పద వస్తువులేవీ లభ్యం కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. 'ప్రయాణికులందరినీ సురక్షితంగా కిందికి దించేశాం. భద్రతా సంస్థలు పూర్తి స్థాయిలో తనిఖీలు చేపట్టాయి. ఊహించని ఈ అంతరాయం వల్ల ప్రయాణికులకు కలిగే అసౌకర్యాన్ని తగ్గించేందుకు కృషి చేశాం. వారికి వసతి సౌకర్యం కల్పించాం. వారితోపాటు సిబ్బంది భద్రతకు కట్టుబడి ఉన్నాం' అని ఎయిర్ ఇండియా ఓ ప్రకటనలో తెలిపింది.

అనంతరం ప్రత్యేక విమానంలో ప్రయాణికులు వడోదరాకు బయల్దేరినట్టు వెల్లడించింది.

# ఇప్పటికీ అవే సులువైన పాస్‌కోడ్‌లు

## అందుకే ఈజీగా హ్యాకింగ్

**న్యూఢిల్లీ, మే 16:** సైబర్ దాడులు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలోప్రభుత్వం ఎంత కఠిన కార్యాచరణ అమలుచేస్తున్నా హ్యాకర్లు మాత్రం విజృంభిస్తున్నారు. ఇందు కారణం ఇప్పటికీ అనేకమంది కస్టమర్లు తేలికపాటి పిన్‌లను ఏర్పాటుచేసుకోవడంవల్లనే హ్యాక్ చేయగలుగు తున్నారని సైబర్ నిపుణులు చెపుతున్నారు. చెక్‌పాయింట్‌స ఆఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ఇదే అంశాన్ని తన నివేదికలో వెల్లడించింది. కఠినమైన పిన్ పెట్టుకోకపోతే సులువుగా హ్యాకింగ్‌చేస్తారని హెచ్చరించింది. పాస్‌వర్డ్ మర్చిపోకుండా ఉండాలని చాలామంది సులభంగా ఉండే పిన్‌ను ఎంచుకుంటారు. 1234, లేదా 0000 వంటివి లేదా పుట్టినతేదీ, ఫోన్ నెంబరు ఇలా సులువుగా లభించే వ్యక్తిగత సమాచారంతో పెడుతుంటారు. సుమారు 34 లక్షల అకౌంట్లకు అత్యంత సాధారణమైన పిన్‌లే ఉన్నట్లుసైబర్ సెక్యూరిటీ తాజాగా చేపట్టిన అధ్యయనంలో వెల్లడయింది. అందులో చాలా మంది 1234, 1111, 0000, 1212, 7777, 4444, 2222 వంటినంబర్లనే విని యో గిస్తు న్నారు. ఇక తక్కువ మంది 8557, 8438, 9539, 7063, 6827, 0859, 6793, 8093 వంటి నంబర్లు వినియోగి స్తున్నట్లు తేలింది. పటిష్టమైన పిన్‌ను పెట్టు కోవాలని చాలాకాలంనుంచి టెక్ నిపుణులు సూచిస్తున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని స్వయంగా తమకే అటువంటి అనుభవం ఎదురయేనయవరకూ ఈ తరహా ప్రమాదాలను తక్కువగా అంచనా వేస్తున్నారని ఇఎస్ఇటి సైబర్‌టెక్ నిపుణుడు జెకెమూర్ అన్నారు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా పాస్‌కోడ్‌లు సులువుగా హ్యాక్ అవు తున్నారని, అందుకే అదనపు భద్రతకోసం పాస్‌వర్డ్‌మేనేజర్ లను ఉపయోగించాలని మూర్ సూచించారు.



# తవ్వకాలా! అక్రమాలా?

- ఎపిలో 'ఇసుక వ్యవహారం'పై సుప్రీం ఆగ్రహం
- వెంటనే ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు ఆదేశం
- అక్రమాలపై ఫిర్యాదుకు ట్రోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు
- ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి..
- రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు అక్కర్లేదు
- నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు పెట్టండి: సుప్రీం

**విజయవాడ, మే 16, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పర్యావరణ అనుమతులు లేకుండా జరుపుతున్న ఇసుక తవ్వకాల నియంత్రణకు భారత అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో కమిటీలను ఏర్పాటుచేయాలని ఆదేశించింది. టోల్‌ఫ్రీ నెంబరు, ఈ మెయిల్ ఏర్పాటుచేసి విస్తృతంగా ప్రచారం చేయాలని పేర్కొంది. నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవవాలని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించింది, ఫిర్యాదుల స్వీకరణకు, పరిష్కారానికి పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేసింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో తనిఖీలు జరపాలని, అక్రమ ఇసుక తవ్వకాలు కొనసాగుతున్నాయా లేదా అన్న విషయంలో నివేదికలు తయారుచేయాలని పేర్కొంది. కేంద్ర అధికారులు సందర్శించే వివరాలను, సమాచారాన్ని రాష్ట్ర అధికారులకు చెప్పాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించింది. గురు వారం అక్రమ ఇసుక తవ్వకాలపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. సుప్రీంకోర్టు చెప్పిన తరువాత కూడా ఇసుక తవ్వకాలకు యంత్రాలు వాడారని కేంద్ర పర్యావరణశాఖ తరపు న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలిపారు. దాంతో దేశ సర్వోన్నత న్యాయస్దానం తీవ్రంగా స్పందించింది. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చర్యలకు వెనుకాడవద్దని ఆదేశించింది. ఎన్జీటీ తీర్పులోని ప్రతి అంశాన్ని తప్పక పాటించాలి. కేంద్ర అధికారులు గుర్తించిన మైనింగ్ వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల న్నారు. ఆయా ప్రదేశాలను జిల్లా కలెక్టర్లు తనిఖీ చేయాలి. ఉల్లంఘనలపై కేసులు నమోదు చేసి క్రిమినల్ చర్యలు చేపట్టాలన్నారు. జూన్ 9లోపు ఆదేశాల అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అపిడవిట్ సమర్పించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇసుక అక్రమ తవ్వకాలపై వచ్చిన ఫిర్యాదులపై చర్య తీసుకుంటామని వివరించిన రాష్ట్ర ప్రభుత్వ అవిడవిట్‌ను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు. రెండు మూడు రోజుల్లో తనిఖీలకు సంబంధించిన వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రధాన ప్రతివాదిగా ఉన్న దండా నాగేంద్ర కుమార్‌కు సమాచారం ఇవ్వాలని ఆదేశించింది. తమ అదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే కోర్టు ధిక్కార చర్యలను తీసుకుంటామని హెచ్చరించింది. కమిటీలోని అధికారులు సుప్రీంకోర్టు ఇచ్ని మార్గదర్శకాలను గుర్తెరిగి విధులు నిర్వహించాలని జస్టిస్ అభయ్, ఎస్. ఓఖా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. కాగా ఆంధ్రప్రదేశ్‌లో ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు సాగిస్తున్నట్లు కేంద్ర అటవీ, పర్యావరణశాఖ సుప్రీంకోర్టుకు మధ్యంతర నివేదిక సమర్పించింది. పదివేల కోట్ల రూపాయలకు పైగా ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా జరిగిందని ప్రతివాది దండా నాగేంద్రకుమార్ తరపు న్యాయవాది సిద్దార్థ లూథ్రా సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అక్రమ ఇసుక తవ్వకాలకు సంబంధించిన ఫోటోలు, ఇతర ఆధారాలను ధర్మాసనానికి సమర్పించారు. జీపీఎస్ మ్యాపింగ్ కెమెరా ద్వారా సేకరించిన ఆధారాలతో పాటు మీడియాలో వచ్చిన కథనాలను కూడా పొందుపరిచారు. ఇసుక అక్రమాలకు పాల్పడే వారితో రాష్ట్ర ప్రభుత్వం చేతులు కలిపి అడ్డగోలు తవ్వకాలకు అవకాశం కల్పించిందని న్యాయవాది సిద్దార్థ లూథ్రా సుప్రీంకోర్టుకు తెలిపారు. అనంతరం తదుపరి విచారణ జూలై 15కి వాయిదా వేసింది. రాష్ట్రంలో ఇప్పటికే పర్యావరణ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరపకూడదని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తమ ఆదేశాల అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివరణ కోరింది.

# 'బుక్కా ఫకీర్' టీజర్ విడుదల!

యుక్తా ఆర్ట్ పతాకంపై అనిల్, నందిని, హీరో హీరోయిన్లుగా అనిల్ వాటుపల్లి స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బుక్కఫకీర్' పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూన్ నెలలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ టీజర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత అనిల్ వాటుపల్లి మాట్లాడుతూ ఇదొక డిఫరెంట్ యాక్షన్ ఎంటర్‌టైన్. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుంది. అన్ని



హంగులతో జూన్ నెలలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాము' అన్నారు. అనిల్ నందిని, త్రివేణి, స్వాతి, చిత్రం శ్రీను, వెంకీ రామచంద్ర, రాజేంద్ర, లోబో తదితరులు నటించిన ఈ చిత్రానికి కెమెరా: ఎమ్.ఎస్ కిరణ్ కుమార్ పబ్లిసిటీ డిజైనర్: వంశీ కిరణ్, పి.ఆర్ఓ: ఓ.బి.వీరబాబు, కో ప్రొడ్యూసర్స్: కె.పవన్ కుమార్, పొడ్యుసర్ అండ్ వాటుపల్లి అనిల్.

# థియేటర్లు బంద్ చేయాలనుకోవడం కరెక్ట్ కాదు: నట్టికుమార్



'తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ఉన్నట్లుండి శుక్రవారం నుంచి సినిమా థియేటర్స్‌ను తాత్కాలికంగా మూసివేసేందుకు నిర్ణయించడం షాక్‌కు గురి చేసింది' అని సీనియర్ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ నట్టికుమార్ అన్నారు. హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, థియేటర్లలో ఆక్యుపెన్సీ తగినంత లేని కారణంగా థియేటర్స్ బంద్ చేస్తున్నట్టు ఆ అసోసియేషన్ వారు చెబుతున్నారు. జూన్ 27వ తేదీ కల్కీ సినిమా రిలీజ్ అయ్యేంత వరకు చిన్న సినిమాల రిలీజ్‌లో ఉన్నాయి. ఎన్ని కల హడావుడి అనే దేశమంతా నేను అడిగేది ఒక్కటే, మీరేలా ఒక్కరే నిర్ణయం తీసుకుంటారు. నోటీసు పీరియడ్ అనేది ఉంటుంది కదా! అలాగే ఫిలిం ఛాంబర్, నిర్మాతల మండలి వంటి వారితో చర్చించి, నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఉన్నట్లుండి, (శుక్రవారం) నుంచి థియేటర్స్ మూస్తే ఇబ్బందికరం. మీ వల్ల నిర్మాతలకు, మల్టీప్లెక్స్‌లకు కూడా ఇబ్బందే.. నిర్మాతలు కంటెంట్ సిద్ధం చేసుకున్నాక ఇలాంటి చర్యలు నష్టం కలిగిస్తాయి. ప్రేక్షకులు దీనివల్ల ఒటిటిలకు ఇంకా అలవాటుపడతారు. మరలా థియేటర్స్ ఓపెన్ చేసినా ఆడియన్స్ వస్తారా? ఒక్కసారి ఆలోచించాలి. ఒకపని చేద్దాం కల్కికి, పుష్ప2, ఒజి, దేవర వంటి పెద్ద సినిమాలకు మాత్రమే థియేటర్స్ ఓపెన్ చేసి, చిన్న సినిమాలు మనకు అవసరం లేదు అని చెప్పడమేనా మీ ఉద్దేశం? పదిరోజులు థియేటర్లు బంద్ అనడంలో మీ ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. నేను ఒక ఎగ్జిబిటర్ ఉన్నారు. థియేటర్ వారి బాధలు ఏమిటో నాకు కూడా తెలుసు. కానీ మనం తీసుకునే నిర్ణయం అందరూ మెచ్చదగినదిగా ఉండాలి అని నా అభిప్రాయం. ఇప్పటికైనా వెంటనే అత్యవసర జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి, దీనిపై అందరికీ ఆమోదయోగ్యమైన మంచి నిర్ణయం తీసుకోవాలి' అని స్పష్టం చేశారు.

# దక్షిణ ట్రైలర్ టెర్రిఫిక్‌గా ఉంది: డైరెక్టర్



మంత్ర, మంగళసినిమాలతో తెలుగు చలన చిత్ర రంగంలో లేడీ ఒరియెంటెడ్ మూవీస్‌కి ట్రెండ్ క్రియేట్ చేసిన డైరెక్టర్ ఓషో తులసిరామ్ మళ్లీ 'దక్షిణ' మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. కల్ట్‌కాన్సెప్ట్స్ మూవీ బ్యానర్ నిర్మాణంలో అశోక్ షిండే నిర్మాతగా కటాలి ఫేమ్‌సాయి దన్శిక కథానాయకిగా మహాభారత్ మర్డర్స్ ఫేమ్ రిషవ్ బసు మరొక ముఖ్యపాత్రలో నటించారు. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్ర గ్లిమ్స్‌కు విశేష స్పందన లభించింది. లేటెస్ట్‌గా ఈ మూవీ ట్రైలర్‌ను ప్రముఖ దర్శకులు బుచ్చిబాబు ఈ సందర్భంగా డైరెక్టర్ బుచ్చిబాబు మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో నన్ను బయటపెట్టిన ట్రైలర్ ఇదే అని మళ్లీ తులసి రామ్‌గారు టాలీవుడ్‌కి మరో ట్రెండ్ సెట్టర్ సైకో థ్రిల్లర్‌ని దక్షిణ సినిమాతో ఇవ్వబోతున్నారు అంటూ అభినందించారు.




# 'దిమాక్ కిరికిరి' టీజర్ విడుదల

ఉస్తాద్ రామ్‌పోతినేని, సెన్సేషనల్ డైరెక్టర్ పూరీజగన్నాథ్ తమ మ్యాసీవ్ బ్లాక్ బస్టర్ ఇస్మార్ట్ శంకర్ సీక్వెల్‌తో అలరించబోతున్నారు. టైటిల్ సూచించినట్లుగా 'డబుల్ ఇస్మార్ట్' చిత్రం ప్రీక్వెల్‌కు రెట్టింపు మ్యాడ్ నెస్‌గా ఉండబోతుంది. డైనమిక్ స్టార్ రామ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స్ ' డబుల్ ఇస్మార్ట్' దిమాక్ కిరికిరి విడుదల చేశారు. హైదరాబాద్‌లోని ఒక ల్యాబ్‌లో ఉన్న హీరో పాత్రను తన చుట్టూ ఉన్న కొంతమంది శాస్త్రవేత్తలతో వివరించే వాయిస్ ఓవర్‌తో టీజర్ ప్రారంభమైంది. రామ్ ఉస్తాద్ ఇస్మార్ట్ శంకర్ అలియాస్ డబుల్ ఇస్మార్ట్‌గా అదరగొట్టారు.



కావ్యథాపర్ కథానాయికగా పరిచయమైంది. సంజయ్ దత్ బిగ్‌బుల్‌గా పవర్‌ఫుల్ ఎంట్రీ ఇచ్చాడు. రామ్ డబుల్ ఇస్మార్ట్‌ని రెట్టింపు నైపుణ్యంతో అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. అతని ఎనర్జిటిక్ యాక్టింగ్, ఆన్ స్క్రీన్ చరిష్మా ఎక్స్‌ట్రార్డినరీగా వుంది. సంజయ్‌దత్ స్టైలిష్ గెటప్ ఉన్నప్పటికీ డెడ్లీ విలన్ పాత్రను పోషిస్తున్నారు. మణిశర్మ నేపథ్యం మూడ్‌ని ఎలివేట్ చేస్తుంది. స్టెప్పా మార్, కిరికిరీ సౌండ్స్ మాస్ హిస్టీరియాను పెంచుతాయి. చివరి భాగంలో శివ సౌండ్ డివోషనల్ టచ్ ఇచ్చింది. డబుల్ ఇస్మార్ట్ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలతో విడుదల కానుంది. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్, నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛార్మికౌర్, బ్యానర్: పూరి కనెక్ట్స్, సిఇఒ: విష్ణు రెడ్డి, సంగీతం: మణిశర్మ, సినిమాటోగ్రఫీ, నామ్ కె.నాయుడు, జియాని జియాన్నెలి, స్టంట్స్ డైరెక్టర్, కేచ, రియల్ సతీష్.

# 'సత్యభామ' క్వీన్ ఆఫ్ మాసెస్ రెడీ

'క్విన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా 'సత్యాభామ' నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథలో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. 'సత్యాభామ' సినిమా త్వరలోగ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ రోజు హైదరాబాద్‌లో 'సత్యభామ' సినిమా మ్యూజికల్ ఈవెనింగ్ ఘనంగా నిర్వహించారు. హీరోయిన్ కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ, 'సత్యభామ' మ్యూజికల్ ఈవెనింగ్ జరుపుకోవడం హ్యాపీగా ఉంది. 'వెతుకు వెతుకు'.. నాసోలో సాంగ్, ఈ పాట చేస్తున్నప్పుడు ఎంజాయ్ చేశాం. సత్యభామగా నటించడం ఛాలెంజ్‌గా అనిపించింది. ఇలాంటి క్యారెక్టర్ నా కెరీర్‌లో చేయడం తొలిసారి. మా సినిమాలో ఎమోషన్, డ్రామా, పవర్ ఫుల్ నెస్ అన్నీ ఉన్నాయి. 'సత్యభామ' మీ అందరికీ నచ్చుతుందని మనస్ఫూర్తిగా నమ్ముతున్నారు. ఈ సినిమా నా కెరీర్‌లో ఓ స్పెషల్ ప్రాజెక్టుగా భావిస్తున్నా.

'వెతుకు వెతుకు'..పాటను ఆస్కార్ విజేత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి పాడటం విశేషం. ఈ పాటకు చంద్రబోస్ సాహిత్యాన్ని అందించారు. అమ్మాయిలపై జరుగుతున్న హత్యాయత్నాల నేపథ్యంలో, బాధిత యువతలను చూసి చలించిపోతుంది పోలీస్ ఆఫీసర్ సత్యభామ. ఆ నెరస్థులను పట్టుకోవడానికి సిద్ధమవతుంది. ఆ సందర్భంలో వచ్చే పాట ఇది. వెతుకు వెతుకు నిరాశలో వెతుకు, కాంతి కొరకు నిశీధిలోనే వెతుకు అంటూ ఇన్‌స్పైర్ చేసేలా



సాగుతుందీపాట. నటీనటులు: కాజల్ అగర్వాల్, ప్రకాష్ రాజ్, నవీన్ చంద్ర, తదితరులు. టెక్నికల్ టీమ్: బ్యానర్: అవురమ్ ఆర్ట్, స్క్రీన్ ప్లే, మూవీ ప్రెజెంటర్: శశి కిరణ్ తిక్క, నిర్మాతలు: బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపెల్లి, కో ప్రోడ్యూసర్-బాలాజీ, సినిమాటోగ్రఫీ- బి.విష్ణు, సీఈవో-కుమార్ శ్రీరామనేని సంగీతం: శ్రీ చరణ్ పాకాల, పిఆర్ఒ: జేఎస్‌కే మీడియా. (సురేష్-శ్రీనివాస్) దర్శకత్వం: సుమన్ చిక్కాల.

# 'ప్రేమించొద్దు' టీజర్ లాంచ్

శిరిన్ శ్రీరామ్ కేఫ్ బ్యానర్‌పై అనురూప్ రెడ్డి, దేవా మలిశెట్టి, సారిక, మానస ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ప్రేమించొద్దు. శిరిన్ శ్రీరామ్ దర్శక నిర్మాణంలో సినిమా రూపొందుతోంది. బస్తీ నేపథ్యంలో సాగే యూత్‌ఫుల్ ప్రేమ కథాంశమిది. ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. పాన్‌ఇండియా చిత్రం 5 భాషల్లో నిర్మించారు. ఈ చిత్రం తెలుగు వెర్షన్ జూన్ 7న విడుదల చేస్తున్నారు. ఈ మూవీ అందరికీ నచ్చుతుంది. జూన్ 7 మా సినిమా రాబోతుంది. అందరూ చూడండి అన్నారు. అందరు చూడండి. దర్శక నిర్మాత శిరిన్ శ్రీరామ్ మాట్లాడుతూ, మేం చిత్రాన్ని ఐదు భాషల్లో తెరకెక్కించాం. ఏ భాషలో స్క్రీనింగ్ చేసినా కూడా స్ట్రెయిట్ ఫిల్మ్ అనేలా ఉందని ప్రశంసించారు. నాకు ఎంతగానో సహకరించిన టీంకు థాంక్స్.



హీరో అనురూప్ రెడ్డి మాట్లాడుతూ, బంధూక్, శేఖర్ గారి అబ్బాయి అనే సినిమాలు చేశాను. నాకు మూడో చిత్రం. ఎన్నో కష్టాలు పడి సినిమాను తీశాం. జూన్ 7 రాబోతుంది. ఇలాంటి కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు ఆదరించాలి. మా సినిమాను ఆడియోన్స్ సపోర్ట్ చేయండన్నారు. నటి సంతోషి మాట్లాడుతూ, మూవీ చాలా బాగా వచ్చింది. నాకు మంచి క్యారెక్టర్‌ను ఇచ్చారు. హీరో, దర్శకులు ఎంతో సహకరించారు అని అన్నారు. నటి సోనాలి గర్జె మాట్లాడుతూ నాకు ఈ చిత్రం ఎంతో ప్రత్యేకం. హీరోయిన్‌గా నటించడమే కాకుండా దర్శకశాఖలో పనిచేశారు. ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్టుంటుంది. నాకు ఇంతమంచి పాత్ర ఇచ్చినందు దర్శక నిర్మాతలకు థాంక్స్. అందరూ థియేటర్లో చూడండి. నటి మానస మాట్లాడుతూ, షార్ట్ ఫిల్మ్ ద్వారా సినిమాల్లోకి వచ్చాను. నాకు ఈచిత్రం మంచి క్యారెక్టర్ ఇచ్చారు. మెచ్యూర్డ్ అమ్మాయి. కష్టాల్లో తోడు ఉండే స్నేహితురాలి పాత్రలో కనిపిస్తాను. అందరూ మా సినిమా చూసి సక్సెస్ చేయండి'అని అన్నారు. నటినటులు: అనూప్ రెడ్డి, దేవా మలిశెట్టి, సారిక, మానస, యశ్వంత్ పెండ్యాల, సంతోషి తాళ్ల, సోనాలి గర్జె, లహరి జులురి, శ్రద్ధా సాయి, వల్లీ శ్రీ గాయిత్రి, లక్ష్మీకాంత్ దేవ్, తదితరులు. సాంకేతిక వర్గం: రచన, ఎడిటింగ్, నిర్మాత, దర్శకత్వం -శిరిన్ శ్రీరామ్, మ్యూజికల్ ప్రోగ్రామింగ్ -జునైద్ కుమార్, బ్యాగ్రౌండ్ స్కోర్- కమ్రాన్, సాంగ్స్ కంపోజింగ్- చైతన్య స్రవంతి, సినిమాటోగ్రఫీ అండ్‌కలర్-హర్ష కొడాలి, స్క్రీన్‌ప్లే - షిరిన్ శ్రీరామ్, రాహుల్ రాజ్ వనం, అసోసియేషన్ డైరెక్టర్: సోనాలి గర్జె, పబ్లిసిటీ డిజైన్-అజయ్ (ఏజ ఆర్ట్) వి.ఎఫ్.ఎక్స్, వి.అంబికా విజయ్, లోకేషన్ సౌండ్- మహేష్ పాశం, డబ్బింగ్: ఇంజనీర్ -అనూప్ చౌదరి, సూపర్‌వైజింగ్ ప్రొడ్యుసర్: నిఖిలేష్ తొగరి, పిఆర్ఓ-చంద్ర వట్టి కూటి, మోహన్ తుమ్మల.

# 'విద్యావాసుల అహం'కు అనూహ్య స్పందన

ఏటర్నిటీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్, మహేష్ దత్తా, లక్ష్మి నవ్య నిర్మాతలుగా వస్తున్న విద్యావాసుల అహం మే 17న అహాలో రిలీజ్ కాబోతుంది. ఈ సినిమాకి మనికాంత్ గెల్లి దర్శకత్వం వహించారు. రాహుల్ విజయ్, శివాని వీరిద్దరూ విద్యావాసులుగా ఏ మాత్రం వారి అహాన్ని తగ్గించుకోకుండా ఎలా పెళ్లైన కొత్త కాపురాన్ని లీడ్ చేస్తున్నారు. చివరికి ఆ ఈగోస్ నుండి ఎలా బయటకి వచ్చారు అనే కథతో, ఇంటరెస్టింగ్ టైటిల్‌తో 'విద్యావాసుల అహం' వివాహం అని క్రియేటివ్‌గా వచ్చేలా టైటిల్ డిజైన్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో డైరెక్టర్ మనికాంత్ గెల్లి మాట్లాడుతూ.. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. వెంకీ స్క్రిప్ట్ రాయడం వలనే నేను సినిమా చేయగలిగాను, అందరికన్నా ఎక్కువ సపోర్ట్ నాకు కళ్యాణీ మాలిక్‌గారు ఇచ్చారు. ఆయనే హీరోయిన్‌ని సజెస్ట్ చేశారు. నా డిపార్టుమెంటుకి థాంక్స్ అండి, ఎటువంటి అహం లేకుండా మేమే మీ ఇంటికి వస్తున్నాం. హీరోరాహుల్ మాట్లాడుతూ, ఇదొక చిన్నక్యూట్ ఈగోస్ ఉండే ఫన్‌ఫిలిం.



సరదాగా హాయిగా సమ్మర్లో ఇంట్లో ఎసి వేసుకుని ఆహాలో హ్యాపీగా ఫ్యామిలీతో చూసే సినిమా. ఒకరోజు ఫ్లైట్‌లో ఉన్నప్పుడు, మనికాంత్‌కాల్ చేసిన, పీడిఎఫ్ సెండ్ చేశాడు. టైటిల్ చాలా గమ్మత్తుగా అనిపించింది. అప్పటికప్పుడు చదివి కథ నచ్చి ఒకే చెప్పేశాను.

శివాని మాట్లాడుతూ, 2 సంవత్సరాల నుండి ఈ టీమ్‌తో అనుబంధం ఉంది. ఆహాలో ఆల్రెడీ కోట బొమ్మాలి వచ్చింది. ఇప్పుడు నా విద్యావాసుల అహం కూడా ఆహాలోనే వస్తుంది, నాకు నిజంగా ఆహా ఒక్కలక్కీప్లాట్ ఫారం. నాకు మనికాంత్ కథ చెప్పినప్పుడు హీరోఎవరని అడిగాను. రాహుల్ విజయ్ అన్నారు. అంటే కథ బాగుంటుంది అని అర్థమైంది. అలా లాస్ట్ రెండు సంవత్సరాలుగా రాహుల్‌తోనే వర్క్ చేశాను. ఏ మాత్రం ఈగో లేని వ్యక్తి రాహుల్.

# 'పురుషోత్తముడు' థియేట్రికల్ టీజర్ లాంచ్

రాజ్ తరుణ్ హీరోగా నటిస్తున్న న్యూ మూవీ పురుషోత్తముడు. ఈ చిత్రాన్ని శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై డా.రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈచిత్రంతో హాసిని సుధీర్ హీరోయిన్‌గా పరిచయమవుతున్నారు. ఈ కార్యక్రమంలో హీరోరాజ్ తరుణ్ మాట్లాడుతూ, మా మూవీ టీజర్ రిలీజ్ కార్యక్రమానికి వచ్చిన మీడియా, గెస్టులకు థ్యాంక్స్. మేమిద్దరం ఒక్క చూపుతో సీన్ ఎలా ఉండాలో కన్వే చేసుకునే వాళ్లం. మా కాంబినేషన్ చూపులు కలిసిన శుభవేళ అనుకోవచ్చు. మా టీమ్ అందరికీ థాంక్స్ అన్నారు.

నిర్మాత ప్రకాష్ తేజావత్ మాట్లాడుతూ, పురుషోత్తముడు సినిమా టీజర్ మీకు నచ్చిందనే ఆశిస్తున్నాను. త్వరలో ట్రైలర్‌ను కూడా రిలీజ్ చేయబోతున్నారు. యాక్టర్ రచ్చ రవి మాట్లాడుతూ, మంచి కథా కథనాలతో, ప్యాడింగ్ ఆర్టిస్టులతో పురుషోత్తముడు సినిమా మీ ముందుకు రాబోతోంది. మా ప్రొడ్యూసర్స్ చాలా మంచి వాళ్లు వాళ్లకు సంచుల నిండా డబ్బులు ఈ సినిమాతో మిగలాలని కోరుకుంటున్నా.

నటుడు ఆకెళ్ల గోపాలకృష్ణ మాట్లాడుతూ, పురుషోత్తముడు మంచి విందు భోజనం లాంటి సినిమా. ప్రకాష్ రాజ్, రమ్యకృష్ణ, మురళీ శర్మ, బ్రహ్మానందం లాంటి పెద్ద నటీనటులతో మాలాంటి వాళ్లు కలిసి నటించే అవకాశం ఈ సినిమా కల్పించింది. లిరిసిస్ట్ బాలాజీ మాట్లాడుతూ, ఈ సినిమా పాటలు రాసే అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ రామ్‌భీమన గారి థ్యాంక్స్ సినిమా షూటింగ్ టైమ్‌లో ఆయనకు యాక్సిడెంట్ జరిగింది. ఆయినా పట్టుదలతో ఈ సినిమా పూర్తి చేశారు. అందరికీ నచ్చేలా సినిమాను రూపొందించారు. డైరెక్టర్ వీరశంకర్ మాట్లాడుతూ, రామ్ భీమనతో మాట్లాడితే పెద్ద విద్యావేత్తలా అనిపిస్తాడు. పురుషోత్తముడు టీజర్ చూస్తే



రామ్ భీమన బీ, సీసెంటర్స్ ఆడియోన్స్‌కు కూడా రీచ్ అయ్యేలా ఈ సినిమాను రూపొందించాడని తెలుస్తోంది. యాక్టర్ రాజా రవీంద్ర మాట్లాడుతూ, డైరెక్టర్ రామ్ భీమన గారు నాకు ఈ కథ చెప్పినప్పుడు ఇంప్రెస్ అయ్యాను. షూటింగ్ చేస్తున్నప్పుడు కూడా డైరెక్టర్ చాలా కూల్‌గా ఉండేవారు. నిర్మాత డా.రమేష్ తేజావత్ మాట్లాడుతూ, సినిమా నిర్మించాలని 30 ఏళ్ల కిందట అనుకున్నాను. పురుషోత్తముడు సినిమా కథను దర్శకుడు రామ్ భీమనగారు చెప్పగానే వెంటనే నచ్చి ప్రొడక్షన్‌స్టార్ట్ చేశాం. దర్శకుడు రామ్ భీమన మాట్లాడుతూ, ఒక సినిమా అనేక ఇబ్బందులు దాటుకుని రిలీజ్ వరకు రావడం సంతోషకరమైన విషయం. ఈ మూవీ టీజర్ లాంచ్ చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. నటీనటులు: రాజ్‌తరుణ్, హాసినీ సుధీర్, ప్రకాష్‌రాజ్, మురళి శర్మ, రమ్యకృష్ణ, బ్రహ్మానందం, విరాన్ ముత్తం శెట్టి, ముకేష్ ఖన్నా, ప్రవీణ్, బ్రహ్మాజీ, రాజా రవీంద్ర, సత్య తదితరులు. టెక్నికల్ టీమ్-ఎడిటింగ్-మార్తాండ్ కె. వెంకటేష్, సినిమాటోగ్రఫీ -పీజీ విందా, మ్యూజిక్ - గోపీసుందర్, సాహిత్యం- చంద్రబోస్, రామజోగయ్య శాస్త్రి, చైతన్య ప్రసాద్, బాలాజీ, పూర్ణాచారి, పబ్లిసిటీ డిజైనర్- ధని ఏలే, బ్యానర్- శ్రీ శ్రీదేవి ప్రొడక్షన్స్. నిర్మాతలు- డా. రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్, పీఆర్ఓ సురేష్ కొండేటి, రచన, దర్శకత్వం:రామ్‌భీమన.

# నిద్రలో చెమట పడుతోందా..



వేడి వాతావరణం, గాలి ప్రసరణ సరిగ్గా లేకపోవడం, ఒంట్లో వేడి ఎక్కువగా ఉండడం.. ఇలాంటప్పుడు చెమటలు పట్టడం సర్వసాధారణం. అయితే కొంతమందికి వాతావరణం చల్లగా ఉన్నప్పటికీ రాత్రుళ్లు నిద్రలో విపరీతంగా చెమటలు పడుతుంటాయి. చిన్న సమస్యే కదా అని చాలామంది ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తుంటారు. కానీ ఇది వివిధ రకాల అనారోగ్యాలకు సంకేతమని హెచ్చరిస్తున్నారు నిపుణులు. సమస్య తీవ్ర రూపం దాల్చకముందే మేల్కొని వైద్యుల్ని సంప్రదించడం ఉత్తమమని చెబుతున్నారు. మరి ఇంతకీ రాత్రుల్లు ఉన్నట్లుండి చెమటలు ఎందుకు పడతాయి? తెలుసుకుందాం..

**ఇవి కారణం కావచ్చు!...** రాత్రుళ్లు నిద్రలో చెమటలు పడుతున్నాయంటే కొన్ని ఆరోగ్య సమస్యలు అందుకు కారణం కావచ్చంటున్నారు నిపుణులు.

**హైపర్ థైరాయిడిజం....** థైరాయిడ్ గ్రంథి జీవక్రియలతో పాటు ఇతర శారీరక విధులు నిర్వర్తించడంలో



సమర్థంగా పనిచేస్తుంది. అయితే ఇది అత్యంత చురుగ్గా మారినప్పుడు హైపర్ థైరాయిడిజం బారిన పడతాం. ఫలితంగా శరీం వేడికి తట్టుకోలేక చెమటలు పడుతుంటాయి.

**ఒత్తిడి, ఆందోళన...** ఉన్నట్లుండి ఒక్కోసారి ఒత్తిడి, ఆందోళనలకు గురవుతాం. వాటి ప్రభావం మెదడు, శరీరంపై పడుతుంది. నిద్రలో చెమటలు పట్టడానికి ఇదీ ఓ కారణమే !

**మానసిక రుగ్మతలు :** కొన్ని రకాల మానసిక రుగ్మతలున్నప్పుడు మనసులో ఒక రకమైన యాంగ్జైటీ, ఆందోళన మొదలవుతుంది. ఇది నిద్రలో చెమటలు పట్టేలా చేస్తుంది.

**మెనోపాజ్...** 40 దాటిన మహిళల్లో రాత్రుళ్లు నిద్రలో చెమటలు పడుతున్నాయంటే. వారు మెనోపాజ్‌కు చేరువవుతున్నారనడానికి సూచనగా భావించ వచ్చంటున్నారు నిపుణులు.

✦. టివి/హెచ్ఐవి, లుకేమియా.. వంటి సమస్యలు న్నప్పుడు ఉన్నట్లుండి శరీరంలో ఉష్ణోగ్రత పెరిగి పోతుంటుంది. ఇది రాత్రుళ్లు చెమటకు దారి తీస్తుంది.

✦యాంటీ డిప్రెసెంట్స్, యాంటీ రెట్రోవైరల్స్ హైపర్‌టెన్షన్ మందులు వాడడం వల్ల చెమట గ్రంథుల్ని నియంత్రించే మెదడు భాగాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఫలితంగా నిద్రలో చెమటలు పడుతుంటాయి.

✦ కెఫీన్ ఎక్కువగా ఉండే పదార్థాలు మితిమీరి తీసుకోవడం వల్ల కూడా రాత్రుళ్లు చెమటలు పట్టే అవకాశం ఎక్కువంటున్నారు నిపుణులు.

**ఈ జాగ్రత్తలు తీసుకోవాల్సిందే !..**

అయితే రాత్రి పూట నిద్రలో చెమటలు పట్టడమనేది తరచూ తలెత్తినా, దీంతో అసౌకర్యంగా అనిపించినా ఆలస్యం చేయకుండా నిపుణుల్ని సంప్రదించాలి. తద్వారా సమస్యేంటో తెలుసుకొని.. చికిత్స తీసుకోవాలి. దీంతో పాటు కొన్ని జాగ్రత్తలు పాటించడం వల్ల కూడా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందచ్చు. ✦ మెనోపాజ్‌కు దగ్గరవుతున్న, మెనోపాజ్‌లో దశలో ఉన్న మహిళలు ఆహారంలో పలు మార్పులు చేర్పులు చేసుకోవాలి. ఈ క్రమంలో మసాలా, కారం.. వంటివి దూరం పెట్టాలి. ✦. బరువును అదుపులో ఉంచుకోవడం వల్ల కూడా రాత్రుళ్ల చెమట సమస్యను తగ్గించుకోవచ్చు. ఇందుకోసం నిపుణుల సలహా మేరకు పోషకాహారం తీసు కుంటూనే.. వ్యాయామాలు చేయడం ముఖ్యం. ✦ కెఫీన్, మసాలాలు, కొవ్వులు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు, చాక్లెట్.. వంటి వాటిని ఎంత దూరం పెడితే అంత మంచిది. ✦. నిద్రించే ప్రదేశం చల్లగా ఉండేలా చూసుకోవాలి. అలాగే చల్లదనాన్ని పంచే పరుపులు, దిండ్లకు ప్రాధాన్యమివ్వడం ముఖ్యం. ✦ కొన్ని రకాల మందుల వల్ల ఈ సమస్య ఎదురవుతోందని గమనిస్తే వాటికి ప్రత్యామ్నాయంగా ఇతర మందులేవైనా వాడచ్చేమో నిపుణుల్ని అడిగి సలహా తీసుకోవడం మంచిది.

✦. మానసిక ఒత్తిళ్లు, ఆందోళనల్ని తగ్గించుకునేందుకు నిచ్చిన పనులు చేయడం, ఆహారంలో అవసరమైన మారునపలు చేసుకోవడం మంచిది.

# ఐరాస సదస్సులో మన మహిళా సర్పంచ్‌లు!


ఓట్ల కోసం వాగ్దానాలు చేయడం, గెలిచాక వాటిని విస్మరించడం.. రాజకీయాల్లో ఇలాంటివి షరా మామూలే! కానీ ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజా సేవలోనే నిమగ్న మయ్యారు ముగ్గురు మహిళా సర్పంచ్‌లు. తమ సేవా నిరతితో గ్రామాభివృద్ధికి, మహిళా సాధి కారతకు పాటుపడుతున్నారు. ఈ నాయకత్వ లక్షణాలే వారికి ఐక్యరాజ్యసమితి సదస్సులో పాల్గొనే అరుదైన అవకాశం కల్పించాయి. ఐరాస జనాభా ఏది ఆధ్వర్యంలో నిర్వహించే ఓ సదస్సులో పాల్గొని ప్రసంగించనున్నారు ఈ నేపథ్యంలో ఆ ముగ్గురు మహిళా సర్పంచ్‌ల గురించి తెలుసుకుందాం.. !

**ఎవరా ముగ్గురు? ......**

న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో ఐక్యరాజ్యసమితి జనాభా నిధి ఆధ్వర్యంలో 57వ 'యునైటెడ్ నేషన్స్ కమిషన్ ఆన్ పాపులేషన్ డెవలప్‌మెంట్ సదస్సు నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా ముగ్గురు మహిళా సర్పంచ్‌లకు ఆహ్వానం అందింది. ఐదు రోజుల పాటు జరిగిన ఈసదస్సు 'కేంద్ర పంచాయతీరాజ్ శాఖ' ఈ ముగ్గురు మహిళా సర్పంచ్‌ల ఎంపిక చేసింది. వీరిలో త్రిపుర సెపహిజల జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సుప్రియా దాస్ దత్తా తూర్పుగోదావరి జిల్లా పేకేరు గ్రామ సర్పంచ్ కునుకు హేమకుమారి, రాజస్థాన్ లోని లంబి అహిర్ గ్రామ సర్పంచ్ నీరూ యాదవ్.. ఉన్నారు. 'సుస్థిరాభివృద్ధి **లక్ష్యాల స్థానికీకరణ:** భారతదేశ పాలనలో మహిలల ముందంజ' అనే అంశంపై వీరు ప్రసంగించనున్నారు.

**విద్య, వైద్యం.. ఆమె లక్ష్యం! ......**

ఒక మహిల విద్యావంతురాలైతే కుటుంబం అభివృద్ధి చెందుతుంది. కానీ కుటుంబంతో పాటు గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయి' అంటారు కునుకు హేమకుమారి. 2022లో జెఎన్టీయూ కాకినాడలో ఎంటెక్



హేమ.

పూర్తిచేసిన ఆమె.. పశ్చిమగోదావరి జిల్లా ఇరగవరం మండలంలోని పేకేరు గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. ఐదేళ్లపాటు తణుకులోని 'శ్రీ ముళ్లపూడి వెంకటరాయ మెమోరియల్ పాలిటెక్నిక్ కాలేజీలో 'ఎలక్ట్రానిక్స్-కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో అసోసియేట్ లెక్చరర్‌గా పనిచేసి ఆమె.. 2021లో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. మహిలా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తోన్న ఆమె. తన గ్రామంలో మహిలల్ని విద్యావంతుల్ని చేసేందుకు, అక్కడి ప్రజలకు నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నారు. ఐరాస వేదిక పైనా ఇవే అంశాలపై ప్రసంగించనున్నారామె. ఇక ప్రస్తుతం సర్పంచ్‌గానే కాదు.. మండల సర్పంచ్ ఛాంబర్ అధ్యక్షురాలిగా, జిల్లా సరనపంచ్ ఛాంబర్ జనరల్ సెక్రటరీగానూ కొనసాగుతున్నారు హేమ.

**మహిళల గొంతుకైంది..** గ్రామాల్లో మహిళలపై ఎలాంటి ఆంక్షలుంటాయో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. కనీసం వాళ్ల తమ సమస్యల్ని కూడా బయటికి చెప్పుకోలేరు. అలాంటిది కేరళలోని త్రిపుర సెపహిజల జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా సుప్రియా దాస్ దత్తా ఎన్నికైనప్పట్నుంచి ఈ పరిస్థితులు పూర్తి మారిపోయాయని చెప్పచ్చు. 2019లో ఈ పదవి చేపట్టిన ఆమె.. అప్పట్నుంచి ఆ గ్రామంలో పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే మహిళల కోసం ప్రత్యేకంగా గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ వేదికగా మహిళలు తమ వ్యక్తిగత సమస్యలతో పాటు తాము చేసే పనుల్లో ఎదురయ్యే సమస్యల్నీ పంచుకునే వెసులుబాటు కల్పిస్తున్నారు. ఆ సమస్యల్ని సంబంధిత అధికారులతో చర్చించి వెంటనే పరిష్కరించేలా చొరవ చూపుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్లలో శ్యానిటరీ ప్యాడ్ వెండింగ్ మెషీన్లను ఏర్పాటు చేశారు. వివిధ సందర్భాల్లో లింగ సానత్వం, మహిళా సాధికారత..తదితర అంశాలపై ప్రసంగిస్తుంటారు కూడా! స్వయం సహాయక బృందాల ద్వారా ఇక్కడి మహిలలు సాధించిన ఆర్థిక స్వావలంబన గురించి ఐరాస వేదికపై ప్రసంగించనున్నారు సుప్రియ. రోజువారీ కూలీ కూతురైన ఆమె. చిన్నతనంలో పేదరికంలోనే మగ్గారు. దాంతో పదో తరగతి పూర్తి కాగానే పెళ్లిపీటలెక్కిన సుప్రియ. ఇకనకడా ఆర్థికంగా పలు కష్టాల్ని చవిచూశారు. అయితే అత్తింటి వారి ప్రోత్సాహంతో డి.ఫార్మసీ పూర్తిచేసిన అనంతరం తన భర్త రాజకీయాల్లోకి అడుగుపెట్టంతో తానూ ఇటు వైపుగా అడుగులేశారు. ఇక ఇప్పుడు ఐరాస పిలుపు అందుకోవడం గర్వంగా, సంతోషంగా ఉందంటున్నారీ మహిళా నాయకురాలు.



సుప్రియా

**హాకీ వాలీ సర్పంచ్ ..**

పలు సామాజిక కట్టుబాట్ల కారణంగా ఇప్పటికీ చాలా గ్రామాల్లో అమ్మాయిలు ఆటల్ని కెరీర్‌గా ఎంచుకోలేకపోతున్నారు. అలాంటి గ్రామాలకు రాజస్థాన్‌లోని లంబి అహిర్ గ్రామం స్ఫూర్తిగా నిలుస్తోంది. ఇదంతా ఆ గ్రామ సర్పంచ్ నీరూ యాదవ్ చలవే అని చెప్పచ్చు. మహిళల్ని ఆర్థిక స్వావలంబన దిశగా నడిపించాలన్న లక్ష్యంతో పంచాయతీ రాజ్ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన ఆమె.. పదవిలో చేరినప్పట్నుంచి ఈ దిశగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే మహిళల్లో ఆర్థిక అవగాహన పెంపొందించడానికి పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. మరోవైపు మన జాతీయ క్రీడ హాకీ వైపు ఆసక్తి చూపే తన గ్రామంలోని బాలికల్ని ఒక టీమ్‌గా తయారుచేసి.. వారికి అనుభవజ్ఞులైన కోచ్‌ల సహకారంతో శిక్షణ ఇప్పిస్తున్నారు. వారికి ఉచితంగా హాకీ కిట్స్, యూనిఫాం అందిస్తున్నారు. ఈ క్రమంలోనే హాకీ వాలీ సర్పంచ్‌గా పేరు తెచ్చుకున్నారు నీరూ. హరియాణాలోని నార్నౌల్‌లో పుట్టిఇ పెరిగిన ఆమె. సైన్స్‌లో మాస్టర్స్ పూర్తి చేశారు. ప్రస్తుతం జాగ్రఫీలో పిహెచ్‌డి చేస్తోన్న నీరూ. తన గ్రామంలోని అమ్మాయిల్ని ఉన్నత చదువుల దిశగా ప్రోత్స హిస్తున్నారు. ఆయా విద్యా నైపుణ్యాలూ నేర్పుతున్నారామె. ఈ క్రమంలోనే పదుల సంఖ్యలో అక్కడి అమ్మాయి లు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగావకాశాలు అందుకోవడంలో కీలక పాత్ర పోషించారు. మరోవైపు ఉచితంగా శ్యానిటరీ న్యాప్‌కిన్లు అందించడం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటుచేయడం, బాలికల్ని విద్యతో పాటు ఆటల దిశగా ప్రోత్సహించడం.. ఇలా తన గ్రామాభివృద్ధి కోసం సంపూర్ణంగా కృ చేస్తున్నారామె. పర్యావరణహితం కోరుకునే నీరూ.. ఇటీవలే 'గార్బేజ్ ఫ్రీ మ్యారేజ్



నీరూ

ఫంక్షన్స్' అనే మరో కార్యక్రమానికి తెరతీశారు. ఈ వేదికగా జీరో వేస్టేజ్ పద్ధతిలో పెళ్లిళ్ల చేసుకునేలా అక్కడి జంటల్ని ప్రోత్సహిస్తు న్నారామె. అశోక్ యాదవ్ అనే ఇంజినీర్‌ని వివాహమాడిన నీరూ.. తను సర్పంచ్‌గా రాణించడంలో తన భర్త ప్రోత్సాహం ఎంతో ఉందంటున్నారు.

# ఒకటే పరికరం..ఎన్నో పనులు !



సాగి గిన్నెలో కంటే కాడగిన్నెలో చాయ్ పెడితే పట్టుకోవడానికి సౌకర్యంగా ఉంటుంది. ఇప్పుడు అంతకంటే సౌఖ్యమైన సాధనం వచ్చింది. అదే 'మల్టీకుక్ కెటిల్ విత్ స్టీమర్. ఒక పెద్ద కప్పులా కనిపించే ఈ 600 వాట్స్ పరికరంలో ఎన్ని సదుపాయాలు ఉన్నాయంటే. పాలు కాచవచ్చు. కాఫీ, టీ చేయొచ్చు. గుడ్లు, కూరగాయలు, చేమ దుంపలు లాంటివేమైనా ఉడికించవచ్చు. ఇంకా విశేషమేమంటే. ఇందులో ఇడ్లీలు, మోమోస్ కూడా చేసేయొచ్చు. వేగంగా ఉడుకుతాయి కనుక సమయం ఆదా అవుతుంది.

## సులువుగా చేసేయొచ్చు !



కజ్జికాయలు పేరు ఒకటే కానీ.. అందులో స్టఫింగ్‌ను బట్టి.. రకరకాల రుచులను ఆస్వాదిస్తాం. వీటి కోసం ఒక అచ్చు ఉడటం తెలిసిందే. సాంకేతికత పెరిగాక.. వేగంగా, తేలిగ్గా చేసే డంప్లింగ్ మేకర్‌లను రూపొందిస్తున్నారు. మనకు అను కూలంగా అనిపించేది కొనుక్కుంటే సరి పోతుంది. ఇవి ప్లాస్టిక్‌తో తయారైనందున తుప్పు పట్టవు. ఈ పరికరం ఉంటే పని సులవైపోద్ది. ఇందులో చిన్న రొట్టెను, దాని మధ్యలో స్టఫింగ్‌ను ఉంచితే.. చక్కటి ఆకృతిలో కజ్జికాయ సిద్ధమవుతుంది. అన్నీ అయ్యాక.. కాగుతున్న నూనెలో వేయించు కోవాలి.

# సమతులహారం తీసుకోవాలి..

బరువు పెరుగుతు న్నామన ుకుని తిండిమానే యడం, అసలు ఆరోగ్యాన్ని పట్టించు కోకుండా కనిపించిందల్లా తినడం రెండూ పొరపాటే. అమ్మాయిలు సాధారణంగా పని ఒత్తిడిలో చేసే పనులే ఇవి. నిజానికి సన్నబడాలంటే సమతులాహారం తీసుకోవాలి. సన్నబడాలనుకున్నప్పుడు అసలు కొవ్వుల అవసరమే ఉండదనుకోవడం, అవి లేని పదార్థాలను మాత్రమే తీసుకోవడం పొరబాటు. శరీర వ్యవస్థలు, హార్మోన్ల పనితీరు సరిగ్గా సాగిపోవాలంటే డైటరీ ఫ్యాట్‌ల అవసరం ఎక్కువే. లేదంటే నెలసరి ఇబ్బందులు తప్పకపోవచ్చు. పైగా ఆకలి అదుపు చేసుకోవలేకపోవచ్చు. మేలైన కొవ్వులు అందేలా గుడ్లు, పప్పుధాన్యాలు, అవి సెగింజలు, చేపలు వంటివి తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. మనం తీసుకునే ఆహారం ద్వారా అందే పిండిపదార్థాలు గ్లూకోజ్‌గా మార తాయి. ఇవి చక్కెరల్లా పని చేయడం వల్ల బరువూ పెరుగు తారు. ఆ పరిస్థితి ఎదురు కాకుండా ఉండా లంటే సంక్లిష్ట పిండి పదార్థాలున్న ఆహారానినన ఎంచుకోవాలి. బదులుగా సాధారణ బియ్యాన్ని తగ్గిస్తూనే, బ్రౌన్‌రైస్‌ని ఎంచుకోవాలి. రాగులు, కొర్రలు, జొన్నలు వంటి చిరుధాన్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వాటివల్ల తగినంత పీచూ అంది జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఆకు కూరలు, కాయగూరలను సమ ప్రాధాన్యంతో ఎప్పుడో ఒకసారి కాకుండా తీసుకునే ప్రతి భోజనంలో భాగం చేసుకోవాలి. కాయగూరల్లో ఉండే విటమిన్లు శరీరానికి మేలు చేయడమే కాదు. పీచునూ అందిస్తాయి. పొట్ట నిండేలా చేసి, ఆకలినీ తగ్గిస్తాయి.అందుకే కీరదోస, క్యారెట్, టొమాటో, ఉల్లిపాయ, బీట్‌రూట్, క్యాబేజీలతో పాటు ఆకుపచ్చని ఆకుకూరలు పాలకూర, మెంతి కూర, తోటకూర, కరివేపాకు వంటి వాటికి తప్పనిసరిగా ప్రాధాన్యం ఇవ్వాలి.



# పెంపకాన్ని బట్టి ఎదుగుతారు ..



పిల్లలకు మొదటి పాఠశాల ఇల్లే.. తల్లిదండ్రుల ప్రభావం, వారి పెంపకంలోనే వ్యక్తిత్వం తీర్చి దిద్దుకుంటారు. భవిష్యత్తులోకి అక్కడి నుంచే అడుగులేస్తారు. పెంపకానికి ఇంతటి ప్రాముఖ్యం ఉంది. అయితే దీని వెనక ఉన్న తల్లిదండ్రులు, వారు పెంచే విధానాలు పలు రకాలు. వీటిని బట్టి పిల్లలెలా ప్రభావితులు అవుతారో నిపుణులు చెబుతున్నారిలా..

**దండించి చెబితే..** పిల్లలపట్ల తల్లిదండ్రులు నిరంకుశత్వాన్ని ప్రదర్శిస్తారు. క్రమశిక్షణ తప్పిందా.. దండిస్తారు. ప్రతి విషయం తమకు నచ్చేలా చేయాలని పిల్లలపూ ఒత్తిడి తెస్తారు. నియమనిబంధనలు పాటించేలా చేస్తారు. ఎదురు ప్రశ్నించే అవకాశాన్నివ్వరు. ఈ పెంపక ప్రభావంతో పిల్లలు యుక్త వయసుకొచ్చేసరికి నలుగురితో కలవలేకపోవడం, కుంగుబాటు లాంటి మానసిక అనారోగ్యాలకు లోనవుతారు. యూనివర్సిటీ ఆఫ్ లూవెన్ అధ్యయనంలో ఇది వెల్లడైంది కూడా. కొరవడిన ఆత్మవిశ్వాసంతో, చిన్న వైఫల్యాన్ని కూడా అంగీకరించలేని స్థితిలో ఉంటారు.

**మీరే లక్ష్యాన్ని నిర్ణయిస్తే...** ఈ రకమైన పెంపకంలో పిల్లలు తమ అభిప్రాయాలను చెప్పడానికి తల్లిదండ్రులు స్వేచ్ఛనిస్తారు. పొరపాట్లు చేస్తే వాటి నుంచి పాఠాలు నేర్చుకోవడానికి అవకాశాలన్నిస్తారు. అయితే తమ లక్ష్యాలనే పిల్లలు సాధించాలని కోరుతారు. పిల్లలకంటూ ప్రత్యేక అభిప్రాయం ఉండటం వీరికి నచ్చదు. తప్పటడుగు వేసినా, అనుకున్న ఆశయాలను వారు చేరలేకపోయినా శిక్షిస్తారు. ఇలా పెరిగిన పిల్లల్లో క్రమశిక్షణ ఉన్నా..నచ్చిన రీతిలో ఉండే స్వేచ్ఛ లేదనే వేదన ఉంటుంది. అందరికన్నా ముందు ఉండాలనీ, ఎదుటివారితో నిత్యం పోటీగా ఉంటూ.. అన్నింటిలో తామే నెగ్గాలనే ఆలోచన వీరిలో కనిపిస్తుంది. తల్లిదండ్రుల కోసం నచ్చని లక్ష్యాన్ని చేరుకొని అసంతృప్తిగా జీవిస్తారు.

**స్నేహంగా ఉంటూ..** అరుదుగా పిల్లలను క్రమశిక్షణలో ఉంచుతారు. సంతానం నుంచి ఎక్కువగా ఆశించరు. పిల్లలతో స్నేహంగా ఉంటారు. వారి ఆశయాలు, లక్ష్యాలకు విలువనిచ్చి స్వేచ్ఛనిసానతరు. పిల్లలపట్ల బాధ్యతగా ఉంటారు తప్ప, అధికారాన్ని ప్రదర్శించరు. ఈ పెంపకంలో పిల్లలు అనుకున్నంత ఉన్నతస్థానాలు చేరుకోలేకపోయినా.. జీవితంలో ఎదురయ్యే సమస్యలను తేలికగా పరిష్కరించుకోగలుగుతారు.

**బాధ్యత లోపిస్తే...** పిల్లలపట్ల తల్లిదండ్రులు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తారు. మాటామంతీ ఎక్కువ ఉండదు. కన్నందుకు బాధ్యత వహిస్తామనే ధోరణి కనిపిస్తుంది. అవసరాలన్నీ తీరుస్తారు తప్ప పిల్లల భవిష్యత్తును పరిగణనలోకి తీసుకోరు. సలహా సూచనల్వీరు. మరి కొందరైతే పిల్లల బాధ్యతను కొంచెం కూడా పట్టించుకోరు. అవసరాలు తీర్చాలనే ఆలోచనా ఉండదు. వేధింపులకూ గురి చేస్తుంటారు. ఇటువంటి తల్లిదండ్రుల వద్ద పెరిగిన పిల్లలు యుక్తవయసుకొచ్చేసరికి స్వీయ నియంత్రణ కోల్పోతారు. పెద్దగా సక్సెస్ కాలేక, కారణం ఎదుటివారే అనే భావనలో ఉంటారు.

# పుష్పక విమానం విశిష్టత

పుష్పక విమానం అంటే ఇంద్రాది దేవతలు ఆకాశంలో విహరించేది అని మన అందరికీ తెలుసు. అయితే ఈ పుష్పక విమానం గురించి దీని విశిష్టత గురించి తెలుసుకుందాం. ఈ పుష్పక విమానం గురించి దీని విశిష్టత గురించి తెలుసుకుందాం. ఈ పుష్పక విమానం మొదట్లో కుబేరుడు వదనద ఉండేది. లంకలో మొదట్లో నివసించిన కుబేరుడిని చూసి ఓర్వలేక రాక్షస జాతి నిలయం లంకా నగరం అధినేత రావణాసురుడు లంక నుండి కుబేరుణ్ణి వెళ్లగొట్టాడు. అంతే గాకుండా అతని వదనద వున్న పుష్పక విమానం సైతం బలవంతంగా తీసుకున్నాడు. అప్పుడు పుష్పక విమానం



రావణుడికి శాపం పెట్టిందట. రావణా! విర్ర వీగకు ఈ వాహనం కుబేరుడుది అతని వద్ద బలవంతంగా తీసుకున్నావు నాలుగు అక్షరాల కుబేరుడు కరుణామయుడు అదే నాలుగు అక్షరాల శ్రీ రాముడి చేతిలో నీ చావు తప్పదు. జాగ్రత్త అని సాక్షాత్తు పుష్పక విమానం అయినా నా కాలి కింద నలిగి పోవాల్సిందే. అన్నాడు రావణుడు.. ఆలా కొద్దిరోజులకు రావణ సంహారంలో శ్రీరాముడు చేతిలో కుప్ప కూలి పోయాడు దుష్టుడైన రావణుడు. అనంతరం శ్రీ రామ పట్టాభిషేకం తదుపరి విభీషణుడు సహాయంతో తిరిగి పుష్పక విమానం కుబేరుడికే. అప్పగించాడు శ్రీ రాముడు. ఈ పుష్పక విమానం దేవతలకే పరిమితం అయింది.

ఆధ్యాత్మికం

# ఈ డ్రింక్‌తో వేసవి వేడిని తరిమేయండి !


ఎండలు మండిపోతున్నాయ్ ! ఈ తరుణంలో వేడిని తరిమికొట్టి, శరీరానికి చలువనిచ్చే ఆహార పదార్థాలు, పానీయాలు తీసుకోవడం మామూలే. మరి, డ్రింక్స్ విషయానికొస్తే.. మజ్జిగ, కొబ్బరి నీళ్లు, చెరుకురసం.. వంటివి తీసుకుంటుంటాం. అయితే వీటితో పాటు ఇంట్లోనే సులభంగా తయారుచేసుకోగలిగే, తక్షణమే శరీరానికి చల్లదనాన్ని అందించే పుదీనా జల్ జీరా డ్రింక్'ని మీరెప్పుడైనా ట్రై చేశారా? మరింకెందుకాలస్యం.. దాన్నెలా తయారుచేయాలో తెలుసుకుందాం..

**కావాల్సినవి :** పుదీనా ఆకులు-అర కప్పు, నిమ్మరసం-6 టేబుల్ స్పూన్లు, నల్ల ఉప్పు-2 టీ స్పూన్లు, నీళ్లు-8 కప్పులు, జీలకర్ర-2 టేబుల్ స్పూన్లు , కొత్తిమీర - అర కప్పు, అల్లం తురుము- 2 టేబుల్ స్పూన్లు, చక్కెర-4 టేబుల్ స్పూన్లు, చింత పండు గుజ్జు - 2 టేబుల్ స్పూన్లు , ఉప్పు- టీ స్పూన్, ఐసు ముక్కలు - సర్వింగ్స్‌కి సరిపడా

**తయారీ :** ముందుగా పుదీనా, కొత్తిమీర శుభ్రంగా కడిగి, సన్నగా తరుక్కోవాలి. వీటన్నింటినీ ఒక బౌల్‌లోకి తీసుకొని, అందులో చింతపండు గుజ్జు, వేయించిన జీలకర్ర, అల్లం తురుము వేసి బాగా కలుపుకోవాలి. వీటిని మిక్సీ జార్‌లోకి తీసుకొని, అందులో ఉప్పు, నల్ల ఉప్పు, చక్కెర, నిమ్మరసం, నాలుగు కప్పుల నీళ్లు పోసి పదార్థాలన్నీ బాగా బ్లెండ్ అయ్యేలా.. జ్యూస్ లాగా మిక్సీ పట్టుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమానినన ఒక బౌల్‌లో వడకట్టుకొని మిగిలిన పిప్పిని పడేయాలి. ఈ రసంలో మిగతా నాలుగు కప్పుల నీళ్లు కూడా పోసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని గాజు గ్లాసుల్లో పోసుకొని.. ఐస్ క్యూబ్స్ వేసి, నిమ్మచెక్కలు-పుదీనాతో గార్నిష్ చేసుకొని, సర్వ్ చేస్తే ఎంతో రుచిగా, చల్లచల్లగా ఉండే పుదీనా జల్ జీరా డ్రింక్ సిద్ధం.



# ఆట




## నందినికి స్వర్ణం
### సత్తా చాటిన తెలంగాణ అథ్లెట్

**ఢిల్లీ:** ఫెడరేషన్ కప్ సీనియర్ అథ్లెటిక్స్ టోర్నీలో తెలంగాణ స్టార్ అథ్లెట్ అగసర నందిని పసిడి కాంతులు విరజిమ్మింది. అంచనాలను తలక్రిందులు చేస్తూ అద్భుత ప్రదర్శన కనపరిచిన నందిని స్వర్ణ పతకాన్ని సగర్వంగా ముద్దాడింది. రెండు రోజుల పాటు భువనేశ్వర్‌లో జరిగిన హెప్టాథ్లాన్ ఈవెంట్‌లో నందిని మొత్తం 5460 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. అలాగే కేరళకు చెందిన అనామిక 4997 పాయింట్లు, తమిళనాడుకు చెందిన దీపిక 4817 పాయింట్లతో వరుసగా రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. తొలుత జరిగిన నాలుగు ఈవెంట్లలో నందిని తనదైన ఆధిపత్యం ప్రదర్శించింది. 100 మీటర్ల హార్డిల్స్ రేసును ఈమె 14.21 సెకన్లలో ముగించి పతక పోటీని ఘనంగా ప్రారంభించింది. ఆ తర్వాత జరిగిన హైజంప్‌లో 1.64 మీటర్ల ఎత్తు దూకింది. షాట్‌పుట్‌లో 12.23 మీటర్లు, 200 మీటర్ల రేసును 25.23 సెకన్లలో ముగించింది. ఇక మిగిలిన మూడు ఈవెంట్లలోనూ నందిని తన జోరును కనపరిచింది. లాంగ్‌జంప్‌లో 5.64 మీటర్లు, జావెలిన్ త్రోలో 41.13 మీటర్లు, 800 మీటర్ల రేసును 2.25.06 సెకన్లలో ముగించిన నందిని నంబర్ వన్‌లో నిలిచింది. మొత్తం ఏడు ఈవెంట్లు కలిపి 5 వేలకు పైగా పాయింట్లను తన ఖాతాలో వేసుకోవడం విశేషం.

## జావెలిన్ త్రో.. భారత్‌కు గోల్డ్ మెడల్



### 82.27 మీటర్ల దూరంతో నీరజ్ అరుదైన ఘనత

**ఢిల్లీ:** భారత్ స్టార్ జావెలిన్ త్రో ప్లేయర్ నీరజ్ చోప్రా గోల్డ్ మెడల్‌ను దక్కించుకున్నాడు. భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియం వేదికగా జరిగిన 17వ ఫెడరేషన్ కప్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో అతడు అరుదైన ఘనత సాధించాడు. ఈ లీగ్‌లో నీరజ్ బల్లాని 82.27 మీటర్ల దూరానికి విసిరి పసిడి పతాకాన్ని ముద్దాడాడు. ఫైనల్స్‌లో కర్నాటకకు చెందిన మనును వెనక్కి నెట్టి చోప్రా గెలుపొందాడు. దీంతో మను 82.06 మీటర్లతో రెండో స్థానానికి పరిమితం అయ్యాడు.

అలాగే మహారాష్ట్రకు చెందిన ఉత్తమ్ పాటిల్ 78.39 మీటర్లతో మూడో స్థానంలో నిలిచాడు. అంతకు ముందు భారత్ ప్రతిష్టాత్మక డైమండ్ లీగ్‌లో పాల్గొన్న నీరజ్ కేవలం 2 సెంటీ మీటర్ల తేడాతో అగ్రస్థానంలో నిలిచే అవకాశాన్ని కోల్పోయాడు. చివరిదైన ఆరో ప్రయత్నంలో 88.36 మీటర్ల దూరానికి జావెలిన్ విసిరిన అతడు రజతాన్ని సాధించాడు. ఇక చెక్ రిపబ్లిక్ ప్లేయర్ జాకబ్ వాద్లెచ్ 88.38 మీటర్లతో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. తొలి ప్రయత్నంలో ఫౌల్ చేసిన నీరజ్, ఆ తర్వాత నాలుగు ప్రయత్నాల్లో వరుసగా 84.93, 86.24, 86.18, 82.228 మీటర్ల దూరాన్ని నమోదు చేశాడు. దీంతో చివరి ప్రయత్నంగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు శక్తినంతా కూడదీసుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో బల్లాని విసిరిన నీరజ్ వాద్లెచ్ నమ ఒదు చేసిన రికార్డుకు అత్యంత చేరువగా వెళ్ళి, తృటిలో ఛాన్స్ మిస్ చేసుకున్నాడు. అలా అతడు స్వర్ణానికి దూరమయ్యాడు. ఇదే లీగ్‌లో మరో భారత్ అథ్లెట్ కిశోర్ జెనా కూడా అత్యుత్తమంగా 76.31 మీటర్ల మేర బల్లెం విసిరి తొమ్మిదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. మరో ప్లేయర్ గ్రెనెడాకు చెందిన అండర్సన్ పీటర్స్ 86.62 మీటర్ల దూరంతో బల్లానిన విసిరి కాంస్య పతాకాన్ని అందుకున్నాడు. కాగా నీరజ్ చోప్రా ఇప్పటికే పారిస్ ఒలింపిక్స్-2024కు అర్హత సాధించడు.

## ప్రిక్వార్టర్స్‌కు స్టార్ డబుల్స్ సాత్విక్, చిరాగ్ జోడీ

**ఢిల్లీ:** థాయ్‌లాండ్ ఓపెన్ టోర్నీలో భారత్‌కు చెందిన సాత్విక్, చిరాగ్ జోడీ ప్రిక్వార్టర్స్‌కు దూసుకెళ్లెంది. థాయ్‌లాండ్ ఓపెన్‌లో తొలి రోజు భారత్ షట్లర్లకు మిశ్ర ఫలితాలు దక్కాయి. స్టార్ డబుల్స్ పెయిర్ సాత్విక్, చిరాగ్ ప్రిక్వార్టర్స్‌కు చేరుకోగా, సింగిల్స్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్, కిరణ్ జార్జి తొలి రౌండ్‌లోనే ఇంటి ముఖం పట్టారు. పురుషుల డబుల్స్‌లో టాప్ సీడ్స్ సాత్విక్, చిరాగ్‌లు 21-13, 21-14 తేడాతో మలేషియాకు చెందిన మహ్మద్ అజ్రిన్ అయూబ్, తాన్ వీ కియోంగ్ కథను 34



నిముషాల్లోనే ముగించారు. ఇక పురుషుల సింగిల్స్‌లో భారత్‌కే చెందిన యువ సంచలనం మీరట లువాంగ్ 21-19, 21-18తో ప్రణయ్‌కు షాకిచ్చాడు. కిరణ్ జార్జి 15-21, 21-13, 17-21తో డెన్మార్క్‌కు చెందిన క్రిస్టోఫెర్సెన్ చేతిలో పోరాడి ఓడాడు ప్రిక్వార్టర్స్‌లో లువాంగ్, క్రిస్టోఫెర్స్‌తో తలపడాల్సి ఉంది. మహిళల సింగిల్స్‌లో అష్మిత చాహిల 19-21, 21-15, 21-14తో ఇండోనేషియాకు చెందిన ఈస్టర్ నురుమిని ఓడించింది. మాళవిక బన్సోద్, ఉన్నతి హుడా తొలి రౌండ్‌లోనే వెనుదిరాగారు.

## ఐరిష్‌పై సిరీస్ గెలిచిన పాక్




### పరువు కాపాడుకున్న దాయాది దేశం

**ఢిల్లీ:** ఐర్లాండ్‌పై జరిగిన సిరీస్‌లో పాకిస్తాన్ ఎట్టకేలకు పరువు కాపాడుకుంది. టీ 20 వరల్డ్ కప్ ముంగిట ఐర్లాండ్ పర్యటనలో ఉన్న పాక్ జట్టు 3 టీ 20ల సిరీస్‌ను 2-1 తేడాతో గెలుపొందింది. ఐర్లాండ్ పర్యటనలో ఉన్న పాకిస్థాన్ జట్టు ఐరిష్ టీమ్‌తో జరిగిన మూడు టీ 20 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. డబ్లిన్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్ ఓడినప్పటికీ మిగిలిన రెండు మ్యాచుల్లో గెలిసి సిరీస్‌ను గెలుచకుంది. ఐర్లాండ్, పాకిస్థాన్ మధ్య జరిగిన మూడో టీ 20 మ్యాచ్ ఫలితం కోసం నెటిజన్లు ఆసక్తి చూపడంతో ఈ చివరి మ్యాచ్ అంతర్జాతీయంగా ట్రెండ్స్‌లో టాప్‌లో నిలిచింది. ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌ల్లోనూ రెండోసారి బ్యాటింగ్ చేసిన జట్టే గెలుపొందడం గమనార్హం. చివరి టీ 20లో రిజ్వాన్, బాబర్ హాఫ్ సెంచరీలు బాదడంతో పాకిస్థాన్ జట్టు సునాయాసంగా విజయం సాధించింది. ఈ చివరి మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ జట్టు 7 వికెట్ల నష్టానికి 178 పరుగులు చేసింది. ఐర్లాండ్ జట్టు ఓపెనర్ ఆంఢ్రూ బల్‌బిర్ని 26 బంతుల్లో 35 పరుగులు చేయగా, కెప్టెన్ లార్కన్ టకర్ 41 బంతుల్లో 73 పరుగులతో సత్తా చాటాడు. హ్యారీ టెక్టార్ 20 బంత్లో 30 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ ఆఫ్రిది రెండు వికెట్లు పడగొట్టగా, అమీర్, ఇమాద్ వసీమ్‌లకు తలో వికెట్ దక్కింది. బాబర్ అజమ్ కెప్టెన్ ఇన్నింగ్స్ 179 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ జట్టు స్కోరు 16 పరుగుల వద్దే సైమ్ ఆయూబ్ వికెట్ కోల్పోయాడు. అయితే మరో ఓపెనర్ మహ్మద్ రిజ్వాన్ 38 బంతుల్లో 56 పరుగులు, కెప్టెర్ బాబర్ అజామ్ (42 బంతుల్లో 75) రెండో వికెట్‌కు 139 పరుగులు భారీ భాగస్వామ్యం నెలకొల్పాడు. వీరిద్దరూ వరుస ఓవర్లలో ఔటనప్పటికీ అజామ్ రెండు సిక్స్‌లు, ఒక ఫోర్ బాదడంతో పాకిస్థాన్ 17 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేధించి 6 వికెట్ల తేడాతో గెలుపొందింది.

# వాణిజ్యం

## మహీంద్రా నికర లాభం రూ.2,038 కోట్లు

**ముంబై, మే 16:** మహీంద్రా అండ్ మహీంద్రా తన స్వతంత్ర నికర లాభం యేడాది ప్రాతిపదికన 32శాతం పెరిగి రూ.2,038 కోట్లుగా నమోదైనట్లు నివేదించింది. కిందటి యేడాది జనవరి నుంచి మార్చి త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.1,549 కోట్లుగా ఉంది. ఇదే క్రమంలో కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం మార్చి త్రైమాసిక కాలంలో 11 శాతం పెరిగి గతంలో ఉన్న రూ.22,571 కోట్ల నుంచి ప్రస్తుతం రూ.25,109 కోట్లకు పెరిగిందని వెల్లడించింది. మహీంద్రా త్రైమాసికంలో అంతకుముందు సంవత్సరం కంటే 27.2 శాతం ఎక్కువ ఎస్‌యువిలను విక్రయించింది. ప్రస్తుతం ఆటో దిగ్గజం తన అధిక వృద్ధి పథాన్ని కొనసాగించింది. కఠినమైన మార్కెట్‌లో మెరుగైన వాటాను పొందడంతో పాటు మహీంద్రా ఫైనాన్స్ ఆస్తి నాణ్యతను అందించిందని ఎంఅండ్‌ఎం మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ అనిష్ షా తెలిపారు. కంపెనీ అత్యుత్తమ పనితీరుతో ఆటో దిగ్గజం ఒక్కో షేరుపై అర్హత కలిగిన ఇన్వెస్టర్లకు రూ.21.10 డివిడెండ్ అందించాలని




బోర్డు నిర్ణయించింది. రాబడుల ప్రకారం కంపెనీ ఎస్‌యువి కేటగిరీలో నం-1 ప్లేయర్‌గా కొనసాగుతున్నట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ సిఇఒ రాజేష్ బెజురికర్ అన్నారు. క్రమశిక్షణతో కూడిన మూలధన కేటాయింపు, ఆపరేటింగ్ మెట్రిక్‌లపై తీవ్ర దృష్టిపెట్టడం 2024లో రికార్డుస్థాయిలో నగదు ప్రవాహాలను సృష్టించడంలో సహాయపడిందని ఎంఅండ్‌ఎం గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మనోజ్ భట్ తెలిపారు. వాస్తవానికి ప్రస్తుతం కంపెనీ ఫలితాలు మార్కెట్లో బ్రోకరేజ్ అంచనాలకు అనుగుణంగా ఉన్నాయి. గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం 7శాతం పెరిగి రూ.24,182 కోట్లకు చేరుకోవచ్చని అంచనా వేసింది.

## అధిక పన్నులపై నిర్మలమ్మ కామెంట్స్..

**ముంబై, మే 16:** దేశంలో ఎన్నికల ప్రక్రియ దాదాపు సగం పూర్తైంది. మరో మూడు విడతల్లో ఎన్నికలు కొనసాగనున్నాయి. ఈ క్రమంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల వరుస ప్రెస్ మీట్లు పెడుతున్నారు. తాజాగా అధిక పన్నులపై అడిగిన ప్రశ్నలకు సైతం ఆమె బదులిచ్చారు. రియల్ ఎస్టేట్, స్టాక్ మార్కెట్లలో వివిధ రకాల అధిక పన్నులపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిస్పందన ప్రస్తుతం విమర్శలకు గురవుతోంది. బాంబే స్టాక్ ఎక్ఛేంజ్ కార్యక్రమంలో స్టాక్ మార్కెట్ లావాదేవీలు, ఇల్లు కొనుగోలుపై ప్రభుత్వం విధించే వివిధ రకాల పన్నుల గురించి స్టాక్ బ్రోకర్ ఆర్థిక మంత్రిని ప్రశ్నలు అడిగారు. వీటిపై ఆమె సీరియస్‌గా సమాధానం ఇస్తారని భావించినా, హాస్యాస్పదంగా వాయిదా వేశారు. డబ్బు పెట్టుబడి పెట్టి రిస్క్ తీసుకుంటారని, అయితే ప్రభుత్వం స్లీపింగ్ పార్టనర్‌గా మారుతుందని ఓ బ్రోకర్ అన్నారు. జిఎస్‌టి, ఐజిఎస్‌టి, స్టాంప్‌డ్యూటీ, సెక్యూరిటీల లావాదేవీల పన్ను, దీర్ఘకాలిక మూలధన లాభాల పన్నుల నుంచి ప్రభుత్వం ఎక్కువ సంపాదిస్తోందని కూడా అన్నారు. ప్రభుత్వాన్ని స్లీపింగ్ పార్టనర్‌గా



లాభాల్లో వాటా తీసుకుంటూ, ఇల్లు కొనుగోలుపై చెల్లించిన పన్ను మొత్తంపై కూడా బ్రోకర్ ప్రశ్నలు లేవనెత్తాడు. హౌస్ కొనుగోలుపై స్టాంప్ డ్యూటీ, జిఎస్‌టి ఛార్జీలంటూ ప్రభుత్వం కొనుగోలుదారుల నుంచి డబ్బు సంపాదిస్తోందన్నారు. ఇలాంటి వాతావరణంలో పరిమిత వనరులు ఉన్న వ్యక్తులకు ఇళ్లు కొనసడానికి ప్రభుత్వం ఎలా సహాయం చేస్తుందన్నారు. దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ హాస్యాస్పదంగా స్పందించారు. స్లీపింగ్ పార్టనర్ ఇక్కడ కూర్చుని సమాధానం చెప్పలేరని నిర్మలమ్మ సదరు బ్రోకర్ అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. ఆర్థిక మంత్రి సమాధానంపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్టాక్ మార్కెట్ లావాదేవీలు, రియల్ ఎస్టేట్ మార్కెట్లలో అధిక పన్నులు పెట్టుబడిదారులను లేదా గృహ కొనుగోలుదారులను ప్రభావితం చేసినందున సోషల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫారమ్ వినియోగదారులు ఆర్థిక మంత్రి నుంచి కొన్ని తీవ్రమైన సమాధానాలను ఆశించారు. నిబంధనలను కఠినతరం చేయడానికి సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాతో కలిసి పనిచేయాలని ఆర్థిక మంత్రి స్టాక్ ఎక్ఛేంజీలకు బిఎస్ఇ కార్యక్రమంలో విజ్ఞప్తి చేశారు.

## ఎనర్జీ మిషన్ మెషినరీ లిస్టింగ్ అదుర్స్

**ముంబై, మే 16:** ఎనర్జీ మిషన్ మెషినరీ ఐపిఒ మార్కెట్లో ఎంట్రీ ఇచ్చింది. కంపెనీషేర్లు ఇష్యూధర కంటే 165.22శాతం ప్రీమియం రేటుతో బ్లాక్ బస్టర్ లిస్టింగ్ నమోదు చేశాయి. వాస్తవానికి కంపెనీ ఒక్కో షేరును ఇన్వెస్టర్లకు గరిష్టంగా రూ.138రేటు వద్ద విక్రయించిన విదితమే. దీంతో తొలిరోజే ఇన్వెస్టర్ల డబ్బు డబుల్ కంటే ఎక్కువ రాబడిని అందుకున్నారు. దేశంలోని రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఐపిఒ మే 9 నుంచి మే 13 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడింది. ఈ క్రమంలో కంపెనీ షేర్లకు ప్రైస్ బ్యాండ్ ధరను రూ.131-138గా నిర్ణయించిన విషయం విదితమే. అలాగే ఐపిఒ ఇష్యూ సమయంలో కంపెనీ లాట్ పరిమాణాన్ని వెయ్యి షేర్లుగా నిర్ణయించింది. ఎనర్జీ మిషన్ మెషినరీ ఐపిఒ మూడు రోజుల్లో 320.67సార్లు సబ్‌స్క్రైబ్‌చేయబడింది. తాజా ఐపిఒ నుంచి కంపెనీ దేశీయమార్కెట్ల నుంచి రూ.41.51 కోట్లను విజయవంతంగా సమీకరించింది. కంపెనీ సిఎన్‌సి, ఎన్‌సి, సాంప్రదాయ మెటల్ మేకింగ్ మెషీన్‌లను రూపొందించడం, ఉత్పత్తి చేయడం ద్వారా పారిశ్రామిక రంగంలో మెటల్ తయారీ పరిష్కారాలను అందిస్తోంది. కంపెనీ మెటల్ ఫార్మింగ్ పరికరాల్లో ప్రెస్‌బ్రేక్‌లు, కట్టర్స్, ప్లేట్ రోలింగ్ మెషీన్లు, ఐరన్‌వర్కర్లు, హైడ్రాలిక్ ప్రెస్‌లు, బస్‌బార్ బెండింగ్, కటింగ్‌అండ్ పంచింగ్ మెషీన్‌లున్నాయి. తాజా ఐపిఒ కోసం కంపెనీ తాజాగా 29,82,000 ఈక్విటీ షేర్లను విక్రయించింది. ఈ ఐపిఒలో ఎలాంటి ఆఫర్ ఫర్ సేల్ విక్రయం లేదు. కంపెనీ లిస్టెడ్ పీర్‌లలో మాక్‌పవర్ సిఎన్‌సి మెషీన్స్ లిమిటెడ్, జ్యోతి సిఎన్‌సి ఆటో మేషన్ లిమిటెడ్ లున్నాయి.

## భారత్ మసాలాలపై బ్రిటన్ ఎఫ్ఎస్ఎ ఆంక్షలు!

**లండన్, మే 16:** బ్రిటన్ ఆహార ప్రమాణాల నిర్ధారణ సంస్థ భారత్ మసాలా ఉత్పత్తులకు వార్నింగ్ ఇచ్చింది. 2023 జనవరికి ముందునుంచి భారత్ మసాలా ఉత్పత్తుల్లో ఎథిలైన్ ఆక్సైడ్ ఎక్కువ ఉందని గుర్తించింది. ఇప్పటికే ఇండోనేసియా ఇతర దేశాల్లో భారత్ మసాలాలను నిషేధించిన సంగతితెలిసిందే. అలాగే యూరోప్ కూటమి దేశాల్లో కూడా కొన్ని భారత్ మసాలా ఉత్పత్తులపై ఆంక్షలు ప్రకటించాయి. తాజాగా బ్రిటన్ భారత మసాలా ఉత్పత్తుల్లో ఎథిలైన్ ఆక్సైడ్ ఎక్కువ ఉన్నందునవెంటనే తగు చర్యలుతీసుకోవాలని వార్నింగ్ ఇచ్చింది. భారత్‌నుంచి వచ్చే అన్ని మసాలాఉత్పత్తులను మరింత క్షుణ్ణంగా పరిశీలించాలని బ్రిటన్‌సంస్థలకు యుకె ఎఫ్ఎస్ఎ ఆదేశాలిచ్చింది. భారత నుంచి దిగుమతిఅయ్యే అన్నిఉత్పత్తులపైనా మరింతగా తనిఖీలు చేయాలని కోరింది. ఎక్కువ ఉత్పత్తుల్లో రసాయనాలు మరింతగా ఉన్నందున ఆరోగ్యానికి ప్రమాదకారులుగా గుర్తించింది. ఎండిహెచ్, ఎవరెస్ట్ బ్రాండ్‌లపై ఆరోపణలు వెల్లువెత్తుతున్న సందర్భంగా బ్రిటన్‌సైతం ఇపుడు ఈ జాగ్రత్తలుప్రకటించింది. ఎఫ్ఎస్ఎ ఫుడ్ పాలసీ డిప్యూటిడైరెక్టర్ నటాషాస్మిత్ ఇదేవిషయమై మాట్లాడుతూ భారత్ నుంచి వచ్చే మసాలా ఉత్పత్తుల్లో సస్యరక్షణ కారక రసాయనాలు వినియోగంఉందని అందువల్ల వాటి వినియోగంలో అప్రమత్తత అవసరమని వాదించింది. ఈ ఉత్పత్తుల్లో ఎథిలైన్ ఆక్సైడ్ ఎక్కువఉన్నదని బ్రిటన్ ఎఫ్ఎస్ఎ వెల్లడించింది. బ్రిటన్‌లో ఈ రసాయన వినియోగంపై నిషేధం ఉందని, దీనివల్ల రసాయన కారకాలు గరిష్టస్థాయిలో ఉన్నాయని, వినియోగిచడం ఆరోగ్యానికి హానికారకమన్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ లాభాల్లో ముగిసాయి. రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్న సూచీలు, చివర్లో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. చివరికి సెన్సెక్స్ 676.69 పాయింట్లు పెరిగి 73,663.72 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 203.30 పాయింట్లు పెరిగి 22,403.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.50గా ఉంది. మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టైటాన్ వంటి షేర్లు లాభపడ్డాయి. మారుతి సుజుకి, టాటా మోటార్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంజ్ క్రూడాయిల్ బ్యారెల్ చమురు ధర 82.51 డాలర్లుగా ఉంది.



## నరేశ్ గోయల్ సతీమణి కన్నుమూత

**ముంబై, మే 16:** జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేశ్ గోయల్‌కు సతీవియోగం కలిగింది. ఆయన భార్య అనితా గోయల్ గురువారం ఉదయం కన్నుమూశారని కుటుంబ సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. గత కొద్దికాలంగా ఆమె కేన్సర్‌తో బాధపడుతున్నారు. మరోపక్క నరేశ్ కూడా కేన్సర్‌తో బాధపడుతున్నారు. మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఆయనకు ఇటీవలే బెయిల్ మంజూరైంది. తనతో పాటు తన భార్య అనిత కూడా కేన్సర్‌తో బాధపడుతున్నందున బెయిల్ మంజూరు చేయాలంటూ ఆయన చేసిన విజ్ఞప్తిని పరిశీలించిన బాంబే హైకోర్టు రెండు నెలల తాత్కాలిక ఊరట కల్పించింది. దేశీయ విమానయాన సంస్థ 'జెట్ ఎయిర్‌వేస్'కు కెనరా బ్యాంకు మొత్తం 848.86 కోట్ల రుణం ఇచ్చింది. అయితే అందులో 538.62 కోట్లు కంపెనీ తిరిగి చెల్లించలేదు. దీంతో కెనరా బ్యాంకు కేసు పెట్టింది. సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టింది. జెట్ ఎయిర్‌వేస్ మోసం చేసినట్లు తేల్చింది. ఈకేసులో మనీలాండరింగ్ అంశాలు తేలడంతో ఇడి కూడా దర్యాప్తు చేపట్టింది. గతేడాది సెప్టెంబర్ 1న నరేశ్ గోయల్‌ను అరెస్టు చేసింది. అదే యేడాది నవంబర్‌లో గోయల్ భార్యను అరెస్ట చేసినప్పటికీ, ఆమె అనారోగ్య పరిస్థితి కారణంగా ప్రత్యేక కోర్టు అదే రోజు ఆమెకు బెయిల్ మంజూరు చేసింది.



## అదానీ పోర్ట్స్ బ్లాక్ లిస్ట్..

**ముంబై, మే 16:** 2023లో అదానీ గ్రూప్ అనేక ఆరోపణలు, ఇబ్బందులను ఎదుర్కొన్న విషయం విదితమే. వీటినుంచి కంపెనీ ఈయేడాది విముక్తిని పొంది ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని నింపగలిగింది. తాజాగా అదానీ గ్రూప్‌లోని కీలకమైన కంపెనీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. గౌతమ్ అదానీ నేతృత్వంలో కొనసాగుతున్న కంపెనీ అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. వాస్తవానికి నార్వే 1.7 లక్షల కోట్ల డాలర్ల సావరిన్ వెల్త్ అండ్ అదానీ పోర్ట్స్‌ను దాని పోర్ట్‌ఫోలియో నుంచి రిస్క్ కారణంగా బ్లాక్ లిస్ట్ చేసింది. ఈ ఫండ్‌ను నిర్వహిస్తున్న నార్జెస్ బ్యాంకు ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ ఈ విషయాన్ని వెల్లడించింది. అదానీ పోర్ట్స్‌తో పాటు నార్వేకు చెందిన నార్జెస్ బ్యాంకు తన పోర్ట్‌ఫోలియో నుంచి అమెరికాకు చెందిన ఎల్3హారీస్ టెక్నాలజీస్, చైనాకు చెందిన విచాయ్ పవర్‌లను కూడా తొలగించాయి. గత యేడాది చివర్లో నార్వే కౌన్సిల్ ఆన్ ఎథిక్స్




చేసిన సిఫార్సులను అనుసరించి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదానీ పోర్ట్స్‌ను 2022 నుంచి నార్జెస్ బ్యాంకు ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ పర్యవేక్షిస్తోంది. తాజాగా ఫండ్ నుంచి కంపెనీని తొలగించడంతో పర్యవేక్షణ ముగిసింది. ఈ అదానీ కంపెనీకి యుద్ధం, సంఘర్షణ ప్రాంతాల్లో మానవ హక్కుల ఉల్లంఘనతో సంబంధం ఉందని ఆరోపించింది. అదానీ పోర్ట్స్ భారతదేశపు అతిపెద్ద ప్రైవేట్ పోర్ట్ ఆపరేటర్. పూగా కంపెనీ ఎండ్-టు-ఎండ్ లాజిస్టిక్స్ ప్రొవైడర్. దీనికి తోడు ఇటీవల కంపెనీ రేటింగ్ ఏజెన్సీ నుంచి ఎఎఎ రేటింగ్ పొందిన తొలి భారత ప్రైవేట్ పోర్ట్ ఆపరేటిర్ గుర్తింపును తెచ్చుకుని కొత్త చరిత్ర సృష్టించింది. అదానీ పోర్ట్స్ మొత్తంగా 13 పోర్ట్స్ అండ్ పోర్ట్స్ అండ్ టెర్మినల్స్ కలిగి ఉంది. ఇది దేశంలోని మొత్తం పోర్ట్స్ సామర్థ్యంలో 24 శాతం కావడం విశేషం.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.